V3 NEWS

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

విశ్వంభర

అక్షరం సాక్షిగా..

సోమవారం
04-11-2024

సంపుటి : 01 | సంచిక : 182 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్





వాహనాలతో కిక్కిరిసిన జాతీయ రహదారి

హైదరాబాద్-విజయవాడ హైవేపై వాహనాల రద్దీ

విశ్వంభర, హైదరాబాద్:



హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ పెరిగింది. దీపావళికి సొంతూరుకు వెళ్లిన వారు తిరిగి హైదారబాద్‌కు వస్తుండటంతో జాతీయ రహదారి వాహనాలతో కిక్కిరిసింది. యాదాద్రి భువనగిరి జిల్లా పంతంగి టోల్‌ప్లాజా వద్ద వాహనాలు వరుసకట్టాయి. హైదరాబాద్ శివారు అబ్దుల్లాపూర్‌మెట్ నుంచి ఎల్బీనగర్ వరకు స్వల్పంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. విజయవాడ, నల్గొండ, ఖమ్మం, నార్కట్‌పల్లి, కోదాడ, సూర్యాపేట తదితర ప్రాంతాల నుంచి వాహనాలు వస్తుండటంతో తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

త్వరలో నూతన విద్యుత్ పాలసీ

నిపుణుల, ప్రజల అభిప్రాయాలు తీసుకొని ప్రకటిస్తాం

- మే నాటికి 4 వేల మెగావాట్ల విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానిస్తాం
- రాష్ట్రంలో డిమాండ్ మేరకు విద్యుత్ ఉత్పత్తి చేపడుతున్నాం
- మార్పులకు అనుగుణంగా గ్రీన్ ఎనర్జీని ప్రవేశపెడుతున్నాం: డిప్యూటీ సీఎం భట్టి

విశ్వంభర, నల్గొండ: త్వరలోనే రాష్ట్రంలో నూతన విద్యుత్ పాలసీని తీసుకురాబోతున్నట్లు తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. విద్యుత్ నిపుణులు, ప్రజల అభిప్రాయాలు తీసుకొని నూతన పాలసీని ప్రకటిస్తామన్నారు. ఆదివారం ఆయన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. '' మే నాటికి 4 వేల మెగావాట్ల విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానిస్తాం. రాష్ట్రంలో డిమాండ్ మేరకు విద్యుత్ ఉత్పత్తి చేపడుతున్నాం. 2028-29 నాటికి విద్యుత్ డిమాండ్ 22,488 మెగావాట్లకు చేరొచ్చు. 2034-35 నాటికి డిమాండ్ 31,809 మెగావాట్లకు చేరే అవకాశం ఉంది. మార్పులకు అనుగుణంగా గ్రీన్ ఎనర్జీని ప్రవేశపెడుతున్నాం'' అని వివరించారు. మిగతా2లో...

జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం

- తమిళనాడులో కులగణన చేపట్టాలి
- పరందూర్ విమానాశ్రయం ప్రాజెక్టును రద్దు చేయాలి
- వక్ఫ్ సవరణ బిల్లు- 2024 ఫెడరలిజంపై దాడి
- డీఎంకే, బీజేపీపై విజయ్ విమర్శలు..

2

తెలంగాణలో బీసీ కులగణనకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. హైకోర్టు తీర్పునకు అనుగుణంగా ప్రత్యేక కమిషన్ ఏర్పాటుకు సోమవారంలోగా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. బీసీ కులగణనపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం స్పష్టం చేశారు.

తెలంగాణలో బీసీ కులగణనకు ప్రత్యేక కమిషన్

సోమవారంలోగా డెడికేషన్ కమిషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

కులగణనపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు

విశ్వంభర, హైదరాబాద్: తెలంగాణా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కులగణన చేపట్టేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా.. రాష్ట్ర హైకోర్టు తీర్పు మేరకు తెలంగాణాలోని బీసీల జనాభా లెక్కింపునకు ప్రత్యేక డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో బీసీ కులగణనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా2లో...

ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దే సమర్థుడు చంద్రబాబు

- గత ఐదేళ్లూ తీవ్ర సంక్షోభంలో ఏపీ
- రాష్ట్రానికి రూ.9.64లక్షల కోట్ల అప్పు ఉంది
- వచ్చే ఆదాయంలో సగం వడ్డీలకే సరిపోతుంది
- దేశంలో ఏ రాష్ట్రానికీ ఇంతగా అప్పులు లేవు
- లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ

విశ్వంభర, విజయవాడ: గత ఐదేళ్లూ ఏపీ తీవ్ర సంక్షోభంలో ఉందని లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ (జేపీ) అన్నారు. రాష్ట్రానికి రూ.9.64లక్షల కోట్ల అప్పు ఉందని చెప్పారు. వచ్చే ఆదాయంలో సగం వడ్డీలకే సరిపోతుందన్నారు. విజయవాడలో నిర్వహించిన మీడియా మిగతా2లో...

హామీల అమలు చేతకాక రోజుకో డ్రామా

- రైతులకు రైతుబంధు రాదు, రుణమాఫీ పూర్తి కాదు
- బోనస్ బోగస్ అయిపాయే
- రుణమాఫీ, రేషన్‌కార్డుకు లింకు పెట్టడమేంటి?
- రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బీజేపీ ఎంపీ లక్ష్మణ్

2

గాలిలో దీపంలా రైతుల పరిస్థితి

- కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నారు కానీ.. వడ్లు కొనేవారు లేరు
- రైతులకు మేలు చేసే రైతుబీమా లేకుండా చేశారు
- కాంగ్రెస్ ప్రభుత్వానికి మాటలు ఎక్కువ.. చేతలు తక్కువ: మాజీ మంత్రి హరీశ్‌రావు

2

కాళేశ్వరంపై కమిషన్ వేశారు.. మీపై ఏ కమిషన్ వేయాలి

మత్స్యకారుల జీవితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మట్టి కొట్టింది

సీతారామ పథకం పనులకు అనుమతులు లేకుండానే టెండర్లు ఎలా పిలుస్తారు?

ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శలు

విశ్వంభర, హైదరాబాద్:

సీతారామ ఎత్తిపోతల పథకంలో అనుమతులు లేకుండానే రూ.1074 కోట్ల పనులకు టెండర్లు ఎలా పిలిచారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. కోటి ఎకరాలకు నీరందిస్తున్న కాళేశ్వరంపై కమిషన్ వేశారు. ఇప్పుడు మీపై ఏ కమిషన్‌తో విచారణ చేయించాలని దుయ్యబట్టారు. మత్స్యకారుల జీవితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మట్టి కొట్టిందని.. రాష్ట్రంలో 20 వేల టన్నుల మత్స్య సంపద దిగుబడి తగ్గడంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మారితే పథకాల పేర్లు మారుతాయనీ.. కానీ కాంగ్రెస్ పాలనలో పథకాలే నామరూపాలు లేకుండాపోయాయని 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. మూసీ మురికిలో రూ.కోట్లు కుమ్మరించడంపై ఉన్న ప్రేమ.. జలాశయాల్లో జలపుష్పా(చేపలు)లను వదలడంలో లేదని విమర్శించారు. ఉపాధి లేక బోసిపోయిన బెస్తవాడలపై.. వారి దీన స్థితిపై ప్రభుత్వానికి కనీసం పట్టింపు లేదని పోస్టులో పేర్కొన్నారు.

విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కృషి

- 16 ఏళ్ల తర్వాత కాస్మాటిక్ ఛార్జీలు,ఏడేళ్ల తర్వాత డైట్ ఛార్జీల పెంపు
- విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి లభిస్తుంది
- అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ: మంత్రి సీతక్క

విశ్వంభర, ములుగు: పాఠశాల్లో మౌలిక వసతులు కల్పించి రాష్ట్రంలోని విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. 16 ఏళ్ల తర్వాత పాఠశాల, వసతి గృహాల్లో మిగతా2లో...

మరిన్ని తాజా వార్తల కోసం
స్కాన్ చేయండి

నేటి చికెన్ ధరలు

హోల్ సేల్	రిటైల్
₹ 132	₹ 152
స్కిన్	స్కిన్ లెస్
₹ 220	₹ 251

రెండో రాజధానిగా వరంగల్ అభివృద్ధి

- భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం
- ఆలయ మాడ వీధులను త్వరితగతిన పూర్తిచేస్తాం: శ్రీనివాసరెడ్డి

2

విశ్వంభర V3 NEWS

జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం

చెన్నై: దేశమంతా ఒకేసారి ఎన్నికలు నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'జమిలి' ప్రతిపాదనను ప్రముఖ సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ వ్యవస్థాపకుడు విజయ్ వ్యతిరేకించారు. ఒకే దేశం - ఒకే ఎన్నికను అమలు చేసే ప్రయత్నం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉందని, ఈ చర్యను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. తన పార్టీ జిల్లా ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులతో ఆదివారం తొలిసారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీవీకేని సంస్థాగతంగా బలోపేతం చేయడం, ప్రజలకు చేరువయ్యే అంశాలపై ప్రధానంగా చర్చించి 26 తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా డీఎంకే, బీజేపీ పాలనపై మండిపడిన విజయ్.. తమిళనాడులో శాంతిభద్రతల అంశంపై విమర్శలు గుప్పించారు. తమిళనాడులో కులగణన చేపట్టాలని కోరిన ఆయన.. పరందూర్ విమానాశ్రయం ప్రాజెక్టును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిర్దేశిత గడువు నిర్దేశించుకొని క్రమంగా మద్యం దుకాణాలను మూసివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.అలాగే, బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తీరుపైనా విమర్శలు చేశారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ రివ్యూలో ఉన్న వక్ఫ్ సవరణ బిల్లు- 2024ను ఫెడరలిజంపై దాడిగా పేర్కొన్నారు. ఈ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నీట్‌ను రద్దు చేయాలన్న డిమాండ్‌కు మద్దతుగా నిలిచిన విజయ్.. విద్యను ఉమ్మడి జాబితా నుంచి రాష్ట్ర జాబితాలోకి మార్చాలని కోరారు. తమిళనాడు ప్రజల సామరస్యత, ఐక్యత కోసం పనిచేసే తమ పార్టీ సిద్ధాంతం లౌకిక వాదం, సామాజిక న్యాయమేనన్నారు.

హామీల అమలు చేతకాక రోజుకో డ్రామా

విశ్వంభర, హైదరాబాద్: రుణమాఫీ చేస్తామని, రైతుబంధు పెంచి ఇస్తామని చేసిన వాగ్దానాలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎగ్గొట్టిందని బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ విమర్శించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. 'రైతులకు రైతుబంధు రాదు, రుణమాఫీ పూర్తి కాదు, బోనస్ బోగస్ అయిపాయే' అని ఎద్దేవా చేశారు. పంటలు కొనే దిక్కు లేదు.. పత్తి రైతులకు మద్దతు ధర లేదన్నారు. రైతులకు వ్యవసాయ రుణాలు ఇచ్చే సమయంలో రేషన్ కార్డు ఆధారంగా ఇచ్చారా? రుణమాఫీకి, దీనికి లింకు పెట్టడమేంటి?అని ప్రశ్నించారు. ''అధికారంలోకి వచ్చేందుకు మాయమాటలు చెప్పారు. రైతు భరోసా ఎకరానికి రూ.15 వేలు ఇస్తామన్నారు. తీరా అధికారంలోకి వచ్చాక రోజుకో మాట మాట్లాడుతూ అన్నదాతలను మోసం చేస్తున్నారు. కాంగ్రెస్ వచ్చాక 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్న రేవంత్ రెడ్డి.. ఆ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు, పరీక్షలు ఎప్పుడు నిర్వహించారో చెప్పే దమ్ముందా? గతేడాది శాసనసభ ఎన్నికలకు ముందు ఏడాదిలో 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి విద్యార్థులకు నమ్మబలికారు.. ఆ హామీలన్నీ ఏమయ్యాయి? అధికారంలోకి వచ్చిన పది నెలల్లో కాంగ్రెస్ నాయకులు 25 విదేశీ పర్యటనలు చేశారు. రైతుబంధు, రుణమాఫీకి పైసలు లేవు కానీ మీ విదేశీ పర్యటనలకు డబ్బులు ఎక్కడినుంచి వస్తున్నాయి? పథకాలను అమలు చేయకుండా తెరపైకి రోజుకో డైవర్షన్ తెస్తూ హై'డ్రామా' చేస్తున్నారు. కొత్త ప్రాజెక్టులు నిర్మించడం లేదు.. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలేదు. తేమ పేరుతో అడ్డగోలుగా కొర్రీలు పెట్టి పత్తి కొనకుండా నిరాకరిస్తున్నారు. 420 హామీల అమలు చేతకాక రోజుకో డ్రామా ఆడుతున్నారు'' అని లక్ష్మణ్ విమర్శించారు.

గాలిలో దీపంలా రైతుల పరిస్థితి

విశ్వంభర, సిద్దిపేట: తెలంగాణలో రైతుల పరిస్థితి గాలిలో దీపంలా మారిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో సోయాబీన్ రైతులకు ఇంకా డబ్బులు చెల్లించలేదన్నారు. ఆదివారం సిద్దిపేటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలోనే 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండితే ప్రభుత్వం 800 మెట్రిక్ టన్నులే కొనుగోలు చేసిందని ఆరోపించారు.''అకాల వర్షానికి చాలా చోట్ల ధాన్యం తడిసిపోయాయి. కొబ్బరికాయలు కొట్టి కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నారు కానీ.. వడ్లు కొనేవారు లేరు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మాటలు ఎక్కువ.. చేతలు తక్కువ. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు రెండు సీజన్లకు రైతు బంధు వేయలేదు. ఎన్ని కష్టాలు వచ్చినా.. కేసీఆర్ రైతు బంధును ఆపలేదు. రైతులకు మేలు చేసే రైతుబీమా లేకుండా చేశారు. కొనుగోలు కేంద్రాల్లో బస్తాలు లేవు, రైతులకు టార్పాలిన్లు లేవు'' అని హరీశ్‌రావు విమర్శించారు.

రెండో రాజధానిగా వరంగల్ అభివృద్ధి

విశ్వంభర, వరంగల్: భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వరంగల్‌లో భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆలయ మాడ వీధులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఇక్కడి జలాశయాన్ని తాగునీటి జలాశయంగా మారుస్తామని చెప్పారు. భద్రకాళి చెరువు కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్వే చేయించి నిర్మాణాలను తొలగిస్తామని చెప్పారు. వరంగల్‌ను రాష్ట్రానికి రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామన్నారు. కేంద్రం అనుమతిస్తే మామునూరు విమానాశ్రయం అందుబాటులోకి వస్తుందని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

మంత్రి పొంగులేటికి పదవీ గండం..

ఏలేటి మహేశ్వర్ రెడ్డి జోస్యం

విశ్వంభర, హనుమకొండ: ఇటీవల ఈడీ సోదాల నేపథ్యంలో తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి పదవీ గండం ఉందని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. తప్పుడు వాగ్దానాలు ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డిని అధిష్ఠానం పక్కన పెడుతుందని జోస్యం చెప్పారు. హనుమకొండలోని హంటర్ రోడ్డులోని భాజపా జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను అమలు చేయకుండా.. ప్రధాని మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాయడం హాస్యాస్పదమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదో సీఎం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రికి, మంత్రులకు మధ్య సఖ్యత లేదని, తెలంగాణలో కాంగ్రెస్ ఆచరణ సాధ్యంకాని హామీలతో పాలన సాగిస్తోందని ఆరోపించారు.

త్వరలో నూతన విద్యుత్ పాలసీ

విశ్వంభర, నల్గొండ: త్వరలోనే తెలంగాణ రాష్ట్ర నూతన ఎనర్జీ పాలసీని ప్రవేశపెట్టబోతున్నామని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్తు నిష్ణాతులు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలందరి ప్రజాభిప్రాయ సేకరణ తీసుకొని, అసెంబ్లీలో చర్చించిన తర్వాత అందరి అభిప్రాయాలతో నూతన ఎనర్జీ పాలసిని ప్రకటించనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. నల్గొండ జిల్లా దామరచర్ల మండలం, వీర్లపాలెం వద్ద గల యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు, నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో కలిసి యూనిట్ -1 సింక్రనైజేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ 2025 మే నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ద్వారా పూర్తిస్థాయిలో 4 వేల మెగావాట్ల విద్యుత్ ను గ్రిడ్ కు అనుసంధానం చేస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పవర్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ఉత్పాదనను చేపడుతున్నామని, 2028 -29 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 22,488 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ ఉండవచ్చని అంచనాలు రూపొందించడం జరిగిందని, ఇది 2034- 35 నాటికి 31,809 మెగావాట్ల డిమాండ్ కు పెరిగే అవకాశం ఉన్నట్లు అంచనా వేసినట్లు తెలిపారు. డిమాండ్ కనుగుణంగా విద్యుత్తు ఉత్పాదన పెంచుతూ తెలంగాణ రాష్ట్రం ముందుకు వెళుతున్నదని , రాష్ట్ర పురోభివృద్ధిని, వ్యవసాయ, పరిశ్రమ, గృహ అవసరాలను అన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఏ రంగంలో విద్యుత్ సమస్య రాకుండా పూర్తిస్థాయిలో విద్యుత్తు అందించే విధంగా ప్రణాళికల తో ముందుకు పోతున్నట్లు ఆయన చెప్పారు. పరిశ్రమలు, ఇతర అవసరాలకు విద్యుత్తు లేదు అని అనిపించుకోకుండా అన్ని అవసరాలు తీర్చేలా పూర్తిస్థాయిలో నాణ్యమైన విద్యుత్ అందిస్తామని ఆయన వెల్లడించారు.

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా గ్రీన్ ఎనర్జీని రాష్ట్రంలో ప్రవేశపెట్టనున్నామని, ఇందుకు తగ్గట్టుగా విద్యుత్తు ఉత్పాదన చేపట్టి రాష్ట్రాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచుతామని తెలిపారు. ఇందులో భాగంగా సాంప్రదాయేతర ఇంధన వనరుల ద్వారా 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు . ప్రపంచంలోని బహుళ జాతి కంపెనీలు తెలంగాణ రాష్ట్రానికి వచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో పాటు, మార్కెటింగ్, ఇతర అంశాలను దృష్టిలో ఉంచుకుని వారు ఆశించిన గ్రీన్ పవర్ ను అందించేందుకు, ఆ విధమైన విద్యుత్ ఉత్పాదనకు చర్యలు తీసుకుంటున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. థర్మల్, సోలార్, హైడ్రో, పంప్ ఎనర్జీ వంటి రకరకాల విద్యుత్ ఉత్పాదన చేపట్టనున్నామని, భవిష్యత్తులో తెలంగాణ విద్యుత్ రంగం దేశానికి ఆదర్శంగా ఉండబోతున్నదని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, వైటీ పీ ఎస్ చైర్మన్ సందీప్ కుమార్ సుల్తానియా, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కే.జయవీర్ రెడ్డి, వైటీపీఎస్ టెక్నికల్ డైరెక్టర్ అజయ్, ప్రాజెక్ట్ డైరెక్టర్ సచ్చిదానంద, చీఫ్ ఇంజనీర్ సమ్మయ్య, టీపీసీసీ ఈ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

తెలంగాణలో బీసీ కులగణనకు ప్రత్యేక కమిషన్

(మొదటి పేజీ తరువాయి)

సమీక్ష నిర్వహించారు. కులగణనపై హైకోర్టు తీర్పుపై చర్చించారు. రెండు వారాల్లో బీసీ కులగణనకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని హైకోర్టు సూచించిన నేపథ్యంలో రాష్ట్రంలో బీసీ కులగణనకు డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారంలోగా హైకోర్టు తీర్పుకు అనుగుణంగా డెడికేషన్ కమిషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బీసీ కులగణనపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మరోసారి సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కులగణనపై ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవని అన్నారు.రాష్ట్రంలో ఈనెల 6వ తేదీ నుంచి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి మరియు కుల సర్వే ప్రారంభించనుంది. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా ఉండేందుకు, న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఉండేందుకు కోర్టు తీర్పులను తప్పకుండా అనుసరించాలని అభిప్రాయపడ్డారు. ఈ సమీక్షలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహా, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రెండు వారాల్లోగా బీసీ కమిషన్ ఏర్పాటు చేయాలిः హైకోర్టు

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల కు సంబంధించి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఒక జీవో విడుదల చేసిన విషయం విదితమే. ఈ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్‌కు అప్పజెప్పింది.బీసీ కమిషన్‌కు అధ్యయనం చేసే బాధ్యత ను సవాల్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘ నేత ఆర్.కృష్ణయ్య హైకోర్టును ఆశ్రయించారు. ఈప్రజా ప్రయోజన వ్యా జ్యంపై హైకోర్టు ధర్మాసనం జస్టిస్ ఎస్.నంద ఏకసభ్య ధర్మాసనం విచారణ చేపట్టగా, సీనియర్ న్యాయవాది, మాజీ అడ్వకేట్ జనరల్ బి.ఎస్.ప్రసాద్ పిటిషనర్ పక్షాన వాదనలను వినిపించారు.రిజర్వేషన్ల అమలుపై అధ్యయనం చేసే బాధ్యతను బీసీ కమిషన్‌కు అప్పగించడం సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధమని పిటిషనర్ తరపు న్యా యవాది వాదించారు.'ప్రజాప్రయోజన వ్యాజ్యంలో లేవనెత్తిన అంశాలను ధర్మాసనం సమర్థించింది. ఈ క్రమంలోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు గా నూ 'ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్'ను నియమించాలని ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. స్థా నిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గాలకు కల్పించాల్సిన రిజర్వేషన్‌ల శాతంను నిర్ణయించడానికి వీలుగా డాక్టర్ కె. కృష్ణమూర్తి కేసులో సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలను పాటించి తెలంగాణలో కూడా ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్‌ను నియమించాలని ప్రభుత్వం హై కోర్టు ఆదేశించింది. ఇందుకోసం రెండు వారాల్లో ప్రత్యేకంగా క మిషన్ ఏర్పాటు చేయాలని హైకోర్టు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

రాష్ట్రంలో ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేసి వలసలు అరికడతాం

- 2025 నాటికి వంశధార ఫేజ్-2 పూర్తి చేస్తాం
- అరసవల్లి ఆలయంలో ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం
- శ్రీకాకుళం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు చర్యలు
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

విశ్వంభర, అమరావతి: శ్రీకాకుళం, అనకాపల్లి, విశాఖ జిల్లాల్లో సీఎం చంద్రబాబు పర్యటన దిగ్విజయంగా ముగిసిందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. రాష్ట్రంలో ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేసి వలసలు అరికడతామని చెప్పారు. 2025 నాటికి వంశధార ఫేజ్-2 పూర్తి చేస్తామని చెప్పారు. ఉత్తరాంధ్రలో ప్రాజెక్టులను పూర్తి చేస్తామని సీఎం చెప్పారన్నారు. గత ఐదేళ్లు నీటిపారుదల ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. శ్రీకాకుళం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అరసవల్లి ఆలయంలో ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని రామ్మోహన్ నాయుడు వివరించారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

విశ్వంభర, హైదరాబాద్: ప్రశ్నించిన వారిని జైలులో పెట్టి ప్రభుత్వాన్ని నడపాలని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శించారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. ఏ మీడియా బలం లేకపోయినప్పటికీ ప్రజల నోరు మూయించలేరని చెప్పారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో జగదీశ్‌రెడ్డి మాట్లాడారు. ''ఏ పార్టీతో సంబంధం లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ధర్నా చేస్తున్నారు. రైతులకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. దళారీల దగ్గర తక్కువ డబ్బులకే ధాన్యాన్ని అమ్ముకోవాల్సిన పరిస్థితులు వచ్చాయి. ఒక వేళ ప్రభుత్వానికే విక్రయిస్తే.. డబ్బులు వస్తాయో రావో అనే ఆందోళనలో ఉన్నారు. ప్రతి పక్ష నేతలను ఎలా ఇబ్బంది పెట్టాలనే ఆలోచనే తప్ప.. ప్రజా సమస్యలను పరిష్కరించాలన్న ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు'' అని జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు.

లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క సీటూ గెలవని పార్టీకి.. 100 సీట్లా?

ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

విశ్వంభర, హైదరాబాద్: తెలంగాణలో నిరంకుశత్వాన్ని తరిమికొట్టి ప్రజలు ప్రజాస్వామ్య పాలనను తెచ్చుకున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో ఒక్కసీటైనా గెలవని పార్టీ.. వంద సీట్లు ఎలా గెలుస్తుందని ప్రశ్నించారు. ఆర్నెళ్ల క్రితమే భారాస పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారని, లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి 16 చోట్ల డిపాజిట్లు కూడా రాలేదన్నారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్‌లో పోస్టులు పెట్టడం తప్ప.. ప్రజల వద్దకు వెళ్లింది లేదని విమర్శించారు. ఎక్స్‌వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్న కేటీఆర్‌కు ఎలాన్ మస్క్ సన్మానం చేస్తారని ఎద్దేవా చేశారు.

ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దే సమర్థుడు చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో ఆయన మాట్లాడారు. ''దేశంలో ఏ రాష్ట్రానికీ ఇంతగా అప్పులు లేవు. గత ప్రభుత్వం సంపద సృష్టిపై కాకుండా బటన్లు నొక్కడంపైనే దృష్టి పెట్టారు. రోడ్లు అధ్వానంగా మారాయి. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాలా స్థితికి తీసుకొచ్చింది. సీఎం చంద్రబాబుపై ప్రజలకు అపార నమ్మకముంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దే సామర్థ్యం ఆయనకే ఉంది. రాజధానిగా అమరావతి అభివృద్ధి చెందాల్సిన అవసరముంది. దేశ, రాష్ట్ర భవిష్యత్తును కాపాడేలా నేతలు చర్యలు తీసుకోవాలి''అని జయప్రకాశ్ నారాయణ అన్నారు.

విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కృషి

(మొదటి పేజీ తరువాయి)

ఉండే విద్యార్థులకు కాస్మొటిక్ ఛార్జీలు, ఏడేళ్ల తర్వాత డైట్ ఛార్జీలను 40% పెంచినట్లు మంత్రి చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి లభిస్తుందన్నారు.అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులందరికీ విద్యను అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తుందని తెలిపారు. విద్యావేత్తలు ఉంటే కుటుంబం, గ్రామం, సమాజం అభివృద్ధి బాటలో ముందుకెళ్తాయన్నారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకుని, ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని ప్రశంసించారు. అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకునే తన లక్ష్యాలను చేరుకున్నట్లు మంత్రి తన వ్యక్తి విషయాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మంత్రి వెంట మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తదితరులు ఉన్నారు.

ఇంద్రకీలాద్రిపై గాజుల అలంకరణలో

దర్శనమిచ్చిన దుర్గమ్మ

విశ్వంభర, విజయవాడ: ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ గాజుల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ వర్ణాల గాజులతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. కార్తికమాసం రెండో రోజు దాతలు ఇచ్చిన గాజులతో దుర్గమ్మను అలంకరించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ అలంకరణలో సౌభాగ్యవతిగా వెలిగిపోతున్న అమ్మవారికి భక్తులు తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

ఎన్టీఆర్ మార్గ్‌లో ప్రేమికులను ఢీకొట్టిన కారు.. ఒకరి మృతి

విశ్వంభర, హైదరాబాద్: ఎన్టీఆర్ మార్గ్‌లో కారు బీభత్సం సృష్టించింది. తెలుగుతల్లి వంతెనవైపు నుంచి ఖైరతాబాద్ వైపు వస్తున్న కారు.. ఫుట్‌పాత్‌పై ఉన్న ఐస్‌క్రీమ్ బండిని ఢీకొట్టి ఆ తర్వాత రాంగ్‌రూట్‌లో వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ద్విచక్రవాహనంపై వస్తున్న ప్రేమికులకు తీవ్రగాయాలు కావడంతో పోలీసులు హైదర్‌గూడ అపోలో ఆసుపత్రికి తరలించారు. వనస్థలిపురానికి చెందిన కారు యజమాని, విశ్రాంత ఇంజినీర్ విజయ్‌కుమార్‌పై సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. రంగారెడ్డి జిల్లా బద్వేలుకు చెందిన ప్రేమికుడు బ్రహ్మయ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా.. యువతి చికిత్స పొందుతోంది.

ప్రొఫెసర్ జీఎం సాయిబాబా సంస్మరణ సభ

చావును నిరాకరించిన విప్లవ యోధుడు సాయిబాబా : సభలో వక్తలు

విశ్వంభర, మహబూబ్‌నగర్: ప్రొఫెసర్ జీఎం సాయిబాబా సమస్మరణ సభను మహబూబ్ నగర్ పట్టణంలోని ఎస్ఎం ఫంక్షణ్లాల్లో ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీలు, ప్రజాస్వామ్యవాదుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభకు టీఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ ఖలీల్, చైతన్య మహిళా సంఘం నాయకురాలు శ్రీదేవి అధ్యక్షత వహించారు. విరసం నాయకులు పాణి, టీపీజేఏసీ రాష్ట్ర కోకన్వీనర్ రవిచంద్ర, ప్రొఫెసర్ జీ ఎన్ సాయిబాబా కూతురు మంజీరా ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సాయిబాబా ప్రపంచ ప్రజాస్వామిక ఉద్యమాలకు స్ఫూర్తిదాయకంగా పనిచేశాడని కోనియాడారు. 10 సంవత్సరాలు నేరం చేయకుండా శిక్ష అనుభవించాడన్నారు. 80% అంగవైకల్యం ఉన్న సాయిబాబాని శరీరకంగా, మానసికంగా ఫాసిస్ట్ ప్రభుత్వాలు చిత్రహింసలకు గురిచేశాయన్నారు. అండ సెల్ జైలులో నిర్బంధంలో ఉండి కూడా తనకు సహాయకులుగా ఉన్న తోటి ఖైదీలకు విద్యబ్యాసం చేయించి గ్రాడ్యుయేట్స్ గా మార్చారని తెలిపారు. తీవ్ర చిత్రహింసలకు గురై జైలు నుంచి విడుదలయ్యాక ఆదివాసుల కొరకు పని చేస్తానని తెలుపడం ఆయన సాహసానికి నిదర్శనమన్నారు. తీవ్ర చిత్రహింసలకు గురి అయి కూడా వ్యక్తిగతంగా కుటుంబానికి, ఆరోగ్యానికి లెక్కలోకి తీసుకోకుండా ప్రజల పక్షం వహించడం ఆదర్శనీయమన్నారు. ప్రొఫెసర్ సాయిబాబా మరణం సహజమైనది కాదని జైలు నిర్బంధంలో ఆయన ఆరోగ్యం క్షీణించిందన్నారు. సాయిబాబాని స్మరించడం అంటే ఆయన స్వప్నించిన సమాజం కోసం కృషి చేయడమే అన్నారు. పీడనా, దోపిడీ యథేచ్ఛగా కొనసాగించడం కొరకు రాజ్యాంగ ప్రాథమిక హక్కుల్ని కూడా ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్నారు. ప్రజలలో మతవిద్వేషాలు రగిల్చి శ్రామిక ప్రజల మధ్య వైరుధ్యాలను పెంచడం ద్వారా మల్టీనేషన్ కంపెనీలకు దేశ సంపదను ధారా వత్తం చేస్తున్నారని వారు తెలిపారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సాయిబాబా స్ఫూర్తితో అనేక సమావేశాలు ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, వామపక్షాలు నిర్వహిస్తున్నాయన్నారు. ప్రజా విప్లవ చైతన్యం సన్నగిల్లిందని, విప్లవోద్యమాన్ని నామరూపాలు లేకుండా చేస్తామని కేంద్ర హోం శాఖ ప్రకటిస్తున్నప్పటికీ గతం కంటే ప్రజల్లో విప్లవ చైతన్యం రోజు రోజుకు పెరుగుతుందన్నారు. దక్షిణ భారతదేశ మంతట మార్వాడి వ్యాపారస్తులు హస్తగతం చేసుకున్నారన్నారు. ఇది లక్షలాది పేద, మధ్యతరగతి వ్యాపారస్తులను ఉపాధి లేకుండా చేసిందన్నారు. రైతుల ఆత్మహత్యల మాదిరిగానే చిన్న వ్యాపారస్తులు కూడా జీవనం లేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. పని ప్రదేశాల్లో పోటీ పెరిగి కూలి రేట్లు పడిపోతున్న యన్నారు. వీటన్నిటిపై నిర్దిష్ట ప్రణాళికతో పౌర సమాజం ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ రాఘవాచారి, కేసీ వెంకటేశ్వర్లు, ప్రముఖ సామాజిక వేత్త హనీఫ్ అహమ్మద్, సీపీఐ జిల్లా కార్యదర్శి బాలకృష్ణ, సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు కిళ్ళే గోపాల్, డీటీఎఫ్ నాయకులు శ్రీశైలం, ప్రముఖ విద్యావేత్తలు శ్రీ లక్ష్మణ్ గౌడ్, జగపతి రావు, కే ఎన్ పీ ఎస్ నాయకులు డీ చంద్రశేఖర్, పెన్షనర్ల సంఘం నాయకులు రాందాస్, ప్రముఖ కవి జనజ్వాల, వల్లభాపురం జనార్ధన్, యాదగిరి, ఉపాధ్యాయ సంఘం నాయకురాలు హైమావతి, టీ ఎఫ్ టీ యూ నాయకులు పీ యాదగిరి, జీ గట్టన్నతదితరులు పాల్గొన్నారు.

చంపాపేట్ లోని అరుణ హాస్పటల్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా విత్రీ న్యూస్ ఛానల్, విశ్వంభర దిన పత్రిక చైర్మన్ డా. కాచం సత్యనారాయణ పాల్గొన్నారు.

- విశ్వంభర,హైద్రాబాద్

పెట్రోలింగ్ పోలీసుల వాహనాల తనిఖీలు

విశ్వంభర, మీర్‌పేట్ : మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నందిహిల్స్‌లో ఆదివారం ఏఎస్ఐ జంగయ్య ఆధ్వర్యంలో పెట్రోలింగ్ పోలీసులు వాహనాల తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వాహనాలు ఆపి తనిఖీలు చేశారు. అనంతరం ఏఎస్ఐ మాట్లాగుతూ.. సాధారణ తనిఖీల్లో భాగంగా వాహనాల ధృవీకరణ పత్రాలు, లైసెన్స్‌లు పరిశీలించానట్లు తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపితే యజమానులపై చర్యలు, కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహనాలకు నిషేధిత సైలన్స్‌ర్లు అమరిస్తే సీజ్ చేసి యజమాని, మెకానిక్‌లపై కేసులు నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్లు సతీష్, శ్రీకాంత్, శ్రీనివాస్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి థర్మల్ ప్లాంట్ ను

సందర్శించిన మంత్రుల బృందం

విశ్వంభర, మిర్యాలగూడ: నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్ల పాలెం వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు నీటి పారుదల, పౌరస రఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో కలిసి యూనిట్ 1 సింక్రనైజేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భం గా ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ 2025 మే నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ద్వారా పూర్తి స్థాయి లో 4 వేల మెగావాట్ల విద్యుత్ ను గ్రిడ్ కు అనుసంధానం చేస్తామని తెలిపారు. త్వరలోనే తెలంగాణ రాష్ట్ర నూతన ఎనర్జీ పాలసీని ప్రవేశ పెట్టబోతున్నామనీ, ఇందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యుత్తు నిష్ణాతులు , మేధావులు, అన్ని వర్గాల ప్రజలందరి ప్రజాభిప్రాయ సేకరణ తీసుకొని, అసెంబ్లీలో చర్చించిన తర్వాత అందరి అభిప్రాయాలతో నూతన ఎనర్జీ పాలసిని ప్రకటించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

గడ్డిపల్లిలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్..

విశ్వంభర, గరిడేపల్లి : సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో కలిసి డిప్యూటీ సీఎం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశంలోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేశాం.ఈ స్కూల్ లో 4వ తరగతి నుండి 12వ తరగతి వరకు క్లాసులు జరుగుతాయి. రూ.200 కోట్ల నిధులతో ఈ స్కూల్ నిర్మాణం చేపట్టాం. ఇందుకోసం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి రావడం చాలా సంతోషంగా ఉంది.ఇక్కడ ఉన్నావారు కాంగ్రెస్ సభ్యులు కారు. వీరంతా మా కుటుంబ సభ్యులు. రాష్ట్ర చరిత్రలో ఈసారి 150 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వచ్చింది. సన్నరకాలకు క్వింటాల్‌పై రూ.500 బోనస్ ఇస్తున్నాం అని చెప్పారు. సంక్రాంతి తర్వాత రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తాం. ఆరోగ్య శ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకూ ప్రజలందరికీ ఉచిత వైద్యం అందిస్తున్నాం. ఇప్పటికే రూ.18వేల కోట్ల పంట బుణాలు మాఫీ చేశాం. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో లక్ష మెజారిటీ ఇచ్చినందుకు ధన్యవాదాలు అని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ .. ఈ స్కూల్‌లో నాలుగో తరగతి నుండి 12వ తరగతి వరకు 2000మంది విద్యార్థులు చదుకోవచ్చు. అన్నికులాల విద్యార్థులు ఈ స్కూల్ లో చదుకోవచ్చు. గడ్డిపల్లి కి స్కూల్ మంజూరు కావడం. ఈ స్కూల్ శంకుస్థాపన కోసం రావడం నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ ప్రాంతం చాలా అభివృద్ధి చెందుతుంది అని చెప్పారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ..భారతదేశంలో ఎక్కడ లేని విధంగా ఇక్కడ రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసాం. ఈ స్కూల్‌లో విద్యార్థులకు స్పోర్ట్స్ తోపాటు పలు రకాల కార్యక్రమాలు ఉంటాయి. 25 ఎకరాలలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం చేస్తాం. టీచర్లు కూడా స్కూల్‌లోనే ఉండేలా చర్యలు తీసుకుంటాం. విద్యావైద్యానికి ప్రభుత్వం ఎక్కువ నిధులు కేటాయిస్తుంది. గత ప్రభుత్వం విద్యా వైద్యానికి రూ.70 కోట్లు కేటాయిస్తే తమ ప్రభుత్వం ఒకేసారి రూ.5000 కోట్లు మంజూరు చేసింది. ప్రతి పైసా ప్రజలు కోసం ఖర్చు పెడతాం. ఈ స్కూల్‌లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభం అవుతాయి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందా లాల్ పవర్ పాల్గొన్నారు.



కర్మన్ ఘాట్ లోని శుభమ్ ప్రెస్టేజ్ హాల్ లో నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విత్రీ న్యూస్ ఛానల్ , విశ్వంభర దిన పత్రిక చైర్మన్ డా. కాచం సత్యనారాయణ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

- విశ్వంభర, హైద్రాబాద్

మారిషస్‌లో తెలుగు ప్రజల ప్రవాసం

అక్కడి అధికార భాషల్లో తెలుగుకు పెద్దపీట

మారిషస్ దీవిలో భారతీయ కార్మికుల రాకను గుర్తు చేసుకోవడానికి ఒక ఉత్సవం జరుపుకుంటారు. 1834లో ప్రైవేట్ ఇంపోర్టేషన్ స్కీమ్ కింద భారతీయులు మారిషస్ కు జీవనోపాధి కోసం వలస కార్మికులుగా వెళ్లడం ప్రారంభించారు. అదే సంవత్సరం ఆగస్టు నెలలో బొంబాయి నుండి సారాలో 39 మంది ఉచిత కూలీలతో కూడిన బ్యాచ్ కాలనీకి చేరుకుంది. వారి ల్యాండింగ్ కు అనుమతి లభించింది. వారు మారిషస్ గడ్డపై అడుగుపెట్టారు. అక్కడ వారు 'ఆంటోయినెట్' షుగర్ ఎస్టేట్లో పనికి వెళ్లారు. వీరికి నెలవారీ జీతం ఐదు రూపాయలు కాగా ఆరు నెలల జీతం అడ్వాన్స్ పొందారు. 1843 సంవత్సరంలో దాదాపు 35 ఓడల్లో భారతీయులు మారిషస్ వలస వచ్చారు. వారిని తీసుకుని వచ్చిన ఓడల పేర్లు సిటీ ఆఫ్ లండన్, కింగ్ స్టన్, ఫ్లవర్ ఆఫ్ ఉగీర్, సుల్తాన్, సిరంగపట్నం, బాబా బ్రాహ్మిన్, కోరంగి పికేట్ మొదలైనవి. నేడు మారిషస్ జనాభాలో 68% కంటే ఎక్కువ మంది భారతీయ మూలాలు కలిగి ఉన్నారు. వారిని సాధారణంగా ఇండో - మారిషియన్లు అని పిలుస్తారు.

భారతీయ ఆగమన దినోత్సవాన్ని పురస్కరించుకుని, మారిషస్ పోస్ట్ 1978లో 1.50 మారిషస్ రూపాయల విలువ కలిగిన స్టాంపును విడుదల చేసింది. ఆఫ్రికా ఖండ తీర ఆగ్నేయ తీరప్రాంతాల్లో 2000లో మీటర్ల దూరంలో హిందూ మహా సముద్రంలో ఉన్న ద్వీప దేశం మారిషస్. 2040 చ.కి.మీల వైశాల్యం కలిగి, పోర్టు లూయిస్ రాజధానిగా దాదాపు 12 లక్షల పై చిలుకు జనాభా కలిగి, ఆంగ్లం, తెలుగు అధికార భాషలుగా, మారిషియన్ క్రియోల్, ఫ్రెంచి, చైనీస్ ఉర్దూలతో పాటు, భోజ్ పూరి, మరాఠీ, తమిళం, ఉర్దూ తదితర భారతీయ ప్రాంతీయ భాషలు కలిగి ఉంది. 1630 - 1710 డచ్ కాలనీగా 1715 - 1810 మధ్య ఫ్రెంచ్ కాలనీగా తర్వాత 1968 వరకు బ్రిటిష్ కాలనీల నుండి తర్వాత స్వాతంత్ర్యం పొందింది. 1903లో పైచెల్లిసును ప్రత్యేక కాలనీగా రూపొందించిన తర్వాత మారిషస్ క్రమానుగత అభివృద్ధి జరుగుతున్నది. ఆఫ్రికా దేశాల మానవ అభివృద్ధి జాబితాలో ద్వితీయ స్థానంలో ఉన్న మారిషస్ హిందూయిజం అతి పెద్ద మతంగా ఉన్న ఏకైక ఆఫ్రికా దేశంగా ప్రత్యేకతను కలిగి ఉంది. చెరకు తోటల్లో పని చేయడానికి పెద్ద సంఖ్యలో భారత దేశం నుండి కార్మికులను తీసుకువచ్చారు. 1834 - 1921 మధ్యలో ద్వీపంలో సుమారు 5 లక్షల మంది కార్మికులు పనిచేసారు. ప్రైవేటు వ్యవసాయదారుల కింద కూలీలుగా పనిచేయటానికి 1835 లో కిష్టమ్, వెంకటపతి, అప్పయ్య అనే ముగ్గురు తెలుగు వారు కాందిశీకులుగా తొలిసారిగా మారిషస్‌లో అడుగుపెట్టారు. ఆ మరుసటి సంవత్సరం గౌంజన్ అనే ఓడలో దాదాపు 30 మంది తెలుగువారు ఆ ద్వీపంలో కాలుపెట్టారు. కాకినాడ సమీపాన వున్న 'కోరంగి' రేవు నుండి బయలుదేరి వచ్చినందుకు వాళ్లని "కోరంగి వాళ్ళు" అని, వారు మాట్లాడే తెలుగు భాషను 'కోరంగి భాష' అని పిలిచేవారు. 1843 సంవత్సరంలో కోరంగి పికేట్ అనబడే 231 టన్నుల బరువు, నాలుగైదు తెర చాపలు గల బార్క్ అనే ఓడ రెండుసార్లు ప్రయాణం చేసి దాదాపు రెండు వందల మందిని మారిషస్ దీవికి చేర్చింది.

1834లో పుట్టిన ఊళ్లను విడిచి, చెరుకు తోటల్లో పని చేసేందుకు కూలీలుగా మారిషస్ వెళ్లిన తెలుగు వారు మాత్రం తమ తరువాతి తరం వారు కూడా తెలుగు భాషను ప్రేమించి, మాట్లాడేలా పునాది వేశారు. మాతృ భాషకు బ్రహ్మో త్సవం జరిపారు. తెలుగుకు పట్టాభిషేకం చేస్తున్నారు. వారు తమతో తీసుకెళ్లిన వ్యవసాయ పరికరాలైన పలుగు, పారతో పాటు "పెద్ద బాలశిక్ష, రామాయణం, మహాభారతం" వంటి ఇతిహాస గ్రంథాలు, అక్కడి వారిని తెలుగు వారసులుగా తీర్చిదిద్దే ప్రయత్నానికి దోహదపడుతున్నాయి. అవే ఇప్పటి ఆరవ తరం తెలుగువారు భాషాయజ్ఞంలో మమేకం కావడానికి కొండంత ఆసరాగా నిలుస్తున్నాయి.

మారిషస్ దేశానికి వెళ్లిన తెలుగువారు తొలుత తమ భాషా, సాంప్రదాయాలను నిలుపు కోవడానికి ఇబ్బందులను ఎదుర్కొన్నా, అక్కడికి వెళ్లిన వారిలో మేబర్ ప్రాంతానికి చెందిన పండిట్ గుణ్ణయ్య 1930లో తెలుగు భాషా వికాసానికి నడుం కట్టారు. ఇలా 1947లో ముందు మారిషస్ ఆంధ్ర మహా సభ, తర్వాత నామాంతరం చెంది మారిషస్ "తెలుగు మహా సభ"గా ఆవిర్భవించింది. దాన్ని వారు తెలుగు భాషామ తల్లి ఆలయంగా భావిస్తున్నారు.. ప్రస్తుతం మారిషస్ దేశంలో తెలుగు కుటుంబాల్లో ఆరవ తరం వారు సైతం, తమ పెద్దలు వేసిన బాటలో నడుస్తుండటం ఇక్కడి తెలుగు వారికి స్ఫూర్తిదాయక అంశం.

మారిషస్ దీవిలోని మొత్తం జనాభా దాదాపు 13 లక్షలైతే, తెలుగువారు లక్షమందికి పైగా ఉన్నారు. వీరికోసం సుమారు 300 తెలుగు పాఠశాలలు నడుస్తుండగా, 190 మంది అధ్యాపకులు పనిచేస్తున్నారు.

ప్రాథమిక తరగతులలో దాదాపు 10 వేల మంది విద్యార్థులు తెలుగు మాధ్యమంలో విద్యను అభ్యసిస్తున్నారు. మాధ్యమిక, ఉన్నత విద్య లో తెలుగు ద్వితీయ భాషగా ఉంది. ఉన్నత విద్యకోసం మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం పని చేస్తుంటే, తెలుగు మహాసభ, తెలుగు సాంస్కృతిక మండలి, తెలుగు యువ సంఘం, అనేక ఉప సంఘాలు సమన్వయంతో పని చేస్తున్నాయి. వీటికి మారిషస్ రిపబ్లిక్ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి, పూర్తిస్థాయిలో ఆర్థికంగా చేయూతనిస్తున్నది. ఫ్రెంచికి దగ్గరగా ఉండే "క్రియోల్" వారి మాతృభాష అయినా, స్వభాషాభిమానంతో, తెలుగును ద్వితీయ భాషగా ఎంచుకొని తెలుగును బతికిస్తున్నారు. ముఖ్యంగా ధర్మపురి నరసింహ శతకం, వేమన శతక పద్యాలకు వారు పెద్దపీట వేయడం, క్షేత్రయ్య , అన్నమయ్య, త్యాగయ్య, రామదాసు కీర్తనలు, నరసింహ శతకం, నేర్చుకోవడంతో పాటు తెలుగు సంప్రదాయాలను పూర్తిస్థాయిలో పాటించడం విశేషం. ఇటీవల అక్కడి విద్యార్థులే ఓ కథా సంకలనం వెలువరించడం వారికి తెలుగు గల అభిమానానికి, ప్రేమకు తార్కాణం.

మారిషస్‌లో ఓ ఆరాధ్య భావంతో తెలుగుకు బ్రహ్మోత్సవాలు 2018లో ఆగస్టు 20నుండి నిర్వహించి, అందులో భాగంగా, పద్య పఠన పోటీలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతి ప్రదానంతో పాటు ఒక్కోరోజు ఒక్కో తెలుగు సాంప్రదాయంపై అవగాహన కల్పించేందుకు వీలుగా సదస్సులను నిర్వహించారు.

మారిషస్ దీవిలో తెలుగు భాషోన్నతికి సర్వస్వాన్ని ఫణంగా పెట్టి "సంజీవ నరసింహ అప్పడు" పని చేస్తున్నారు. ఆయన ఆ దేశ తెలుగు పరీక్షల విద్యాధికారి, రేడియో వ్యాఖ్యాత, జర్నలిస్ట్. మారిషస్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ తెలుగు విభాగ అధికారి. తెలుగు ప్రాంతాలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ అక్కడి తెలుగు వికాసానికి కృషి చేస్తున్నారు. తెలుగు తనాన్ని నిలుపు కొనేందుకు మారిషస్ తెలుగు మహాసభ, అక్కడి ప్రభుత్వం గట్టి సంకల్పంతో పని చేస్తున్నాయి. తెలుగు మహాసభ దేశ రాజధాని పోర్టు లూయిస్ లోని రాయల్ రోడ్డులో ప్రధాన కార్యాలయం కలిగి, ఏడు ప్రాంతీయ కమిటీలు, 90 శాఖలు క్రియా శీలకంగా పని చేస్తున్నాయి అంటే, ఆ సంస్థ తెలుగు భాషాభివృద్ధికి చేస్తున్న కృషి చెప్పకనే చెబుతున్నది. తెలుగు వారికి ప్రీతి పాత్రమైన ఉగాదితో పాటు వినాయక చవితి, దీపావళి, సంక్రాంతి జాతీయ సెలవు దినాలుగా పాటించడం గమనార్హం. తెలుగు వారి సంస్కృతి ప్రతీకలైన పండగలు, పబ్బాలు ఆచరిస్తున్నారు. ప్రస్తుతం తెలుగువారిచే నిర్మితాలైన 350 దేవాలయాలూ తెలుగు భాషా వికాసానికి కేంద్రాలుగా ఉన్నాయి.

-రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

పడమటి లతా రాగం

ఇవన్నీ కావాలన్నా.. సాధించాలన్నా కసి ఉండాలి. పట్టుదల చూపించాలి. నిరంతర ప్రయత్నం జరగాలి. అప్పుడే స్ఫూర్తి కలుగుతుంది. లక్ష్యం నెరవేరుతుంది. నమ్మకం కుదురుతుంది. లౌక్యం తెలుస్తుంది. ఆ విషయం శ్రీలత కోరాడకు బాగా తెలుసు. ఎందుకంటే పుస్తకాల్లో పాఠాలే ఉంటాయి. కానీ జీవితంలో అనుభవాలు ఉంటాయి. అవి ఎంత విలువైనవో చెప్పడానికి ఆమె జీవితమే ఉదాహరణ. అందుకే ఉద్యోగం కోసం దేశం దాటినా.. కుటుంబం నేర్పించిన విలువలను మర్చిపోలేదు. సాయం చేసే సహజ గుణాన్నీ విడిచిపెట్టలేదు. ఎక్కడి శ్రీకాకుళం.. ఎక్కడి అమెరికా. 20 ఏళ్ల కిందటే ఆమె అమెరికాకు విమానం ఎక్కినా.. అంతా సమానం అనే సూత్రాన్ని వదలలేదు. అందుకే ఈరోజు H2O మన కళ్లముందు నిలిచింది. పేదలకు చేయూతనిస్తోంది. ఎందరికో అండగా నిలుస్తోంది. మరెందరికో స్ఫూర్తిని ఇస్తోంది.

గెలవాలంటే స్ఫూర్తి కావాలి
జీవించాలంటే లక్ష్యం కావాలి
ప్రేమించాలంటే నమ్మకం కావాలి
బతకాలంటే లౌక్యం తెలియాలి

గౌతమబుద్ధుడు ఓ మాట అంటాడు. అన్ని విషయాలను తెలుసుకునేలా చేసేది జ్ఞానం. ఏది గుర్తుంచుకోవాలో, ఏది వదిలేయాలో తెలిపేది వివేకం. అందుకే వివేకం లేని జ్ఞానం.. వ్యర్థం. అది శ్రీలత కోరాడకు బాగా తెలుసు. దీనికోసమే పరోపకారం చేసే విషయంలో ఎవరు ఏమన్నా పట్టించుకోరు. పైగా వాటిని పునాదులుగా మలుచుకుని అందనంత ఎత్తుకు ఎదుగుతారు. శ్రీలత కోరాడ స్వస్థలం శ్రీకాకుళం దగ్గరలో ఉంటుంది. ఆ తరువాత వాళ్ల కుటుంబం హైదరాబాద్ వచ్చి స్థిరపడింది. ఆమె నాన్నగారు సివిల్ ఇంజనీర్. అందుకేనేమో ఆమె ఐడియాలన్నీ చాలా కనస్ట్రక్టివ్ గా, స్ట్రాంగ్ గా ఉంటాయి.

శ్రీలత భర్త సాయిబాబా కోరాడ ఐటీ ఆర్కిటెక్ట్. వీరికి ఇద్దరు ఆణిముత్యాల్లాంటి అబ్బాయిలు. ఇద్దరూ స్కూల్ స్టడీస్ లో ఉన్నారు. తల్లిదండ్రుల మనసును బట్టే పిల్లలూ నడుచుకుంటారు. భార్య ఉద్యోగం చేసి జీతం తెస్తే చాలు అనే భర్తలున్న ఈరోజుల్లో.. భార్యకున్న సేవాగుణాన్ని గౌరవించి, ఆమె పనులకు వనరులు సమకూర్చి, చేయూతనిస్తూ, చేదోడువాదోడుగా నిలిచారు సాయిబాబా. తల్లిదండ్రుల మాట, బాట ఒకటే అయినప్పుడు పిల్లల రూటు కూడా అదే అవుతుంది. వీరి కుటుంబంలోనూ అదే జరిగింది.

సేవ చేస్తామంటే.. వీర తిలకం దిద్ది, స్వాగతం పలికి, పూల దండలు వేసి, చప్పట్లు కొట్టి అభినందించే రోజులు కావివి. సేవ చేస్తారా.. అంటే మీకేదైనా పర్సనల్ ప్రాఫిట్ ఉంటుందా అంటూ సవాలక్ష ప్రశ్నలు, కోటి సందేహాలతో చూసే కాలమిది. అయినా సరే.. ఆలోచన మంచిదైతే అవరోధాలు వచ్చినా వజ్ర సంకల్పంతో వాటిని అధిగమించవచ్చు. సమాజానికి సేవ చేయాలనుకున్న శ్రీలతకు ఇది అనుభవంలో అర్థమైంది. సేవ చేయాలంటే డబ్బు కావాలి. మనీ కోసం వాక్ థాన్, మ్యూజికల్ షో ఏర్పాటు చేసి ఫండ్ రైజింగ్ చేసేవాళ్లు. అలా సమకూరిన మొత్తాన్ని అర్హులకు అందజేయడం అసలైన పరీక్ష. ఎందుకంటే డబ్బుందని తెలిస్తే.. రాబందులు వాలిపోతాయి. అందుకే సామాజిక సేవ చేసేవారినే స్నేహితులుగా చేసుకున్నారు. మన దేశంలో సాయం చేసే మనసున్న మహానుభావులకు స్నేహహస్తం అందించారు. మొదటి అడుగు ఎప్పుడూ ఒంటరిగానే పడుతుంది. వెనుక వచ్చేవారికి అది బాటగా మారుతుంది. శ్రీలత తొలి అడుగు అలాగే పడింది. ఐదేళ్ల కిందట ఆమె సాయం వ్యక్తిగతంగానే ఉండేది. తొలుత వాలంటీర్ గా వెళ్లి తనకు చేతనైనంత సహాయం చేసేవారు. ఆమె సేవామార్గాన్ని చూసి.. మిగిలినవాళ్లూ తలో చేయి వేశారు. అలా స్వచ్ఛందంగా, సేవాస్ఫూర్తితో వచ్చేవారి సంఖ్య పెరిగింది. ఆ తరువాత కొలంబస్ లో కల్చరల్ ప్రోగ్రామ్స్ చేసేవాళ్లు. ఆపై సర్వీస్ వింగ్ పెడతామని అడిగిందే తడవు.. వాళ్లు ఓకే చెప్పారు.సాయానికైతే అందరూ ముందుకు వచ్చారు. డబ్బూ సమకూరింది. మరి దానిని ఎవరికి అందించాలి? ఎలా అందించాలి? ఇది చాలా పెద్ద పరీక్ష. అందుకే భారత్ లో ఉన్న స్కూల్స్ తోపాటు, మిగిలినవారికి సహాయం చేద్దామని నిర్ణయించారు. ఈ కార్యక్రమాలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి.. దానికి H2O అని పేరు పెట్టారు. ఈ సంస్థలో ఒక్కో ఏడాది ఒక్కో టీమ్ మారిపోతుంది. దీనివల్ల సేవా కార్యక్రమాలకు ఇబ్బంది రాకూడదని తలచి.. ఈ సంస్థను రిజిస్టర్ చేశారు. ఫౌండర్ మెంబర్ గా ఆమే ముందడుగు వేశారు.

జీరో అడ్మినిస్ట్రేటివ్ కాస్ట్ తో వెళ్లడమే H2O ధ్యేయం. దీనివల్ల మిగిలే ఒక్క డాలరైనా, ఒక్క రూపాయి అయినా మరొకరికి ఉపయోగపడుతుందన్నదే శ్రీలత ఆశ, ఆశయం. డబ్బిస్తారు అంటే అర్హత లేకపోయినా అర్రులు చాచే వాళ్లకు కొదవేలేదు. భారత్ లోనూ ఇలాంటివారు ఎందరో. ఎన్ఆర్ఐలకు ఫేక్ ఫోటోలను పంపించి డొనేషన్స్ ను వసూలు చేసుకునేవాళ్లూ తక్కువేం కాదు. ఇలాంటి మోసాల బారిన పడకుండా.. ప్రతీ రూపాయిని అర్హులకు అందించేందుకు అన్ని జాగ్రత్తలను తీసుకుంది శ్రీలత కోరాడ టీమ్.

సాయం చేసేవాళ్లు, ఆ సహాయాన్ని అందుకునేవారు.. ఇద్దరికీ బాధ్యత ఉండాలి. అందుకే శ్రీకాకుళం జిల్లాలో కొంతమందికి జీవనోపాధి కోసం ఆవులను ఇచ్చారు. తాము ఆ ఆవులను అమ్మబోమని, కేవలం వాటిద్వారా వచ్చే పాడిని మాత్రమే జీవనావసరాలకు ఉపయోగించుకుంటామని ముందుగానే వాళ్ల నుంచి హామీ తీసుకున్నారు. ఇక్కడ ఈ ఇద్దరి మధ్యా ఉండాల్సింది నమ్మకం. అది ఉంది కనుకే.. ఈ యజ్ఞంలో ఒక్కో అధ్యాయం.. దిగ్విజయంగా నడుస్తోంది. మరో సందర్భంలో ఓ బాధితురాలు ఫ్లోర్ మిల్లు కావాలని కోరింది. దీంతో ఆ మిల్లును తయారుచేసే కంపెనీతో నేరుగా మాట్లాడి.. వాళ్లకే ఆర్డర్ ఇచ్చి.. బాధితురాలు కోరుకున్న చోట దానిని ఏర్పాటుచేశారు. ఇక్కడ గమనించాల్సింది ఒక్కటే. ఎక్కడా అర్హులకు వీళ్లు నేరుగా డబ్బులు ఇవ్వరు. కేవలం వస్తురూపంలో మాత్రమే సహాయం చేస్తారు. అది కూడా వీళ్ల టీమ్ సభ్యులే స్వయంగా వెళ్లి ఆ సహాయాన్ని అందిస్తారు. అందుకే ఎక్కడా అవకతవకలకు చోటే లేదు.

మిణుగురు పురుగు రెక్కచాటు వెలుగుకు.. కాళరాత్రి అయినా వెన్నుచూపాల్సిందే. కాంతిరేఖ దారిచూపాల్సిందే. అందుకు అలుపెరుగని శ్రీలత ప్రయత్నమే నిదర్శనం. ఖమ్మం దగ్గర కల్లూరు ఫారెస్ట్ లో తోపుడు బండి నిర్వాహకుల ద్వారా.. ఆ ప్రాంతంలో విద్యుత్, మంచినీటి వసతి లేనివారికి పౌష్టికాహారంతోపాటు ఇతర సదుపాయాలను సమకూర్చారు. మంచినీటికోసం ఓ బృహత్తర యజ్ఞాన్నే కొనసాగించారు. కొన్ని గ్రామాలకు వ్యాక్సినేషన్ ఇవ్వడానికీ ప్లాన్ చేశారు.

అన్నం పరబ్రహ్మస్వరూపం. ఆకలితో ఉన్నవారికి పెడితే అది అమృతంతో సమానం. అందుకే నిజామాబాద్ లోని ఫుడ్ బ్యాంక్ సంస్థ ద్వారా కూలీలకు భోజనాలు, మంచినీటిని అందించారు. ఏజెన్సీల్లో మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. వారికి ట్రైనింగ్ ఇప్పించారు. దీంతో వాళ్ల జీవితాలే మారిపోయాయి. ఇప్పుడు వాళ్ల కాళ్లపై వాళ్లు నిలబడ్డారు. కుటుంబాలను పోషించుకుంటున్నారు. ప్రభుత్వాలు, పెద్ద మనుషుల సాయం ఆగిపోయిన దగ్గర వీళ్ల సహాయం మొదలవుతుంది. అది ఎంతోమంది పేదవారికి బతుకుబాట చూపుతోంది. ఆకలి తీరుస్తోంది. అండగా నిలుస్తోంది. దీనివల్లే కరోనా కష్టకాలంలో కూడా ఆక్సిజన్ కాన్సన్ ట్రేటర్ లు, మిగిలిన సదుపాయాలను కల్పించడానికి ప్రయత్నించారు. ఎంతోమంది బాధితులకు సాయం చేశారు.

ఆలోచన మంచిదైతే ఆచరణకు పంచభూతాలు సహకరిస్తాయి. ఇక్కడా అదే జరిగింది. ఐటీ మేనేజర్ గా చేస్తున్న శ్రీలత కోరాడ ఈ సంస్థలో ఫౌండర్ మెంబర్ గా ఉంటే.. ఆమె భర్త సాయిబాబా కోరాడ ఫైనాన్స్ వ్యవహారాలు చూస్తున్నారు. కొలంబస్ నుంచి స్వప్న, విష్ణు టీం మెంబర్స్ గా ఉన్నారు. అట్లాంటా నుంచి శ్రీకాంత్, సునీత, శ్రీవల్లి సభ్యులుగా ఉన్నారు. వీరితోపాటు అమెరికాలో కనిక, అవినాష్ కూడా సహాయ కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. భారత్ లో సాయి, వాసు, నిజామాబాద్ నుంచి విజయానంద్.. శ్రీకాకుళం, విశాఖపట్నం నుంచి వనజ, రత్నకుమారి ఈ టీమ్ లో సభ్యులుగా చేరారు. ఈ బృహత్తర యజ్ఞంలో భాగస్వాములయ్యారు.

జీవితం అంటే మనల్ని మనం తెలుసుకోవడం మాత్రమే కాదు.. మనల్ని మనం నిర్మించుకోవడం. ఓ ఇంజనీర్ కుమార్తెగా, ఓ ఐటీ ఆర్కిటెక్ట్ భార్యగా, ఐటీ మేనేజర్ గా శ్రీలత కోరాడకు ఈ విషయం బాగా తెలుసు. అందుకే తనని తాను తీర్చిదిద్దుకుంటూ, తన కుటుంబాన్ని చక్కదిద్దుకుంటూ, H2Oని విస్తరిస్తూ.. సక్సెస్ ఫుల్ గా కొనసాగుతోంది ఆమె లైఫ్ జర్నీ. శ్రీలత కోరాడ తన పయనంలో మరిన్ని విజయాలు సాధించాలని, అవి సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడాలని sirimalli.com మనస్ఫూర్తిగా కోరుకుంటోంది.

- ఏలే మహేష్ నేత
సీనియర్ జర్నలిస్ట్, కరస్పాండెంట్
V3 న్యూస్ ఛానల్ & విశ్వంభర దిన పత్రిక
సెల్ .9705646377

ఘనంగా గ్యార్మీ షరీఫ్ వేడుకలు

హాజరైన జహిర్దిన్ షా ఖాద్రి

విశ్వంభర, ఆమనగల్లు: అమనగల్లు పట్టణంలో ఆదివారం గ్యార్మీ వేడుకలను ముస్లిం మైనారిటీలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేడుకల లో భాగంగా మౌలాలి పహాడ్ దర్గా సమీపంలోని గౌసేపాక్ చిల్లా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ముస్లింల మత గురువు హజ్రత్ సయ్యద్ జహిర్దిన్ షా ఖాద్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణ ముస్లిం మైనారిటీ లతో కలిసి గ్యార్మీ షరీఫ్ జెండాతో ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గౌసేపాక్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు, దువా కార్యక్రమాలు నిర్వహించారు. మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్ ఆధ్వర్యంలో అతని నివాసంలో అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మదర్సా దారులు ఉలుం అన్వరే ముస్తఫా, ప్రిన్సిపల్ మౌలానా అబ్దుల్ కరిం, మజీద్ అధ్యక్షులు గౌస్ మైనోద్దిన్, మహమ్మద్ సిరాజ్, మహమ్మద్ హబీబ్, సయ్యద్ అఫీదీ, సయ్యద్ ఫర్దిన్, సయ్యద్ ఇర్ఫాన్, యం డి మహబూబ్, అహ్మద్, అక్బర్, పాల్గొన్నారు.

మహా సమ్మేళన సభకు తరలిన ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తలు

విశ్వంభర, ఆమనగల్లు: ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తలు ఆదివారం జరిగే మహా సమ్మేళన సభకు ఆమనగల్లు నుండి తరలివెళ్లారు. ఆమనగల్లు మండల కేంద్రంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మహా సమ్మేళన సభకి ధర్మసమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా కోకన్వీనర్ కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జీ వంకేశ్వరం రమేష్ ఆధ్వర్యంలో ఆమంగల్ డివిజన్ నుండి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. కార్యక్రమంలో బలరాం, శ్రీకాంత్, ప్రవీణ్ యాదగిరి, మహేష్, మాడుగుల మండలం నుండి హరికృష్ణ కడ్తాల్ మండలం నుండి హరిదేవ్, శ్రీశైలం రాములు ఉన్నారు.

జగదీశ్వర్, ముజీబ్‌లకు టీఎన్జీవోస్ నేత శుభాకాంక్షలు

విశ్వంభర, బషీర్ బాగ్: దీపావళి పండగ సందర్భంగా టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ ప్రెసిడెంట్ ఏం. జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం హుస్సేనీ ముజీబ్ లకు టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ అసోసియేట్ ప్రెసిడెంట్. టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ అధ్యక్షుడు కె.ఆర్ రాజ్ కుమార్ పుష్పగుచ్ఛాలు అందజేసి దీపావళి శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి, టీఎన్జీవోస్ యూనియన్ ఆదిలాబాద్ ప్రెసిడెంట్ అశోక్, టీఎన్జీవోస్ యూనియన్ సిటీ ప్రెసిడెంట్ శ శ్రీకాంత్, రూగేష్, ఫిరోజ్ అహ్మద్, సుదర్శన్, శ్రీకాంత్, రామకృష్ణారెడ్డి, అనిల్, ఇస్మాయిల్, కె. శ్రీనివాస్, కలీం, షాబుద్దీన్ పాల్గొన్నారు.

ఈశా 16వ గ్రామీణ వారోత్సవాలు

విశ్వంభర, ఆత్మకూరు(ఎం): యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి ఆదివారం ఈషా ఫౌండేషన్ కార్యకర్తలు రావడం జరిగింది. ఈ నెల 16, 17న భువనగిరి జూనియర్ కళాశాలలో జరిగే ఈశా 16 వ గ్రామీణ వారోత్సవాలకు పురుషులకు వాలీబాల్, స్త్రీలకు త్రో బాల్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. ఈ క్రీడలో పెద్దవాళ్ళు అందరూ పాల్గొని టీములుగా ఏర్పడి పోటీలు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశా ఫౌండేషన్ కార్యకర్తలు శశాంక్, కృష్ణవేణి, నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కాను గంటి శ్రీశైలం, వాలంటరీ అరుణ, శ్యామల, శ్రీలత, సరిత, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సహాయం

విశ్వంభర, ఆత్మకూరు(ఎం): యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పారుపల్లి గ్రామంలో ఆదివారం మరణించిన తంగేళ్ల యాదగిరి మరణానికి సంతాపం తెలియజేస్తూ పారుపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో కేహేచ్ఆర్ ఫౌండేషన్ అధినేత బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి రూ.5,000ల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు లగ్గాని రంగయ్య, తాజా మాజీ సర్పంచ్ లగ్గాని రమేష్, మాజీ వైస్ ఎంపీపీ బూడిద రాములు, బీఆర్ఎస్ నాయకులు కాంసాని రాంరెడ్డి, లగ్గాని లక్ష్మీనారాయణ, బిజ్జాల సోమరాజు, దుంపల కిషన్ రెడ్డి, చెవ్వ చంద్రయ్య, చెవ్వ వెంకటయ్య, గన్న శ్రీనివాస్ రెడ్డి, లగ్గాని నర్సయ్య, లగ్గాని మల్లేష్, మస్కపురం వెంకటయ్య, బుజ్జోజు వెంకటా చారి, బజ్జోజు మల్లా చారి, భువనగిరి వెంకటేష్, పారుపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గుడి పేరుతో ఏఐటీయూసీ ఘరానా మోసం

విశ్వంభర, భూపాలపల్లి: గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటీయూసీ గుడి పేరుతో కార్మికుల వేతనాల నుంచి 500 రూపాయలను పేషీట్ ద్వారా రికవరీ చేయించుకొని ఏఐటీయూసీ ఖాతాలో వేసుకోవడం జరిగిందని, దీనిని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం యూనియన్ తీవ్రంగా ఖండిస్తుంది అని తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గట్టయ్య తెలిపారు. చట్ట ప్రకారము కార్మికుల వద్దకు వచ్చి కార్మికులను మెప్పించి వారి అనుమతితో సభ్యత్వ రుసుమును చేసుకోవాలని ఉన్నప్పటికీ చట్ట విరుద్ధంగా కార్మికులకు తెలియకుండా కార్మికుల అనుమతి లేకుండా యాజమాన్యంతో కుమ్మక్కై గుడి పేరుతోనే 500 రూపాయలను ఏఐటీయూసీ సంఘం తీసుకొని ఘరానా మోసానికి పాల్పడింది అని అన్నారు. వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని 420 కేస్ ఏఐటీయూసీ నేతలపై నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వాస్తవానికి 18 35 అనే కోడ్ దేవాలయానికి సంబంధించిన లావాదేవీలను సూచిస్తుంది. 18 75 కోడ్ మాత్రమే యూనియన్లకు సంబంధించిన సభ్యత్వ రుసుమును వసూలు చేసుకోవడానికి చట్టం అవకాశం కల్పించింది. నేరుగా కార్మికుల వద్ద చందా అడిగే దమ్ము లేక ఏఐటీయూసీ నాయకులు దొడ్డిదారిన టెంపుల్ పేరుతో పైసలు వసూలు చేయడానికి సింగరేణి కార్మిక వర్గమంతా ఏఐటీయూసీ నాయకులను నిలదీయాలని టీఎస్ యూఎస్ కార్మిక సంఘం పిలుపునిచ్చింది. దొడ్డి దారిన కార్మికుల వేతనాల నుండి రికవరీ చేయించుకున్న 500 రూపాయలను వెంటనే కార్మికుల ఖాతాలోకి జమ చేయాలని ఏఐటీయూసీ సంఘాన్ని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పార్టీకి సేవాదళ్ వెన్నుముక

అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

విశ్వంభర, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : సేవాదళ్ జిల్లా స్థాయి సమావేశం శనివారం సాయంత్రం ఏడు గంటలకు దమ్మపేట లోని వినాయక ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్

పార్టీ యొక్క విధి విధానాలు సేవాదళ్ మరింత ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలకు అందేలా కార్యాచరణ రూపొందిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి సేవాదళ్ వారధిగా నిలవాలన్నారు. 1978లో ఏర్పాటైన సేవాదళ్ సంస్థ కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా పనిచేస్తుందని ఈ సంస్థ యువతలో సేవా భావం పెంపొందేలా పనిచేస్తుందన్నారు అనేక సామాజిక కార్యకలాపాలు నిర్వహించటం విద్య ఆరోగ్యం సామాన్య ప్రజల ప్రాథమిక అవసరాలు తీర్చడానికి సేవాదళ్ పాత్ర చాలా కీలకమైంది అన్నారు. నవంబర్ 20వ తారీకు గాంధీభవన్లో జరిగే శతాబ్ద దినోత్సవాన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి భారీగా వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ స్టేట్ సెక్రటరీ కోదుమూరి దయాకర్ రావు, జిల్లా అధ్యక్షులు కేశ బోయిన నరసింహారావు, నియోజకవర్గ అధ్యక్షులు బండారు మహేష్, జిల్లా జనరల్ సెక్రెటరీ కోదుమూరి కోటేశ్వరరావు, సేవాదళ్ నియోజకవర్గం, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యంతో

గర్భంలో శిశువు మృతి

విశ్వంభర, భూపాలపల్లి : పురిటి నొప్పులతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చిన గర్భిణీకి ప్రసవం చేయాల్సిన వైద్యాధికారి, ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో శిశువు గర్భంలోనే మృతి చెందిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగింది. కాటారం మండలం చిదినేపల్లికి చెందిన కొండు హరిత పురిటి నొప్పులతో అక్టోబర్ 28న కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళింది. పరీక్షించిన వైద్యురాలు నొప్పులు రావడానికి ఇంజక్షన్ చేసింది. అక్టోబర్ 29 సాయంత్రం నొప్పులు ఎక్కువ కావడంతో తనకు ఆపరేషన్ చేయాలని బాధిత మహిళ వైద్యురాలని కోరింది. అయితే ఆ వైద్యురాలు సాధారణ ప్రసవం చేస్తానని తెలిపింది. ఉమ్మనీరు మొత్తం బయటికి వచ్చిందని బాధ్యత మహిళా తెలిపినా కూడా ఆమె స్పందించలేదు. దీంతో సదరు గర్భిణీ తనను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి పంపాలని కోరింది. కడుపులో శిశువు కదలికలు ఆగిపోవడంతో హార్ట్ బీట్ ఎలా ఉందని వైద్యురాలని అడగగా బానే ఉందని తెలిపి జిల్లా ఆసుపత్రికి పంపించారు. జిల్లా ఆస్పత్రికి వచ్చాక వైద్యులు శస్త్ర చికిత్స చేసి శిశు మృతి చెందినట్లు తెలిపారు. కాటారం పీ హెచ్ సీ వైద్యురాలి నిర్లక్ష్యంతోనే తన శిశువు మృతి చెందిందని బాధిత మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులను, ఆసుపత్రి సిబ్బందిని తొలగించి వారికి శిక్ష పడేలా చూడాలని బాధిత మహిళ కోరింది.

బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలి

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించి శిశువు మరణానికి కారణమైన బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని మంథని మాజీ

ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బాధిత మహిళను కలిసి పరామర్శించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా వైద్యాధికారికి ఫోన్ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాటారం మండలం లోని దంతాలపల్లి గ్రామానికి చెందిన హరిత గత సోమవారం కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీ కోసం అడ్మిట్ అవ్వగా డాక్టర్ మౌనిక సాధారణ డెలివరీ అవుతుందని చెప్పి మూడు రోజులు హాస్పిటల్ లో ఉంచి సరైన వైద్యం అందించక పోవడంతో కడుపులో శిశువు చనిపోవడం జరిగిందని అన్నారు. వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మరణించిందని, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రు లో సరైన వైద్యం అందించడం లేదని ఆరోపించారు. సమస్యలపై స్పందించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని, ఈ విషయంపై కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే స్పందించి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

నార్కెట్‌పల్లి మండలం లో విశిష్ట శివాలయం

విశ్వంభర, నార్కట్పల్లి: శివాలయాలలో కెల్లా అత్యంత ప్రత్యేకమైనది, అత్యంత విశిష్టమైనది బ్రహ్మసూత్ర శివలింగం, ఎంతో అదృష్టం ఉంటే గాని బ్రహ్మసూత్ర శివలింగం దర్శనం కలగద ని, ఒకవేళ మన అదృష్టం పండి బ్రహ్మసూత్ర శివలింగ దర్శనం కలిగితే ఆ శివాలయం లో అభిషేకం చేసిన, అర్చనలు చేసిన, దానధర్మాలు చేసినా దాదాపు వెయ్యి రెట్ల పుణ్యఫలితమని ప్రముఖ ప్రవచన కారులు చాగంటి తెలిపారు. శైవ భక్తులందరికీ విధితమే, అంతటి మహిమాన్విత శివాలయం నల్లగొండ జిల్లా నార్కట్పల్లి పట్టణానికి సుమారు 12 కిలోమీటర్ల దూరంలో గల అక్కినపల్లి గ్రామంలో కలదు. శ్రీశైలంలోని



ఇష్టకామేశ్వరి దేవాలయాన్నిపోలి ఉండే ఈ దేవాలయం దాదాపు వెయ్యి సంవత్సరాల క్రితం నిర్మించొచ్చని తెలంగాణ ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ వారు దేవాలయ ప్రహరీ నిర్మాణ సమయంలో బయటపడ్డ విగ్రహాలను పరిశీలించి తెలియజేశారు. దేవాలయ నిర్మాణం ఎవరు చేశారు. ప్రతిష్టాపన ఎవరు కావించారు. అనే విషయంలో సరైన సమాచారం లేకపోయినప్పటికీ ఇంతటి విశిష్టమైన దేవాలయం ఈ మండలంలో ఉండడం గ్రామస్తులు, మండల ప్రజలు, భక్తులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దేవాలయ వంశపారంపర్య అర్చకులు భగవాన్ శర్మ మాట్లాడుతూ మా తాతల కాలం నుండి పూజలు నిర్వహిస్తున్నామని, ఈ దేవాలయానికి వచ్చి దర్శనం చేసుకుని అభిషేకాలు చేసిన ప్రతి భక్తుడు కోరిక స్వామివారి తీరుస్తున్నారని పూజారి తెలియజేశారు. ఇంతటి విశిష్టత గల దేవాలయం కార్తిక మాసంలో ఒక్కసారైనా దర్శించుకోవాలని పూజారి కోరారు.

విద్యుత్‌ను ఆదా చేస్తే విద్యుత్‌ను ఉత్పత్తి చేసినట్లే

- ఎస్ ఈ చంగారి మాధవ రెడ్డి

విశ్వంభర, ఎల్బీనగర్: విద్యుత్ ను ఆదా చేస్తే విద్యుత్ ను ఉత్పత్తి చేసినట్లే అని సరూర్ నగర్ సర్కిల్ ఎస్ ఈ చంగారి మాధవ రెడ్డి అన్నారు. ఆదివారం విద్యుత్ వినియోగ దారుల దినోత్సన్ని హయత్ నగర్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగ దారుల సమస్యలను అడిగి తెలుసుకొని వెంటనే పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. శారద నగర్ కాలనీ లో 2 అంతర్గత పొల్స్ ఏర్పాటు చేయాలని, పెరిగిన చెట్ల కొమ్మలు కొట్టి వేయాలని, పిర్యాదు అందడం తో 24 గంటల్లో సమస్య పరిష్కరించాలని ఏ ఈ నాగరాజు ను ఆదేశించారు. టీ జీ ఎస్ పీ డీ సీ ఎల్ అప్ ను ప్రతి ఒక్కరూ డౌన్ లోడ్ చేసుకొని నెల నెలా బిల్లు లు చెల్లింపు ల తో పాటు ఏవైనా సమస్యలు ఉన్న ఆ యాప్ లో పిర్యాదు చేయవచ్చు అని, 24 గంటలు తమ సిబ్బంది అందుబాటు లో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తారు అని తెలిపారు. విద్యుత్ తీగలు ప్రమాదవశాత్తు తెగి పడితే దగ్గర్లో ఉన్న విద్యుత్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. నాణ్యత గల పరికరాలను కొని విద్యుత్ని ఆదా చేయండి. నాణ్యత గల ఐఎస్ఐ కెపాసిటర్లను అమర్చుకోవాలి. ప్రతి విద్యుత్ యూనిట్ వ్యర్థం మన ప్రగతికి ఒక మెట్టు వెనకంజ అని అన్నారు. విద్యుత్

వెలుగు జాతికి మెరుగు. గ్రామీణ విద్యుదీకరణ జాతి ప్రగతికి నాంది. విద్యుత్ ను పొదుపు గా వాడండి. సకాలం లో బిల్లులు చెల్లించి మెరుగైన సేవలు పొందండి. విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరం అని అన్నారు. మొత్తం వ్రాత పూర్వకంగా 6 పిర్యాదులు, మౌఖికంగా మరో 4 వచ్చాయి అని తెలిపారు. నవంబర్ 3 న కాకుండా ఎప్పటి సమస్య ను అప్పుడు పరిస్కరిస్తామని తెలిపారు. 1912 సేవలు కూడా సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు. ఎస్ఈ, డిఈ స్థాయి లో పరిష్కారం కానీ సమస్యలు ఉంటే కన్స్యూమర్ గెవెన్స్స్ సెల్ కి, 040 23431228 లో ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ రాజ రాం రెడ్డి, ఎస్ ఏ ఓ రమణ రెడ్డి, ఏ డీ ఈ విజయ భాస్కర్, ఏ ఈ లు శ్రీనివాస చారి, నాగరజు, శంకర్, ఏం డి పాషా కాద్రి, వినియోగదారులు పాల్గొన్నారు.

కాళేశ్వరంలో భక్తుల రద్దీ

విశ్వంభర, భూపాలపల్లి: భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం భక్తులతో కిటకిటలాడింది. కార్తీక మాసం అందులో ఆదివారం సెలవు రావడంతో తెలంగాణ, మహారాష్ట్ర, చత్తీస్గడ్ ల నుంచి వచ్చిన భక్తులు గోదావరిలో స్నానమాచరించి కాళేశ్వరం ముక్తేశ్వర స్వాములకు అభిషేకం చేసుకున్నారు. అనంతరం ఆలయంలోని ఉసిరి చెట్టు వద్ద దీపాలు వెలిగించి పూజలు జరిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఆలయ అధికారులు తెలిపారు.

మూసి సుందరీకరణపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

*** ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**

విశ్వంభర, ఎల్బీనగర్: మూసి సుందరీ కరణ పై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. ఆదివారం చైతన్య పూరి డివిజన్ పరిధిలోని ద్వారాకపురం కాలనీ నందు మూసి పరివాహక ప్రాంత హైడ్రా బాధితులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మూసి ప్రక్షాళనకు మేము వ్యతిరేకం కాదని, బుల్డోజర్లతో పేద ప్రజలకు అన్యాయం చేస్తామంటే బుల్డోజర్లకు అడ్డుగా మేము నిలబడుతాం అని అన్నారు. రేవంత్ సర్కార్ తమ ఇండ్లను ఎప్పుడు కూలుస్తదో అని కంటి మీద కునుకులేకుండా, తిండి మానేసి బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న పేదల వద్దకు వెళ్లి అధైర్య పడొద్దు మేము మీకు అండగా ఉన్నామంటూ ధైర్యం చెప్పారు. అధికారులు ఎలాంటి మార్కింగులు వేసిన, మీకు ఎలాంటి నష్టం జరగనివ్వనని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఒక ప్రణాళికబద్ధంగా చేయాల్సింది పోయి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని ఇది సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్, సొంటి చంద్రశేఖర్ రెడ్డి, త్రివేది, లక్ష్మి నారాయణ, మెహన్ రాజ్, అజయ్, రమణారెడ్డి, అనంత్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుతున్న స్ఫూర్తి ఫౌండేషన్ శ్రీవ్యాల్

విశ్వంభర, నాంపల్లి : కేతపల్లి గ్రామానికి చెందిన పల్లేటి మహేష్,యాదమ్మ దంపతులు అనారోగ్య కారణాల వల్ల మరణించారు. వారి ముగ్గురు పిల్లల చదువుల, జీవన దీన పరిస్థితిని ప్రభుత్వ ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త గురిజ మహేష్ స్ఫూర్తి ఫౌండేషన్ (హైదరాబాద్) స్థాపకులు శ్రీవ్యాల్ కి తెలియజేసారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న పూజ, పదవ తరగతి చదువుతున్న పవన్, ఏడవ తరగతి చదువుతున్న జయంత్ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చదువులు కొనసాగించడానికి, వారికి నిత్యవసర సరుకుల కోసం ప్రతి నెల 10,000 Rs చొప్పున 7 నెలల వరకు 70,000 Rs సహాయం అందిస్తామని స్ఫూర్తి ఫౌండేషన్ స్థాపకులు శ్రీవ్యాల్ హామీ ఇచ్చారు. ఈ నెల సహాయం 10,000 Rs ప్రభుత్వ ఉపాధ్యాయులు,సామాజిక కార్యకర్త గురిజ మహేష్ పిల్లల బంధువులు దామెర దేవేందర్,సందె తిరుమలయ్య ఆధ్వర్యంలో పిల్లలకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్త గురిజ మహేష్ తల్లిదండ్రులు లేని, నిరాదరణకు గురైన పిల్లలు, నిరాదరణకు గురైన వృద్ధులు, దివ్యాంగులు ఎవరైనా ఉంటే తమ ఫోన్ నెంబర్ 9182498463 కు సమాచారం అందివ్వాలని, అటువంటి వారికి వీలైన సహాయం అందజేస్తామని తెలిపారు.

మృతుడి కుటుంబానికి మిత్రుల ఆర్థిక సాయం

విశ్వంభర, చండూర్ : పుల్లెంల గ్రామంలో ఇటీవల అనారోగ్య సమస్యతో అకాల మరణం చెందిన చిరకాల స్నేహితుడు వట్టికోటి సైదులు కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చి స్నేహం అన్న మాటకు సరైన నిర్వచనాన్ని అందించారు సాటి మిత్రులు. పుల్లెంల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1998 99, పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించి రూపాయలు 60,000/ నగదును సేకరించి ఆదివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటిలేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే ఆప్త మిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమని భౌతికంగా మా మధ్య లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆధారాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మిత్రుడు వట్టికోటి సైదులు కుటుంబానికి ఎల్లవేళలా తమవంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలకూరి రమేష్, పాలకూరి శ్రీనివాస్ ,బొబ్బల శేఖర్ రెడ్డి,బొడ్డు సైదులు,భూతరాజు చెన్నకేశవులు పాల్గొన్నారు.

సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశ్వంభర, షాద్ నగర్: ఫరూక్ నగర్ మండలం చిలుకమర్రి లోని రాఘవేంద్ర కాటన్ కార్పొరేషన్ లో సీసీఐ వారి పత్తి కొనుగోలు కేంద్రం సోమవారం ఉదయం 9.30 గంటలకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ప్రారంభిస్తారని సకాలంలో అందరు రావాలని వ్యవసాయ మార్కెట్ కమీటి ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎన్. శ్రీనివాస్ తెలిపారు.

నూతన ప్రజాస్వామిక విప్లవ సాధనకై పోరాడదాం

*** అదే అమరులకు నిజమైన నివాళి**

విశ్వంభర, మహబూబాబాద్: నూతన ప్రజాస్వామిక విప్లవ సాధనకై పోరాటమే అమరవీరులకు నిజమైననివాళి అని సీపీఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హాలావత్ లింగన్న, జిల్లా నాయకులు గుజ్జు దేవేందర్ లు అన్నారు. అమర వీరుల సంస్మరణ సభ ల వారోత్సవాల్లో మహబూబాబాద్ మండలం బోడగుట్ట తండా లో కామ్రేడ్ కేవుల, రంగసాయి పేట గ్రామం లో కామ్రేడ్ సురేషన్న స్మారక స్థూపాల వద్ద జెండాలు ఆవిష్కరించిన అనంతరం వారు పాల్గొని మాట్లాడరు. భూమికోసం, భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం దీర్ఘ కాలిక ప్రజాయుద్ధ పంథాలో పనిచేస్తూ ప్రజా సమస్యలపై అనేక పోరాటాలను నిర్వహిస్తుందని అన్నారు. ఈక్రమంలో ఎంతోమంది నాయకులు, కార్యకర్తలు తమ విలువైన ప్రాణాలను అర్పించారని అన్నారు. దేశంలో రోజురోజుకు పేదరికం పెరిగిపోతుందని కూడు, గూడు, గుడ్డ కోసం ప్రజలు ఆందోళన చేయాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. ఫాసిస్టు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ముందుగా కామ్రేడ్ కెవుల స్మారక స్తూపం వద్ద పార్టీ సీనియర్ సభ్యులు భగవాన్ కామ్రేడ్ సురేషన్నా స్మారక స్థూపం వద్ద పార్టీ సీనియర్ నాయకులు గూడూరు లక్ష్మయ్య పార్టీ జెండాలను ఆవిష్కరించారు. పార్టీ గ్రామా కార్యదర్శులు కామ్రేడ్ కాడబోయిన శ్రీశైలం పులిగిల్ల బాలమల్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా, డివిజన్ నాయకులు సామ పాపయ్య, బట్టు చైతన్య, నునావత్ రవి, రాసాల లింగయ్య, జక్కుల శ్రీను, కాడబోయిన లింగయ్య, మహీమూద్, గుండెబోయిన లింగమల్లు, మల్లేష్, హనుమ, బ్రహ్మం, రమేష్, వినోద్, వెంకన్న, కొమురెల్లి సోమిరెడ్డి, బిక్షం, కోటేష్ పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక మాస పూజలు

విశ్వంభర, భూపాలపల్లి: భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రం కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాస పూజలు ఘనంగా జరుగుతున్నాయి. నవంబర్ 2 నుంచి డిసెంబర్ ఒకటో తారీకు వరకు కార్తీకమాసం సందర్భంగా ప్రతిరోజు సాయంకాలం ఆరు గంటలకు ఆలయంలో ఆకాశ దీపారాధన, భక్తులచే సామూహిక దీపారాధన కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ ఈఓ మారుతి తెలిపారు. కార్తీక సోమవారములు, కార్తీక పౌర్ణమి రోజున ఆలయంలో భక్తులచే సామూహిక సహస్ర దీపాలంకరణ జరుపబడునని, ఆ రోజులలో గోదావరి సదిహారతి కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. వైకుంఠ చతుర్దశి రోజున రాత్రి 11 గంటలకు కాళేశ్వర ముక్తేశ్వర స్వామివార్లకు క్షీరాభిషేకం అనంతరం లింగోద్భవ పూజ జరుపబడునని, అలాగే కార్తీక పౌర్ణమి రోజున సాయంకాలం సామూహిక సత్యనారాయణ వ్రతాలు జరుగుతాయని ఆలయ అధికారులు తెలిపారు. ఇట్టి కార్తీకమాస విశేష పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి అభిషేకం చేసుకొని వారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు.

స్వాములకు అన్నప్రసాద వితరణ

విశ్వంభర, త్రిపురారం: కార్తీక మాసం సందర్భంగా నల్గొండ జిల్లా త్రిపురారం గ్రామంలో శ్రీ సాయిబాబా ఆశ్రమంలో రెండవ రోజు స్వాములకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్తిక మాసం ప్రారంభం కావడంతో గతంలో నిర్వహించిన విధంగా ఈ సంవత్సరం కూడా త్రిపురారం మండల పరిసర ప్రాంత స్వాములకు శ్రీ సాయిబాబా ఆశ్రమం నందు అన్న ప్రసాద వితరణ దాతల సహకారంతో చేపట్టడం జరుగుతున్నదని నిర్వాహకులు స్థానిక మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కార్తీక మాసంసందర్భంగా దాతల సహకారంతో స్వాములకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని శనివారం మొదలుకొని నెలరోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈసందర్భంగా అయ్యప్ప , ఆంజనేయ, భవాని, శివ, మాలధారణ స్వాములకు ఈ నెల 2 నుండి వచ్చే నెల 2 వరకు దాతల సహకారంతో నిర్వహించనున్నట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి దాతలు ముందుకువచ్చి సహకారం అందించాలని, దాతలు ఆశ్రమ నిర్వాహకులను ప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం గ్రామ మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, అనుముల సుధాకర్ రెడ్డి, ఎల్లయ్య స్వామి, చెంచల రాంబాబు, పాండు గురు స్వామీ, శివ స్వాములు, అయ్యప్ప స్వాములు, ఆంజనేయ స్వాములు పాల్గొన్నారు.

వైశ్య ప్రొఫెషనల్ అసోసియేషన్ వన భోజన మహోత్సవం

విశ్వంభర, హైద్రాబాద్ : వైశ్య ప్రొఫెషనల్ అసోసియేషన్ కార్తీక మాస వన భోజన మహోత్సవం ఆదివారం రోజున కవ్వగూడ , అమ్మపల్లి రోడ్ , శంషాబాద్ లోని సీల్ వెల్ కార్పొరేషన్ సిఎండి బండారు సుబ్బారావు వ్యవసాయ క్షేతం లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా సీల్ వెల్ కార్పొరేషన్ సిఎండి బండారు సుబ్బారావు, గౌరవ అతిధి చార్టెడ్ అకౌంటెంట్ కే అమృత్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి శ్రీశ్రీ శ్రీ జగద్గురు విద్యాశంకర భారతి మహా స్వామి విచ్చేసి అందరికి శుభాశీస్సులు అందజేశారు. ఉసిరి చెట్టు క్రింద పూజలు , పుష్పగిరి మహా పీఠాధిపతుల వారి అనుగ్రహ భాషణం , ఆశీర్వచనం , రుచికరమైన అరిటాకు భిజానం తో పాటు సంగీతం, ఆటలు ,పాటలతో చిన్న పిల్లలు, మహిళలు అందరు సంతోషంగా గడిపారు. ఈ ఆత్మీయ కలయికలో ప్రెసిడెంట్ దేసు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ వన మహోత్సవంలో పలువురికి సత్కారాలు చేసారు. ఎం . రవి గుప్త , బచ్చు శ్రీనివాస్ , ఎల్ ప్రణీత్ కుమార్ , రామారావు, మల్లిఖార్జున రావు , శ్రీనివాసా రావు , వెంకటేష్ గుప్త , కుమార్, మల్లిఖార్జున , రామలింగేశ్వర , రాఘవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎం సహాయనిధి

విశ్వంభర, ఆమనగల్లు: ఆరోగ్యశ్రీ లో లేని వైద్య సేవల ఖర్చులు భరించలేని పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిదని కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ అన్నారు. ఆదివారం అమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ లో అనారోగ్యంతో భాద పడుతున్న గ్రామానికి చెందిన వాడిత్యవత్ పట్టి కు మంజూరైన 15,000 రూపాయలు, వాడిత్యవత్ దేవియాకి మంజూరైన 15,000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేష్, కౌశిక్, సంతోష్, రమేష్, విజయ్, పీర్యా, పాండు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల మెస్ చార్జీలను పెంచిన సందర్భంగా గజ్వేల్ లోని బాలికల ఎడ్యుకేషన్ హబ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి విద్యార్థులు పాలాభిషేకం చేసి ప్లేకార్డులతో వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు.
- విశ్వంభర, గజ్వేల్

దేశ వ్యాప్త కుల గణన, చట్ట సభల్లో

బీసీల వాటా కోసం పోరాటం చేస్తాం

- బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు సంజయ్ కుమార్

విశ్వంభర, భూపాలపల్లి: బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యం లో కేంద్రంపై అలుపెరుగని పోరాటం చేస్తామని నల్ల చట్టాలతో బీసీలను మోసం చేస్తున్న మోడీ సర్కార్ మెడలు వంచుతమని బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. అయిదు శాతం కూడా లేని బీసీలకు పది శాతం రిజర్వేషన్ కోసం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు తెచ్చి బీసీల ఉద్యోగాల నియామకాల్లో మోసం చేస్తున్నరని ఆ నల్ల చట్టాన్ని రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని అన్నారు. బీసీ ప్రధాన మంత్రి నని చెప్పుకొనే నరేంద్ర మోడీ బీసీలపై కక్ష సాధింపు చర్యలకు ఎందుకు పాల్పడుతున్నాడని ప్రశ్నించారు. కుల గణన చేయాలని, చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని దేశ వ్యాప్తంగా బీసీలు పోరాటం చేస్తుంటే ఆ పోరాటాలను ఏమాత్రం పట్టించుకోకుండా రాజ్యాంగ వ్యతిరేకంగా రిజర్వేషన్, అగ్రవర్ణాలకు అధికారం కట్టబెట్టే కుట్రలో భాగంగా సామాజిక న్యాయం లేని మహిళ బిల్లును, పేద వర్గాలపై కక్ష సాధించే పౌరసత్వ బిల్లు, పేదలను విద్యకు దూరం చేసే నూతన విద్య విధానాలు లాంటి చట్టాలను మాత్రం తెచ్చి బలహీన వర్గాలను ఇంకా పేదరికంలో బానిసత్వంలో ఉంచాలనే ఎజెండాను సాగిస్తున్నారని అన్నారు. దేశ వ్యాప్త కుల గణన, చట్ట సభల్లో బీసీల వాటా, అన్ని రంగాల్లో జనాభా ప్రాతిపదికన బీసీలకు అవకాశాలు కల్పించెందుకు పోరాటం చేస్తామని అన్నారు. బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ గా క్యాతం మహేందర్ ఎన్నికయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భూపాలపల్లి ప్రెస్ క్లబ్ లో బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా కార్యవర్గాన్ని జాతీయ అధ్యక్షుడు జక్కాని సంజయ్ కుమార్ నియమించారు. జిల్లా కన్వీనర్ గా మహేందర్, కో కన్వీనర్ లుగా సామల హరీష్, చెన్నావేన అనిల్ కుమార్, బండి రాజులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నాయకులు అన్ని మండలాలు, గ్రామాలలో కమిటీలను నియమించడం కోసం పనిచేయాలని గ్రామ గ్రామాన బీసీ ఉద్యమాన్ని నిర్మాణం చేయాలని జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇప్పకాయల సాగర్, అశోక్, శంకర్, వినయ్, మొర్రి తిరుపతి, తుమ్మలపల్లి నవీన్, సాంబారి నాగరాజు, వైనాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉసిరి తోటలో 108 జంటలతో వన సమారాధన

*** హాజరైన ఎమ్మెల్యే డా. భూక్యా మురళి నాయక్ దంపతులు**

విశ్వంభర, మహబూబాబాద్: ఉసిరి తోటలో 108 జంటలతో వన సమారాధన, శ్రీ రమాసత్యనారాయణ స్వామి వారి కార్తిక మాస సామూహిక వ్రతముల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్యా మురళీ నాయక్ దంపతులు హాజరయ్యారు. కార్తీక మాసం ఎంతో పవిత్రమైనదని ఎమ్మెల్యే మురళీ నాయక్ అన్నారు. ఆదివారం కేసముద్రం మండలం బిచ్చా నాయక్ తండా గ్రామ పరిధి లోని ఉసిరి తోట లో మహబూబాబాద్ కు చెందిన శ్రీ మహా లక్ష్మి గణపతి సేవా ట్రస్ట్ కు సంబంధించిన 108 జంటలు కార్తిక మాస పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ ఉసిరి తోటలో సామూహిక వ్రతాల ప్రధానంగా కార్తిక మాసంలో జరిగే ప్రత్యేక పూజలలో ఒక భాగంగా ఉంటాయని, హిందూ సంప్రదాయంలో ఉసిరి చెట్టుకు పవిత్రత, ఆయురారోగ్యం కలిగించే శక్తిగా భావిస్తారని అన్నారు. కార్తిక మాసంలో ఉసిరి చెట్టు చుట్టూ సామూహికంగా ప్రదక్షిణలు చేయడం, వ్రతాలు చేయడం ఒక సంప్రదాయంగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, వీరితోపాటు శ్రీ మహా లక్ష్మి గణపతి సేవా ట్రస్ట్ వారు, భక్తులు పాల్గొన్నారు.

కొత్త ఓటు హక్కును నమోదు చేసుకోండి

- మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

విశ్వంభర, మహేశ్వరం: వచ్చే స్థానిక ఎన్నికల్లో 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. నవంబర్ 28 వరకు కొత్త ఓటు నమోదు, సవరణలు, అభ్యంతరాలకు ఎలక్షన్ కమిషన్ అవకాశం ఇచ్చిందని కే ఎల్ ఆర్ అన్నారు. ఈనెల 9, 10 తేదీలలో బీ ఎల్ ఓ లు మీ ప్రాంతాల్లో అందుబాటులో ఉండి ఈ ప్రక్రియను పూర్తి చేస్తారని చెప్పారు. తుది జాబితాను 6 జనవరి 2025లో ప్రకటిస్తారని లక్ష్మారెడ్డి తెలిపారు. కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమం తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలోనూ, తమ కార్యాలయ సిబ్బంది చేస్తున్నారని ఎవరైనా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు, ఆధార్, ఫోటో, కరెంటు బిల్లుతో వస్తే సరిపోతుందన్నారు. ఓటర్ గా నమోదు చేసుకునేందుకు యువత ఆసక్తి చూపాలని ప్రజాస్వామ్యంలో ఓటే కీలకం అన్నారు కేఎల్ఆర్. కుల గణనతో బీసీలకు రాజకీయ అవకాశాలు పెరుగుతాయని కాబట్టి ప్రతీ ఒక్కరూ అధికార యంత్రాంగానికి సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో

వైద్య శిబిరం

విశ్వంభర, పెద్ద శంకరంపేట: శ్రీ భగవాన్ సత్య సాయి సేవా సంస్థ సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం పెద్ద శంకరంపేట లోని మాణిక్ ప్రభు మందిరంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం తోపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుండి భగవాన్ సత్యసాయి భజన కార్యక్రమాలు, మాతృ పూజ కార్యక్రమం, నగర సంకీర్తన, భవాని మందిరంలో సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పట్టణ పురవీధుల గుండా పల్లకి సేవ నిర్వహిస్తూ నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట సత్యసాయి సేవా సంస్థ బాధ్యులు మారుతి పాటిల్, కుమ్మరి మల్లేశం, రామచందర్, సాయి, ఆయా గ్రామాల నుండి అత్యధిక సంఖ్యలో సత్యసాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మూడు రోజుల్లో

దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు

*** 8 తులాల బంగారం 20 తులాల వెండి స్వాధీనం**
- అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి

విశ్వంభర, పెద్ద శంకరంపేట: మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటలోని వెంకటేశ్వర కాలనీలో పోలీస్ కానిస్టేబుల్ ఇంట్లో జరిగిన దొంగతనం కేసును పెద్ద శంకరంపేట పోలీసులు మూడు రోజుల్లోనే ఛేదించారు. దొంగిలించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి ఆదివారం తెలిపారు. పెద్ద శంకరంపేట లోని వెంకటేశ్వర కాలనీలో అల్లాదుర్గం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సీమన్ ఇంటికి తాళం వేసి వెళ్లడంతో గుర్తుతెలియని వ్యక్తులు 8 తులాల బంగారం 20 తులాల వెండి కొంత నగదును దొంగలించారు. పెద్ద శంకరంపేట పోలీసులు ఈ కేసును వెంటనే చేదించి జగిత్యాల జిల్లా మెట్పల్లి కి చెందిన వెల్లపు కాశీరాం, మెట్పల్లికి చెందిన వేళ్ళపు నిర్మల, కామారెడ్డి జిల్లా గ్రంధానికి చెందిన వడ్డే శ్రీకాంత్ లు దొంగిలించడంతో వారి వద్ద నుండి 8 తులాల బంగారం, 20 తులాల వెండి స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. నిందితులను అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు వివరించారు. పెద్ద శంకరంపేట పోలీసులు మూడు రోజుల్లోనే దొంగతనానికి సంబంధించిన కేసును చేదించడం తోపాటు దొంగిలించిన వస్తువులను స్వాధీనం చేసుకోవడం పట్ల వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పేట ఎస్సై శంకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ జర్నలిస్ట్ జాతీయ పురస్కారం అందుకున్న చొల్లేటి

విశ్వంభర, ఆత్మకూరు(ఎం): హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన భవన్లో జరిగిన ఆరిగపూడి పూర్ణచంద్రరావు ఫౌండేషన్ హైదరాబాద్ వారి లయన్ ఏ కృష్ణకుమారి స్మారక ఉత్తమ జర్నలిస్ట్ జాతీయ పురస్కారాన్ని మోత్కూర్ మండల ఈనాడు సీనియర్ జర్నలిస్ట్ చొల్లేటి సోమ నర్సింహ్మ చారి అందుకున్నారు. ఈ సందర్భంగా బంధుమిత్రులు, తోటీ జర్నలిస్టు మిత్రులు చొల్లేటి సోమ నర్సింహ్మ చారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

విశ్వంభర, ఆత్మకూరు(ఎం): యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రానికి చెందిన బావండ్లపల్లి రాజు ఇటివల మృతిచెందారు. మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యేల్లంల సంజీవరెడ్డి 50 కిలోల బియ్యాన్ని మోటకొండూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, జిల్లా జాయింట్ సెక్రటరీ భస్కరుణి రఘునాథ రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు అనంతుల నవీన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందజేసి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్నిస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం, ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్, వార్డు సభ్యులు కొల్లూరి మహేందర్, మొగిలిపాక ఎల్లయ్య, బొట్ల నాగులు, నల్ల మల్లేశ్, కాంగ్రేస్ పార్టీ నాయకులు పల్లె శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు బుగ్గ శ్రీనివాస్, రేగు రమేష్, భూమాండ్ల బంగారి పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనాన్ని

విజయవంతం చేయండి

విశ్వంభర, షాద్ నగర్: తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమం కోసం, ఉద్యమ కారుల ఐక్యత కోసం ఈ నెల 5 న మంగళ వారం ఉదయం 11 గంటలకు షాద్ నగర్ రెడ్డి సేవా భవన్ కమ్యూనిటీ హాలు నందు ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం చైర్మన్ పంది వెంకట్ రాంరెడ్డి తెలిపారు. ఈ సమ్మేళనాన్ని ఉద్యమ కారులు విజయ వంతం చేయాలని వెంకట్ రాంరెడ్డి కోరారు. షాద్ నగర్ డివిజన్ లో ఉన్న ఆరు మండలాల ఉద్యమ కారులు పార్టీలకతీతంగా హాజరు కావాలని, ఎలాంటి భేషజాలకు పోకుండా అందరం ఆత్మీయంగా కలుసుకొని మన బాగోగులు, మంచి, చెడులు మాట్లాడుకొని భవిష్త్ కార్యాచరణ రూపొందించుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారులకు ఇచ్చిన హామీల కొరకు అందరం ఐక్యంగా ఉండాలని కోరారు.

పోమాల్ పల్లిలో కార్తీక మాస పూజలు

విశ్వంభర, కేశంపేట్: కేశంపేట్ మండల్ పోమాల్ పల్లి గ్రామంలో పరమపవిత్రమైన కార్తీక మాసంలో దేవుళ్ళ యొక్క అనుగ్రహం ప్రజలందరి పై ఉండాలని కార్తీక పూజ కార్యక్రమం నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో పెద్దలు యువత చిన్నారులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతూ, పూజాది కార్యక్రమాలను చేస్తూ, భజన చేయడం జరుగుతుంది. ఈ కార్తీక పూజ కార్యక్రమంలో భజన భక్తబృందం నిధురం చెన్నయ్య, మంగలి సత్తయ్య, నిధురం నారాయణ, చాకలి పెంటయ్య, నిధురం తిరుమలయ్య, రాం భూపాల్ రెడ్డి, నిధురం అంజయ్య, చాకలి రాములు, బుర్రి అంతిరెడ్డి, చిపిరి యాదయ్య, నిధురం జంగయ్య, బుర్రి సత్యం రెడ్డి, నిధురం అంజయ్య, నిధురం చెన్నయ్య, నిధురం యువకులు, చిన్నారులు, గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

డాక్టర్ నీరజా ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశ్వంభర, షాద్ నగర్: షాద్ నగర్ పట్టణంలో ఏబీవీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ నీరజా ఫెర్టిలిటీ సెంటర్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ తో పాటు టౌన్ అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య, బాబర్ ఖాన్, రఘు నాయక్, బసవేశ్వర్, ఇబ్రహీం, జమ్మద్ ఖాన్, పురుషోత్తం రెడ్డి, కృష్ణ రెడ్డి, జకారం చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం డిపోలో ప్రజలకు అందుబాటులో లేని బస్సులు

విశ్వంభర, మహేశ్వరం: హైదరాబాద్ కు కూత వేటు దూరంలో ఉన్న మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఇక్కడి గ్రామీణ ప్రజలకు మంచి రవాణా సౌకర్యం కలుగుతున్నదని భావించి, డిపో ఏర్పాటు కు స్థలం ఇచ్చి హైదరాబాద్ లోని వివిధ ఆర్ టీ సీ డిపోల నుండి 80 కి పైగా ఆర్ టీ సీ రూటులతో పాటు బస్సులను కేటాయించినప్పటికి స్థానికం గా ఒక్క బస్సు దొరకటం గగనమయ్యింది. పైగా ఒక్కోసారి 2, 3 బస్సులు వరుసగా వస్తాయి. మహేశ్వరం గ్రామం మాత్రమే కాదు, మోడల్ స్కూల్, పాలిటెక్నిక్ కళాశాల, డిగ్రీ కళాశాల డిపో చుట్టు ప్రక్కల చదువుకునే 1,500 విద్యార్థుల కోసం ఒక్క బస్సును కూడా వేయరు. కనీసం ఆర్ టీ సీ డిపోకు పోవాలన్న బస్సు దొరకదు. ఉదయం, సాయంత్రం కాదు మధ్యాహ్నం కూడ బస్సుల కొరకు ఎదురు చూపులతో రోజు గడుస్తుంది. బస్సు కోసం నిరీక్షణ తో ఇక్కడి ప్రజలు రోజు తమ విలువైన ఎంతో సమయాన్ని నిరీక్షణ కొరకు వృధా చేస్తున్నారు. పైగా హైదరాబాద్ లోని వివిధ డిపోల ద్వారా 30 నిమిషాలకు ఒక బస్సు నడిచే మహేశ్వరం నియోజకవర్గ కేంద్రానికి ప్రస్తుతం ఒక్క బస్సు పూర్తిగా నడపటం లేదు, దింతో నగరంలో పని చేసే కార్మికులు, ఉద్యోగులు, విద్యార్థులు, కంపనీలలో పనిచేసే వారు, రైతులు, పౌరులు తీవ్ర ఇబ్బంది పడినా ఆర్ టీ సీ డిపో అధికారులు పట్టించు కొవటంలేదు. షాద్ నగర్ నుండి మహేశ్వరానికి 30 ఏళ్ళ 3 ట్రివ్ లతో నడిచిన బస్సు ఇప్పుడు రద్దు చెయ్యడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఆటోలో ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సు సర్వీసును పునరుద్దించాలని కోరుతున్నారు. 458 రూటులో నాగారం నుండి మన్సనపల్లి వరకు, పాలమకుల్ నుండి కొత్తూర్ వరకు సబర్బన్ బస్సులు నడపాలని ఈ ప్రాంత ప్రజలు కోరుచున్నారు.



అన్నప్రసాద వితరణ ప్రకటించిన గుట్ట రాజు

విశ్వంభర, షాద్ నగర్: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లోని ఫరక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం, శ్రీ రామమందిరం విగ్రహ ప్రతిష్ట ఈ నెల 26, 27, 28 తేదీల్లో జరిగే మహాపూజ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో రావడం జరుగుతుంది. కాబట్టి వచ్చే ప్రజలను దృష్టిలో పెట్టుకొని మూడు రోజుల అన్నప్రసాద వితరణను ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అనుచరుడు (బిఆర్ఎస్) యువ నాయకుడు గుట్ట రాజు మూడు రోజుల అన్నదాన ప్రసాద వితరణ ప్రకటించారు. వారికి, వారి కుటుంబ సభ్యులకు గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు.

గృహప్రవేశ మహోత్సవంలో మాజీ మంత్రి సబిత

విశ్వంభర, బడంగ్ పేట్: మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ పన్నాల కృష్ణారెడ్డి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామం కింగ్స్ వే గేటెడ్ కమ్యూనిటీలో నూతనంగా నిర్మించిన విల్లా గృహప్రవేశ మహోత్సవంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. కృష్ణారెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ హనుమంతరావుకి ఘన సన్మానం

విశ్వంభర, ఎల్బీనగర్: యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతరావుకి ఎస్ ఆర్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ రామచంద్ర రావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ తమ ట్రస్ట్ తరఫున చేస్తున్న సేవా కార్యక్రమాలను కలెక్టర్ కు వివరించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయాలని కలెక్టర్ ప్రోత్సహించినట్లు తెలిపారు. ట్రస్ట్ కు కావలసిన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, మధుసూదన్ రావు, శ్రీనివాస్ రెడ్డి, భరత్ ఉన్నారు.

ఉపాధ్యాయుడి వికార్‌కు జాతీయ అవార్డు

విశ్వంభర, సంగారెడ్డి: సంగారెడ్డి జిల్లా కౌమి ఉర్దూ శిక్షక్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆర్ సీ పురం జిల్లా పరిషత్ హై స్కూల్ భౌతిక శాస్త్రం ఉపాధ్యాయుడు అహ్మద్ హసీబుద్దీన్ వికార్ కు అవార్డ్ వరించింది. ఢిల్లీ లో కౌమి ఉర్దూ శిక్షక్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అహ్మద్ హసీబుద్దీన్ వికార్ కు జాతీయ ఉపాధ్యాయ అవార్డు పురస్కరించారు. గతంలో కూడా మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడి కి ప్రధాన ఉపాధ్యాయులు, మండల విద్యాధికారి పి.పి. రాథోడ్ పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు వాసుల అలీ గుజ్జర్, ఉపాధ్యక్షుడు కుమార్ దాస్ రానా, ప్రొఫెసర్ నసీమ అక్టర్, శాంతి అరోరా పాల్గొన్నారు.

ఆసిఫ్ నెహర్ కాలువను పరిశీలించి యాదాద్రి కలెక్టర్

విశ్వంభర, రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట, వలిగొండ మండలాల పరిధిలోని నెమలి కాల్వ నుండి ఇంద్రపాలనగరం గ్రామాల వరకు ఉన్న ఆసిఫ్ నెహర్ కాలువను అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వ ఆలోచన చేయడం జరిగింది. ఆసిఫ్ నెహర్ కాలువను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కె .హనుమంతు రావు పరీక్షించారు. అదేవిధంగా ఇంద్రపాలనగరం ఐకేపీ సెంటర్ ని పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారితోపాటు ఆర్డీఓ, ఆర్ అండ్ బీ ఏ.ఈ. ఇరిగేషన్ డీఏఈ, ఏ.ఈ. రామన్నపేట ఎమ్మార్వో, వలిగొండ ఎమ్మార్వో, ఆర్.ఐ రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మొదలైనవారు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూస బాలకిషన్, గ్రామపంచాయతీ సెక్రెటరీ రసూల్, గర్దాసు రాఘవులు, మిరియాల వెంకన్న, మంటి మల్లేష్, మేకల నరేష్, పలుగుల మల్లేష్, పగడాల బిక్షపతి, రాదారపు మహేష్, దానిపుట్టల నరేష్, బట్టు విజయ్, రుద్రాల వికీ, గర్దాసు వేణు, పబ్బు మచ్చెందర్, గేరా సాయి, బాలరాజు కేస సాయి తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

విశ్వంభర, భూపాలపల్లి: రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మొగుళ్లపల్లి మండల పరిధిలోని రంగాపురం, ఇస్సిపేట, మొగుళ్లపల్లి, ముల్కలపల్లి, కొర్కిశాల, మొట్లపల్లి, మెట్టుపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మొగుళ్లపల్లి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో విక్రయించాలని రైతులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం క్వింటాల్ వరి ధాన్యానికి రూ.2320 ఇస్తుందని, అదేవిధంగా సాధారణ రకానికి రూ. 2300 ఇస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, క్వింటా సన్న ధాన్యానికి అదనంగా మరో రూ.500 బోనస్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం మొగుళ్లపల్లిలో రేపటి నుండి మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా సాగే పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడితో పాటు పీఏసీఎస్ చైర్మన్, చిట్యాల ఏయంసీ చైర్మన్, డైరెక్టర్లు మండలంలోని తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ ముఖ్య నేతలు, ఎమ్మార్వో, యంపీడీవో, యంఏవో, ఏఈవో, ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.

దేశం కోసం మోడీ.. మోడీ కోసం మనం

- జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి

విశ్వంభర, చింతపల్లి: తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని మరింత బలోపేతం చేసే దిశగా సాగుతున్న బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రయాస్ యోజనలో భాగంగా చింతపల్లి మండలం మాల్ (గొడుకోండ్ల) గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు శివర్ర రమేష్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామ గ్రామానా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజల్లో అనూహ్య స్పందన చూసి చాలా ఆనందంగా వుందని, మోది ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని మన శత్రు దేశాలకు మన దేశం వైపు చూడాలంటే వణుకు పుడుతుందన్నారు. అలాంటి దేశభక్తుడి నాయకత్వంలో మన దేశం నడుస్తుండడం గర్వకారణం అని అన్నారు. దేశం కోసం మోడీ మోడీ కోసం మనం అని, ప్రజలు బీజేపీ సభ్యత్వం తీసుకోవడం కోసం ముందుకు రావడం చాలా ఆనందంగా వుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్, మండల ఉపాధ్యక్షులు గొట్టే పర్వతాలు, కనిగిరి గోవర్ధన్, సందుపట్ల రాజేష్, గుర్రం వెంకట రమణ, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్ గౌడ్, పొలగొని బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నా కొడుకుని ఆదుకోండి..

*** ఆపన్న హస్తం కోసం ఆ తల్లి ఎదురుచూపులు**

*** 11 ఏళ్ల బాబు జస్వంత్ హార్ట్ ప్లాంటేషన్ కోసం అగచాట్లు**

విశ్వంభర, ఖమ్మం: కన్న కొడుకు కళ్ళముందే కనుమూస్తాడు అంటే ఆ తల్లి కడుపు కోత ఎంత ఉంటుందో ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవచ్చు. 11 ఏళ్ల జస్వంత్ చిన్ననాటి నుండి గుండెలో గదులు ఏర్పడినందున అతడికి హార్ట్ ట్రాన్స్ ప్లాంటేషన్ అవసరమైంది. ఇది జరగాలంటే కచ్చితంగా లక్షలకు లక్షలు వైద్య ఖర్చులు భరించాల్సిందే. ఖమ్మం జిల్లా ఎర్రపాలెం మండలం పరిధిలో బంజారా గ్రామానికి చెందిన గుగులోత్ జస్వంత్ కు తండ్రి లేడు. తల్లి కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తోంది. అయితే జస్వంత్ కు చిన్నతనంలోనే హార్ట్ బైపాస్ సర్జరీ జరిగింది. కానీ ఇప్పుడు జస్వంత్ కు హార్ట్ ట్రాన్సిషన్ ఆపరేషన్ చేయాలని దీనికి సుమారు 70 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారని తల్లి రోదనతో మీడియాను వేడుకొంది. దాతలు ఎవరైనా దయవుంచి మా బాబు చిరాయువుగా ఉండడానికి సహాయం చేయాలని కన్నీటి పర్యంతం అవుతుంది. లక్షలకు లక్షలు ఖర్చుపెట్టి వైద్యం చేసే ఆర్థిక స్తోమత తనకు లేదని దయచేసి నా కొడుకును రక్షించమని కనపడిన ప్రతి ఒక్కరిని అడుగుతూ కన్నతల్లి పడే యాతన అంతా ఇంత కాదు మాటల్లో వర్ణించలేము. తెలంగాణ ప్రభుత్వం పెద్దలు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దయదలచి బాబును రక్షించాలని వేడుకుంటుంది. ముఖ్యంగా ఇది డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క నియోజకవర్గం వస్తుంది కాబట్టి సారే మాకు సహాయం చేస్తారని ఆశతో ఎదురుచూస్తున్నారు. ఎర్రపాలెం మండలం పరిధిలో బంజారా గ్రామానికి చెందిన గుగులోత్ జస్వంత్ ఆపరేషన్ చేయకపోతే బతకడని కన్నతల్లి రోదనతో చెబుతుంటే ప్రతి ఒక్కరి గుండె చమగిల్లుతుంది.. తెలంగాణ ప్రభుత్వం కచ్చితంగా వీరికి సహాయం చేయాలని పలువురు స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే స్థానికులు ఎంతో కొంత దాతృత్వ హృదయంతో సహాయం చేసిన లక్షల ఖర్చులతో కూడుకున్నది కాబట్టి ప్రభుత్వమే దీనికి సహాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దీనిపై స్పందించి బాలుడికి తగిన చికిత్సను అందించాలని పలువురు ఉపముఖ్యమంత్రిని కోరుతున్నారు. సమాజంలో ఆర్థిక సహాయం చేయాలని దయతలిచినవారు 73863 10224 ఈ నెంబర్ కి ఆర్థిక సహాయం చేయగలరని కన్నతల్లి వేడుకుంటుంది.

సమగ్ర కులగణనతో సామాజిక న్యాయం

విశ్వంభర, పెద్ద శంకరంపేట: సమగ్ర కులగనలతో సామాజిక న్యాయం చేకూరుతుందని, రాజకీయంగా బీసీలకు అవకాశాలు పెరగనున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్ అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి నేతృత్వంలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ కార్యకర్తలు కంకణబద్ధులై కుల సర్వే ను ప్రతి ఇంటికి చేరవేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, బీసీ కులగణనతో బీసీలకు అన్ని అంశాలలో అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేతో బీసీలకు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సమగ్ర ఇంటింటి సర్వే తో సేకరించిన వివరాలతో ప్రజల ఆర్థిక పరిస్థితిని అంచనా వేసి వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందించవచ్చున్నారు. బీసీ కుల గణన తర్వాత జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు పెరిగి రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయని స్పష్టం చేశారు. సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తెలంగాణ లోని అన్ని వర్గాలకు మేలు చేకూర్చేలా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, పీసీసీ అధ్యక్షుల నిర్ణయం పట్ల ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కులగణన తర్వాత సంక్షేమ పథకాలు మరింత వేగవంతమై అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమం అభివృద్ధి అందుతుందని హామీ ఇచ్చారు. ఈ కులగణన కార్యక్రమని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి గడపకు చేరవేయాలి అని అధికారులకు సహకరించాలని కోరారు.

ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి సదర్ పండుగ ఆహ్వానం

విశ్వంభర, షాద్ నగర్: రంగారెడ్డి రెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లో జరిగే సదర్ ఉత్సవాలను విజయవంతం చేయాలనీ యాదవ్ సదర్ ఉత్సవాల కమిటీ పేర్కొన్నది. ఈ సందర్భంగా సదర్ ఉత్సవాలకు ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని సదర్ ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఇందులో నడికుడా రఘునాథ్ యాదవ్, ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవుల సంస్కృతి, సాంప్రదాయాలను, భక్తిశ్రద్ధలతో జరుపుకొనే పండుగ సదర్ పండుగ అని అన్నారు. ప్రతి సంవత్సరం దీపావళి పండుగ తరువాత జరిగే ఈ సదర్ ఉత్సవాలను షాద్ నగర్ నియోజకవర్గం నుండి పెద్దఎత్తున యాదవులు, ప్రజలు పాల్గొని సదర్ ఉత్సవాలను విజయవంతం చేయాలనీ కోరారు.

ఆత్మస్థైర్యానికి కరాటే చాలా ముఖ్యం

అందెల శ్రీరాములు

విశ్వంభర, బడంగ్ పేట్: మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని చిప్ప వెంకటేశం ఫంక్షన్ హాల్ లో 7వ సక్సెస్ షోటోకాన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ కరాటే ఆత్మస్థైర్యానికి, మనోధైర్యానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం శ్రీరాములు పోటీల్లో గెలుపొందిన వారికి మెడల్స్, సర్టిఫికెట్స్ ను అందజేశారు. క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులంతా మునుముందు దేశానికి ఉపయోగపడే విధంగా తమ ప్రతిభను చాటి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ బీజేపీ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, నిర్వాహకులు చంద్రశేఖర్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాదిగల ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయాలి

- దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జీ అరేకంటి యాదగిరి

విశ్వంభర, చింతపల్లి: నేడు (సోమవారం) నల్లగొండలో జరగబోయే మాదిగల ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జీ అరేకంటి యాదగిరి మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం ఎమ్మార్పీఎస్ వివిధ అధ్యక్షులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ఆగస్టు 01 వ తేదీన సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది కానీ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 02 తేదీన నిందు అసెంబ్లీలో మాదిగ, మాదిగ ఉపకులాలకి వర్గీకరణను అమలు చేస్తానని చెప్పి, నేటికీ అమలు చేయడం లేదన్నారు. నిరుద్యోగ యువతకి రిజర్వేషన్లలో వర్గీకరణ లేనందున విద్యా, ఉద్యోగ రిత్యా చాలా నష్టపోతున్నారని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్లక్ష్య ధోరణికి, మాదిగలు ఐక్యతగా మరో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే మాదిగల ధర్మయుద్ధ మహాసభ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని ఆయన తెలిపారు. నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ శ్రేణులు, అనుబంధ సంఘ నాయకులు, నిరుద్యోగులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంఐఎం పోటీ

విశ్వంభర, కరీంనగర్: స్థానిక సంస్థల ఎన్నికలైనా సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మొట్టమొదటిసారిగా తమ అధినేత అసదుద్దీన్ ఒవైసీ సూచనలతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎంఐఎం పార్టీ పోటీ చేయబోతుందని కరీంనగర్ ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ వెల్లడించారు. ఆదివారం కరీంనగర్‌లోని గులాం అహ్మద్ నివాసంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎంఐఎం పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తలు, ప్రజాప్రతినిధుల సమావేశం ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు గులాం అహ్మద్ హుస్సేన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలను కలుపుకొని సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడం కోసం ఆశావహులు ఆయా ప్రాంతాల్లో ఎంఐఎం పార్టీ బాధ్యులను సంప్రదించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తు అనేది ఎంఐఎం హై కమాండ్ నిర్ణయిస్తుందన్నారు. ఉమ్మడి జిల్లాలో రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని 75 కార్పొరేటర్, కౌన్సిలర్ సీట్లలో పోటీ చేస్తుందని చెప్పారు. రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబుతో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేల సహకారంతో ఎంఐఎం డివిజన్లను అభివృద్ధి చేస్తామన్నారు.

ఫిజు రీయంబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి

- ఏఐఎస్ఎఫ్ వైస్ ప్రెసిడెంట్ గ్యార క్రాంతి కుమార్

విశ్వంభర, ఎల్బీనగర్: స్కాలర్షిప్ ఫిజు రీయంబర్స్మెంట్ లు వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గ్యార క్రాంతి కుమార్ అన్నారు. గత నెల రోజులు గా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలనీ రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు ముట్టడిలు, రాస్తా రోకోలు చేయటం జరిగిందని అన్నారు. నేటికీ కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించటం లేదని 13లక్షల మంది విద్యార్థులు వారి తల్లి తండ్రులు ఆర్థిక సమస్యలకు గురి అవుతున్నారని, డిగ్రీ పూర్తి అయినా బడుగు బలహీన వర్గాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకోవాలంటే ఆయా కళాశాలలో ఒక్క విద్యార్థి 4లక్షలు, ఒకే కుటుంబంలో ఇద్దరు విద్యార్థులు ఉంటే 8లక్షలు చెల్లించాల్సి వస్తుందని అన్నారు. విద్యార్థుల ఇన్ని సమస్యలు పక్కకు పెట్టి మూసి కి లక్షల కోట్లు కేటాయించటం ఏంటని అన్నారు. వెంటనే విద్యార్థులకి స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్మెంట్ లను విడుదల చేసి విద్యార్థులని ఆదుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లి తండ్రులు ఎమ్మెల్యే లు, సీఎం రేవంత్ రెడ్డి ఇండ్లను ముట్టడిస్తామని అన్నారు.

ప్రణాళికాబద్ధంగా శివారు మున్సిపాలిటీల అభివృద్ధి

విశ్వంభర, కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి 19వ వార్డ్ లో దాదాపు కోటి రూపాయల సీఎస్ఆర్ నిధులతో నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని వేలాది కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో కూడా శివారు మున్సిపాలిటీలను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బెంబడి బుచ్చి రెడ్డి, శంభీపూర్ కృష్ణ, మురళీ యాదవ్, సింహపురి కాలనీవాసులు దేవేందర్ రెడ్డి, దశరథ్ రెడ్డి, సందీప్ రెడ్డి, మనీవర్ధన్, రవీంద్ర, సందీప్ రావు, శ్రీనివాసరావు, సత్యనారాయణ రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌ను అందజేసిన వెంకట్ రాములు



విశ్వంభర, పరిగి: పరిగి మండల పరిధిలోని గడిసింగాపూర్ గ్రామానికి చెందిన సాయమ్మకు ఆదివారం 33,000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రాములు అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్ రాములు మాట్లాడుతూ.. అనారోగ్యానికి గురైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాణిక్యం, పెంటారెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వీరేందర్‌కు నివాళులర్పించిన టీఎన్జీవోస్ నేత



విశ్వంభర, బషీర్ బాగ్ : దానం వీరేందర్ మృతి బాధాకరమని అయన ఆత్మకు శాంతి చేకూరాలని టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ అధ్యక్షుడు కేఆర్ రాజ్ కుమార్ అన్నారు. ఆదివారం వీరేందర్ దశదినకర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వీరేందర్ కుమారులు వెంకట్, శివ లను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బాలాజీ గోస్వామి పాల్గొన్నారు.

వేణుగోపాల్ కు పలువురు నివాళి



విశ్వంభర, బషీర్ బాగ్: ప్రముఖ సామాజికవేత్త వేణుగోపాల్ 50వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ అధ్యక్షుడు కేఆర్ రాజ్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వేణుగోపాల్ జయంతి సందర్భంగా ఆయన సోదరుడు చెన్నకేశవ్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ గోస్వామి, నవీన్, ఉత్తమ్ సుమన్, సత్యనారాయణ, కేవీఎస్ రాజు, జగన్, శ్రీనివాస్, జైకుమార్, శ్రీనివాస్, పురుషోత్తం, హనుమంతు, కరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

విశ్వంభర, కడ్తాల్: కర్తాల్ మండలం న్యమంతాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఫరూక్ కూతురు వివాహం ప్రీమియర్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ముఖ్యఅతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని నూతన దంపతులని ఆశీర్వదించారు. అమంగల్ బ్లాక్ కాంగ్రెస్ యాట నర్సింహా, తలకొండపల్లి మండల మైనారిటీ అధ్యక్షులు ఎండీ ఆరిఫ్, నాయకులు శ్రీను, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మట్ట వెంకటయ్య గౌడ్ అండ

విశ్వంభర, వెల్దండ: వెల్దండ మండల కేంద్రానికి చెందిన బొక్కల లింగయ్య భార్య బొక్కల లక్ష్మమ్మ, ఆలూరి జంగయ్య ఆదివారం మరణించారు. విషయం తెలుసుకున్న సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ వారి కుటుంబ సభ్యులకు చెరో 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటానని తెలియజేశారు. కొయ్యల పుల్లయ్య, ఎండి రషీద్, గుద్దటి కిష్టాలు, మారేపల్లి శ్రీను, శ్రీను, సాయిబాబు, యాదయ్య, రామస్వామి, బస్సునమోని వెంకటయ్య, దాసరి మహేష్, ఆంజనేయులు చంద్ర శేఖర్, గోరేటి భరత్, పుట్ట శివ, మట్ట భరత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశ్వంభర, రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ 199495 బ్యాచ్ ఎస్.ఎస్.సీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం చేయడం జరిగింది. సుమారు 30 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా ఆనందకరమైన విషయం వారన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని విద్యార్థులు డి.గోవర్ధన్, శంకరయ్య, మల్లేశం, రమేష్, మల్లారెడ్డి, నరసింహ, మంగమ్మ, సుజాత, సంధ్యారాణి, పద్మ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

పీడీయఫ్ బియ్యం అమ్ముకుందాం

విశ్వంభర, కాటారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో గిరిజన సహకార కార్పొరేషన్ గోదాం నుండి మొదలు కొని రేషన్ షాప్ లలో అవినీతి భారీ ఎత్తున జరుగుతుంది. రేషన్ షాపుల యజమానులు అమ్ముడుపోయారు అక్రమాలను, అక్రమార్కులను ప్రోత్సహించి లబ్ధిదారుల నుండి షాప్ యజమానులు అందరూ కలిసికట్టుగా కొనుగోలు చేసి అక్రమంగా పీడీఎఫ్ బియ్యంను అధిక లాభానికి అమ్ముకొని అవినీతికి పాల్పడుతున్నారు. ఇలాంటీ వ్యక్తులపై ఉన్నత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎఫ్ అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు.

గోర్బోలిని లంబాడి భాషగా నమోదు చేసుకోవాలి

విశ్వంభర, కడ్తాల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6నుండి 26వ తేదీ వరకు సామాజిక ఆర్థిక కుల జనాభా గణనలో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేలో సీరియల్ నెంబర్ 10 లో మాతృభాష ఏది అనే ప్రశ్న ఉంది, సీరియల్ నెంబర్ 10 లో 4వ నంబర్ లంబాడి భాష (గోర్ బోలి) మాట్లాడే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మాతృభాష గోర్బోలి ని (లంబాడి భాష) గా నమోదు చేయించుకోవాలని సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి జరుకుపతి నాయక్ తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క లంబాడి సోదరులకు రాబోయే రోజుల్లో లంబాడి మాతృభాష అయిన గోర్ బోలి భాష ని భారత రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్వహిస్తున్నాం. కావున ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకొని మీ మాతృభాష ఏది అని ఉన్న సీరియల్ నెంబర్ 10 లో నాలుగో నంబరు లంబాడి భాష గోర్ బోలి ని నమోదు చేయించుకోవాల్సిందిగా కోరారు. రాబోయే రోజుల్లో భాషనే ప్రాధాన్యతగా ఉంటది కనుక మీరు పుట్టిన తల్లి రుణం తీర్చుకోవాలంటే మీ భాష ని ప్రతి ఒక్కరు మీ ఇంటి దగ్గరికి వచ్చిన జనాభా గణన అధికారికి తప్పనిసరిగా మీ మాతృభాష లంబాడి భాష గోర్ బోలి గా నమోదు చేయించుకోవాల్సిందిగా జర్పుల లక్పతి నాయక్ తెలిపారు.

మహేశ్వరం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టాలి

- సంక్షేమ పథకాలను అర్హులైన వారిని గుర్తించి అమలు చేయాలి
- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి

విశ్వంభర, మహేశ్వరం: భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి అధ్యర్యంలో సీపీఐ బాలాపూర్ మండల పార్టీ నేతలు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని కలిసి సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో పారిశుద్ధ్యం, రోడ్లు, పచ్చదనం పరిశుభ్రత, కరెంటు, మంచినీరు వంటి మౌలిక సదుపాయాలతో పాటు వివిధ ప్రాజెక్టులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. ప్రజల సమస్యలు తీర్చే విధంగా అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను మహేశ్వరం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయాలని, నియోజకవర్గ అభివృద్ధి కోసం మరిన్ని నిధులు ప్రత్యేకంగా ప్రభుత్వంతో మాట్లాడి విడుదల చేయించాలని, పగడ్బందీగా అవినీతికి తావు లేకుండా అర్హులైన వారిని గుర్తించి ఇల్లు లేని వారికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పింఛన్లు, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అలాగే సబ్సిడీ లోన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ కిచెన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మీ విజ్ఞప్తిని పరిశీలిస్తామని నియోజకవర్గం అభివృద్ధి పనులపై, సంక్షేమ పథకాల అమలు అర్హులైన వారందరినీ గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలను అందే విధంగా అమలు చేస్తామని మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నామని పేదలకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని పార్టీలక తీతంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం చంద్రశేఖర్ రెడ్డి, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జర్పుల శివ నాయక్, మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి బండ యాదమ్మ యాదవ్, లెనిన్ నగర్ సీపీఐ శాఖ కార్యదర్శి పిచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

యాదవుల సంస్కృతికి ప్రతీక సదర్ ఉత్సవాలు

మెట్టు రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సదరు ఉత్సవాలు

పండగను అధికారికంగా నిర్ణయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది

విశ్వంభర, పటాన్ చేరు: యాదవుల సంస్కృతికి ప్రతీక సదర్ ఉత్సవాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం పటాన్ చేరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మెట్టు రాజు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ ఉత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ సదర్ ఉత్సవాలు యాదవుల ఐక్యతను జంతువుల పట్ల వారికున్న ప్రేమను వారి జీవన విధానాన్ని చాటుతాయని తెలిపారు. పాడి పరిశ్రమ ద్వారా ఉపాధి పొందుతున్న యాదవ సోదరులు పశువుల సంతతి పెరగడానికి దున్నపోతులను పవిత్రంగా చూడడం ఈ సదర్ సమ్మేళన ప్రత్యేకత అన్నారు. యాదవుల సంస్కృతికి ప్రతీకైన సదర్ వేడుకలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారిక పండగగా ప్రకటించారని గుర్తు చేశారు. సదర్ ఉత్సవాల సందర్భంగ ఏర్పాటుచేసిన పులి రాజు నృత్యాలు, దున్నపోతుల విన్యాసాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, జలగరీ దేవరాజ్, ఎండీఆర్ ఫౌండర్ పృథ్వీరాజ్, ఆదిత్య రెడ్డి, మెట్టు కృష్ణ యాదవ్, తలారి మధు, రవి, శ్రీనివాస్, వెంకటేశ్, యాదవ సోదరులు పాల్గొన్నారు.

సర్పంచుల పెండింగ్ బిల్లులకై ఛలో హైదరాబాద్

-సంస్థాన్ నారాయణపురం మండల సర్పంచ్‌ల ఫోరం

విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మండల సర్పంచులు ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరనైనది. సోమవారం జరగబోయే సర్పంచుల ఫోరం పోరుబాట కార్యక్రమాన్ని రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు నవంబర్ 4న, చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని సర్పంచుల పోరుబాట పెద్దమ్మ గుడి నుండి ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని సర్పంచులందరూ విచ్చేసి విజయవంతం చేయాలని పోరుబాట కార్యక్రమాన్ని నారాయణపూర్ మండలం నుండి మాజీ సర్పంచులు మైలయాదవ రెడ్డి, గుజ్జా సర్పంచ్, కట్టెల బిక్షపతి సర్వేల్ సర్పంచ్, జక్కర్ది పాపయ్య వావిలపల్లి సర్పంచ్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు నారాయణపూర్ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి, కొత్తగూడెం సర్పంచ్ దోనూరు సుశీల శేఖర్ రెడ్డి, మల్లారెడ్డి గూడెం సర్పంచ్ కొండ పద్మశ్రీనివాస్, లింగవారి గూడెం సర్పంచ్ కత్తుల సురేష్‌కుమార్, గుడిమల్కాపురం సర్పంచ్ మన్నే పుష్పలత చిత్ర సేనరెడ్డి, లచ్చమ్మ గూడెం సర్పంచ్ జొన్నయి కోడే అలివేలు లక్ష్మణ్, చిల్లాపురం సర్పంచ్ దోటి మంజుల సైదులు, కడప గండి తండాసర్పంచ్ కరంతోతుసాలమ్మ, వెంకం భావి తండా సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు రాష్ట్ర గిరిజన సంఘం అధ్యక్షులు పానుగోతు పాండురంగ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు మధ్యంతర భృతిని ప్రకటించాలి

ఏపీ జేఏసీ అమరావతి విజ్ఞప్తి

విశ్వంభర, విజయవాడ: గత వైసీపీ ప్రభుత్వం ఉద్యోగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. గతంలో 10, 15 తేదీల్లో జీతాలు అందేవి.. ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. గత ప్రభుత్వం మధ్యంతర భృతిని ప్రకటించలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వమైనా ఆ భృతిని ప్రకటించాలని కోరారు. విజయవాడ రెవెన్యూ భవన్‌లో ఏపీ జేఏసీ అమరావతి సెక్రటేరియట్ సమావేశం జరిగింది. అనంతరం ఆ సంఘం చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ దామోదర్ మీడియాతో మాట్లాడారు. ఉద్యోగులకు సంబంధించిన 18 అంశాలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. పీఆర్సీ కాల పరిమితి దాటి 15 నెలలు గడిచిందని, వెంటనే కమిషనర్‌ను నియమించాలన్నారు. ఉద్యోగుల హెల్త్ కార్డులు పని చేయడం లేదని, ఇబ్బందులు లేకుండా క్యాష్ లెస్ వైద్య సదుపాయాన్ని కల్పించాలని బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విన్నవించారు. ప్రభుత్వ ఉద్యోగులకు రూ.25 వేల కోట్లు బకాయిలు ఉన్నాయని, కనీసం విశ్రాంత ఉద్యోగులకైనా ఆ బకాయిలు చెల్లించాలని సూచించారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను ప్రాధాన్యక్రమంలో తీర్చాలని కోరారు.

రుషికొండపై చంద్రబాబు విష ప్రచారం

మాజీ మంత్రి అంబటి రాంబాబు

విశ్వంభర, అమరావతి : విశాఖలోని రుషికొండలో ప్రభుత్వ భవనాలను నిర్మిస్తే విలాస భవనాలు అంటూ చంద్రబాబు విష ప్రచారం చేస్తున్నారని వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. రుషికొండ భవనాలను చూసి చంద్రబాబు ఆశ్చర్యపడుతున్నారని, అమరావతిలో అలాంటి భవనాన్ని కట్టలేని చంద్రబాబు సిగ్గుపడాలని ఆరోపించారు. కట్టిన వాటిని కూల్చివేసే దమ్ముందా అంటూ ప్రశ్నించారు. రోడ్లను నిర్మించాలంటే గుంతలను పూడుస్తున్నారని ఆరోపించారు. వైఎస్ జగన్ అనేక సంక్షేమ పథకాలు పేదలకు అందించారని కొనియాడారు. కూటమి ప్రభుత్వానికి శరవేగంగా వ్యతిరేకత పెరుగుతుందని, ఎన్నికలు ఏ క్షణాన వచ్చినా వైసీపీ విజయం తథ్యమని ధీమాను వ్యక్తం చేశారు. వైసీపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని అన్నారు. రెడ్‌బుక్‌కు ఎవరూ కూడా భయపడరని తెలిపారు. రాబోయే రోజుల్లో చంద్రబాబు జిల్లాలో కూటమిని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.

తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

అన్ని కంపార్టుమెంట్లు ఫుల్

విశ్వంభర, తిరుమల : దీపావళి, వారంతపు సెలువుల కారణంగా తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కొండపై ఉన్న 31 కంపార్టుమెంట్లు నిండిపోయి శిలాతోరణం వరకు భక్తులు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 20 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 88,076 మంది భక్తులు దర్శించుకోగా 36,829 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.52 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.

5న పెద్ద శేష వాహనంపై మలయప్ప స్వామి దర్శనం

ఈనెల 5న నాగుల చవితి సందర్భంగా మలయప్పస్వామి పెద్దశేష వాహనంపై ఉభయ దేవేరులతో కలిసి దర్శనమివ్వనున్నారు. సర్పరాజైన ఆదిశేషువు జగన్నాథునికి నివాస భూమిగా, తల్పంగా, సింహాసనంగా స్వామివారికి విశేష సేవలందించినట్లు పురాణాలు చెబుతున్నాయని అర్చకులు తెలిపారు.



ప్రముఖ వస్త్ర వ్యాపారి పాండయ్య మృతి

విశ్వంభర, ఆమనగల్లు: ఆమనగల్లు మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వస్త్ర వ్యాపారి బావండ్ల పాండయ్య ఆదివారం తెల్లవారుజామున మరణించారు. ఆమనగల్లు వస్త్ర వ్యాపార సంఘం ఆధ్వర్యంలో పాండయ్యకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన 50 ఏళ్ల నుండి వస్త్ర వ్యాపార రంగంలో రాణించారని చిన్న స్థాయి నుండి పెద్ద స్థాయికి ఎదిగిన వ్యాపారిగా పేరు గడించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వస్త్ర వ్యాపార సంఘం నాయకులు అవ్వారి కిష్టయ్య, చెరుకు నరసింహా, చెరుకు సూర్యనారాయణ, దాస శ్రీనివాసు, రచ్చ వెంకటేష్, గోజే సురేష్ వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షులు గంజి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

జంగా రాఘవ రెడ్డి కూతురు వివాహానికి

హాజరైన ఎమ్మెల్యే

విశ్వంభర, మహబూబాబాద్: జంగా రాఘవ రెడ్డి కూతురు వివాహానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆదివారం మడికొండ సత్య సాయి ఫంక్షన్ హాల్లో ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి కూతురు నిఖితారెడ్డి అవినాశ్ రెడ్డి వివాహానికి ఎమ్మెల్యే మురళీ నాయక్, డిసిసి అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమా మురళీ నాయక్ హాజరై నూతన నవ వధూవరులను ఆశీర్వదించారు.

పలు శుభకార్యాలలో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే



విశ్వంభర, రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఉత్తటూర్ గ్రామానికి చెందిన కోళ్ల రామకృష్ణకుమారుడి నూతన పట్టు దోతుల అలంకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. రామన్నపేట మండలం నీర్నేముల గ్రామానికి చెందిన సుర్వి స్వామి కుమార్తె వివాహానికి హాజరయ్యారు. రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన బత్తుల గోపాల్ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఘనంగా జన్మదిన వేడుకలు

విశ్వంభర, ఎల్బీనగర్: రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి సతీమణి చిలుక మధుర పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రామకృష్ణాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి మధురను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారి నివాసంలో నిర్వహించిన సత్యనారాయణ వ్రతం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, పున్న నిర్మల గణేష్, లింగా స్వామి గౌడ్, జ్ఞానేశ్వర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

ఆర్థిక సహాయం

విశ్వంభర, డిండి: డిండి మండల పరిధిలోని కందుకూరు గ్రామా వద్ద అక్టోబర్ 13 న జరిగిన రోడ్డు ప్రమాదంలో రామంతపూర్ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు తీవ్ర గాయాల పాలై హైదరాబాదులో చికిత్స పొందారు. వీరి పరిస్థితి తీవ్రంగా ఉండడంతో వారి ఖర్చుల నిమిత్తం రామంతాపూర్ గ్రామానికి చెందిన ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో, గ్రామ ప్రజలు కులమత బేధాభిప్రాయాలు లేకుండా ముందుకొచ్చి 80,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. గాయపడిన ఎలిమినేటి కార్తీక్, ఎలిమినేటి రాకేష్, ఎలిమినేట్ యాదగిరి లకు ఇవ్వడం జరిగింది.

ఝార్ఖండ్‌లో ఉమ్మడి పౌర స్మృతి ప్రవేశపెడతాం: అమిత్ షా

రాంచీ: ఝార్ఖండ్‌లోకి అక్రమంగా ప్రవేశిస్తున్న చొరబాటుదారులను తరిమికొడతామని కేంద్ర హోమ్‌మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. సోరెన్ ప్రభుత్వ పాలనలో అక్రమవలసదారుల సంఖ్య ఎక్కువ అవుతున్నందువల్ల సంతాల్ పరగణాలో గిరిజనజనాభా తగ్గిపోతుందనిఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో చొరబాటుదారులు ఆక్రమించుకున్న భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి చట్టం తెస్తుం దని తెలిపారు.అక్రమార్కులు ఇక్కడికి వచ్చి ఆడ బిడ్డలను ప్రలోభపెట్టి పెళ్లిళ్లు చేసుకొని భూ ములనుఆక్రమించుకుంటున్నారని షా ఆగ్రహం వ్యక్తంచేశారు.దీన్ని అరికట్టకపోతే రాష్ట్ర సంస్కృ తికి, ఉపాధికి, ఆడబిడ్డలకు భద్రత ఉండదని అన్నారు. రాష్ట్రంలో ఉమ్మడి పౌర స్మృతి (యూ నిఫాం సివిల్ కోడ్) ప్రవేశపెడతామని.. అయితే గిరిజనులను దానికి దూరంగా ఉంచు తామన్నారు. రాంచీలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న అమిత్ షా 'సంకల్ప్ పత్ర' పేరుతో బీజేపీ మ్యానిఫెస్టో విడుదల చేశారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు భిన్నంగా బీజేపీ సంక్షేమ పథకాలను రూపొందిస్తోందని అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను మాట తప్పకుండా నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు. పేపర్ లీక్‌ల కు పాల్పడుతున్న వారిపై సీబీఐ, సిట్ సోదాలు నిర్వహించి, దోషులపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఝార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) చొరబాటుదారులను ప్రోత్సహిస్తోందని ఆగ్ర హం వ్యక్తం చేశారు. ప్రజలకు భద్రత కల్పిం చడంలో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ విఫల మయ్యారని మండిపడ్డారు. వారికి తగిన బుద్ధి చెప్పాలంటే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీని గెలిపించాలని కోరారు.

ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలుఎన్డీయే, ఇండియా కూటములకు అగ్ని పరీక్షగా మారాయి. ఝార్ఖండ్ ముక్తి మోర్చా (జే ఎంఎం) అధినేత హేమంత్ సోరెన్ నేతృత్వం లోని ఇండియా కూటమితోపాటు జైరాం మహతో ఏర్పాటు చేసి న కూటమి భాజపాకు సవాలు విసురుతుం డగా.. హిందుత్వతోపాటు జేఎంఎం నేతల అవి నీతి అంశాలు ఇండియా కూటమిని కలవర ఎదుతున్నాయి. ఝార్ఖండ్‌లో మొత్తం 81 అ సెంబ్లీ స్థానాలున్నాయి.ఈనెల 13, 20న రెండు దశల్లో ఎన్నికలు జరగ నుండగా.. 23న

ఫలితాలు వెల్లడికానున్నాయి.
బీజేపీ మ్యానిఫెస్టోలోని ముఖ్యాంశాలు
రూ.500లకే గ్యాస్ సిలిండర్

ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగావకాశాలు
మహిళలకు ప్రతి నెలా రూ.2,100
ఉమ్మడి పౌరస్మృతి అమలు

అంబులెన్స్‌లో ఉత్సవానికి.. కేంద్రమంత్రిపై కేసు..!

తిరువనంతపురం: కేంద్రమంత్రి సురేశ్‌గోపి పై కేసు నమోదైంది. ఆయన అంబులెన్స్‌లో త్రిశ్శూర్ ఉత్సవానికి రావడమే అందుకు కారణం. రాజకీయపక్షాల ఫిర్యాదు మేరకు తాజాగా కేరళ పోలీసులు కేసు నమోదు చేశారు.త్రిశ్శూర్ పూరం అనేది కేరళలో ప్రసిద్ధమైన ఉత్సవం. లోక్‌సభ ఎన్నికల సమయంలో త్రిశ్శూర్ నుంచి పోటీకి దిగిన సురేశ్ గోపి.. ఈ ఉత్సవానికి తన వాహనం లో కాకుండా అంబులెన్స్‌లో వచ్చారు. దీన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండించాయి. సురేశ్ గోపికి సహాయంచేసేందుకే ఉత్సవానికి అంతరాయం కలిగించినట్లు ఆరోపించాయి. నాటి నుంచి దీనిపై వివాదం నడుస్తోంది. తాజాగా దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

అవన్నీ అవాస్తవాలు..

దీనిపై సురేశ్ గోపి స్పందించారు. అవన్నీ ఆరోపణలంటూ తోసిపుచ్చారు. "ప్రతిపక్షాలు ఆరోపిసు న్నట్లు నేను అంబులెన్స్‌లో ఉత్సవానికి రాలేదు. అవన్నీ అవాస్తవాలు. నా సొంత కారులోనే అక్కడికి వచ్చాను. నేను అంబులెన్స్‌లో రావడం ఎవరైనా చూశారా..? ఒకవేళ చూస్తే అందుకు తగిన ఆధారాలు చూపించాలి. మీరు నిజాన్ని బయటపెట్టాలంటే.. సీఎం పినరయి విజయన్ ఆధ్వర్యంలోని పోలీసుల విచారణ సరిపోదు. ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను సీబీఐకు అప్పగిం చాలి. నేను అన్నింటికీ సిద్ధంగా ఉన్నా" అంటూ సవాల్ విసిరారు.సార్వత్రిక ఎన్నికల్లో త్రిశ్శూరు నుంచి సురేశ్ గోపి విజయం సాధించారు. సీపీఐ నేత వీఎస్ సునీల్ కుమార్‌పై దాదాపు 70వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. ఉత్తరాదిలో బలంగా ఉన్న కాషాయ పార్టీ.. ఈ ఎన్నికల్లో త్రిశ్శూర్‌లో గెలవడంతో కేరళలో తొలిసారి ఖాతా తెరిచింది.

గల్ఫ్‌కు చేరుకున్న అమెరికా బి-52 స్ట్రాటోఫోర్ట్రెస్‌లు..!

వాషింగ్టన్: అమెరికాకు చెందిన భారీ యుద్ధ విమానాలు బి-52 స్ట్రాటోఫోర్ట్రెస్‌లు పశ్చిమాసియాకు చేరుకున్నాయి. అమెరికా సైన్యానికి చెందిన సెంట్రల్ కమాండ్ ఈ విషయాన్ని ప్రకటించింది. ఇరాన్‌ను ఎదు ర్కొనేందుకు తాము ఈ విమానాలను మో హరిస్తామని అగ్రరాజ్యం హెచ్చరించిన కేవ లం 24 గంటల్లోనే ఇవి గల్ఫ్ ప్రాంతానికి చేరుకోవడం గమనార్హం."మినాట్ ఎయిర్ బేస్‌లోని 5వ బాంబ్ వింగ్‌కు చెందిన బి-52 స్ట్రాటజిక్ బాంబర్లు ఇప్పుడే సెంట్రల్ కమాండ్ ఏరియాకు చేరుకున్నాయి" అని సెంట్ కామ్ ఎక్స్‌లో పోస్టు చేసింది. శు క్రవారం సాయంత్రం బాంబర్లను ఆ ప్రాం తానికి పంపిస్తున్నట్లు అమెరికా పేర్కొంది. వీటితోపాటు ఫైటర్ జెట్లు, ట్యాంకర్ ఎయి ర్ క్రాఫ్ట్‌లు, బాలిస్టిక్ మిసైల్స్ కూడా తర లించింది.ఈ సందర్భంగా పెంటగాన్ ప్రతి నిధి మేజర్ జనరల్ పాట్ రైడర్ మాట్లాడు తూ "ఇరాన్, దాని మద్దతున్న సంస్థలు అమెరికా సైన్యం లేదా మా దేశ ప్రయోజ నాలను దెబ్బతీయాలని ప్రయత్నిస్తే అడ్డు కుని మా వారిని కాపాడుకోవడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటాం" అని హెచ్చ రించారు. అమెరికా బాంబర్లను తరలిస్తున్న విషయం తెలియగానే ఇరాన్ తీవ్ర ఆగ్ర హం వ్యక్తం చేసింది. అగ్రరాజ్యానికి గట్టి సమాధానం చెబుతామని ఆ దేశ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ హెచ్చరించారు. తాము అణు విధానాన్ని పునఃపరిశీలించాల్సి ఉం టుందని ఖమేనీ సలహాదారు కమాల్ ఖ రాజ్ పేర్కొన్నారు.ఈ ప్రకటన తర్వాత ఇజ్రాయెల్ కమాండోలు లెబనాన్‌లో పలు ప్రాంతాల్లో దాడులు జరిపారు. లెబనాన్ తీరంలో ఓ హెజ్‌బొల్లా సీనియర్ ఆపరేటి వ్‌ను అదుపులోకి తీసుకొన్నారు. ఈ దాడు లను లెబనాన్ తీవ్రంగా పరిగణించింది. ఐరాసలో ఫిర్యాదు చేసింది. దీనిపై లెబనా న్ సైన్యం, ఐరాస శాంతి పరిరక్షక దళం దర్యాప్తు మొదలుపెట్టాయి.

శ్రీనగర్ మార్కెట్‌లో గ్రెనేడ్ పేలుడు.. 12 మందికి గాయాలు

శ్రీనగర్: సెంట్రల్ కశ్మీర్ శ్రీనగర్ జిల్లా ఆదివారం మార్కెట్‌లో గ్రెనేడ్ పేలుడు కలకలం సృష్టించింది. ఈ ఘటనలో 12 మంది వరకు గాయపడ్డారు. సీనియర్ పోలీసు అధికారి తెలిపిన వివరాల ప్రకా రం.. టీఆర్‌సీ సమీపంలో రద్దీగా ఉండే మార్కెట్‌లో ఉగ్రవాదులు గ్రెనేడ్ విసిరారు. ఈ ఘటనలో 12 మందికి గాయాల య్యాయి. క్షతగాత్రులను వెంటనే సమీపం లోని ఆసుపత్రులకు తరలించారు. ప్రస్తు తం వారి పరిస్థితి నిలకడగా ఉన్నది. అం దరూ చిన్న గాయాలు మాత్రమే అయ్యా యని.. ఎవరికీ ప్రాణాపాయం లేదని పోలీ సులు తెలిపారు. దాడి సంఘటన జరిగిన వెంటనే, ఉగ్రవాదులను పట్టుకునేందుకు భద్రతా దళాలు మొత్తం ప్రాంతాన్ని చుట్టు ముట్టాయి. దాడికి సంబంధించి మరింత సమాచారం సేకరించేందుకు దర్యాప్తు ప్రా రంభించారు. అయితే, ప్రాథమిక సమాచా రం ప్రకారం క్షతగాత్రుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. పోలీసులు వేగంగా స్పం దించి భద్రతను కట్టుదిట్టం చేశారు.

దిల్లీలో డేంజర్ బెల్స్.. రోజురోజుకు పడిపోతున్న వాయు నాణ్యత

న్యూదిల్లీ: దేశరాజధాని దిల్లీలో వాయు నాణ్యత అంతకంతకూ పడిపో తున్నది. కాలుష్యం రోజురోజుకు పెరుగుతుండటంతో గాలి నాణ్యత పూర్తి గా క్షీణించిపోయింది. ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు బురారీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) 385 పాయింట్లుగా నమోదయింది. గాలి కాలుష్యానికి తోడు దిల్లీ అంతటా దట్టమైన పొగమంచు కమ్మేయ డంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. విషవాయువును పీల్చు కుంటున్న ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. కాగా, దేశ రాజధానిలో దీపావళి రాత్రి అధిక స్థాయిలో వాయు కాలుష్యం నమో దైంది. పలు ప్రాంతాల్లో ఏక్యూఐ రీడింగ్‌లు గరిష్ఠ సాయి 999కి చేరాయి. ఏక్యూఐ 507 పాయింట్లకు చేరితే ప్రమాదకర స్థాయి కాలుష్యంగా పరిగణి స్తారు. ఈ గాలి పీల్చితే ప్రజలకు శ్వాసకోశ సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు.ఆగ్రా, నోయిడాతోపాటు ఢిల్లీ ఎన్సీఆర్‌లో దట్టంగా పొగ కమ్ముకున్నది. కాలుష్యం ధాటికి తాజ్‌మహల్ కనిపించకుండా పోయింది. గత 10 నుంచి 12 రోజుల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయిందని దీపక్‌కుమార్ అనే స్థానికుడు వెల్లడించారు. ఇక యమునా నది నురగలు కక్కుతున్నది. పెద్దమొత్తంలో నురగ నదిపై ప్రవహిస్తున్నది.గాలి నాణ్యత సున్నా నుంచి 50మధ్య ఉంటే బాగాఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400

వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకం స్థాయిగా పరిగణిస్తారు. అయితే, గత కొంతకాలంగా ఢిల్లీలో గాలి నాణ్యత ప్రమాదకరంగా మారుతోన్న విషయం తెలిసిందే. పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలపెట్టడానికి తోడు.. మంచు రాజధానిని కమ్మేయడంతో ఈ పరిస్థితి తలెత్తుతోంది. కాలుష్య నియంత్రణకు పాలకులు ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం ఉండటం లేదు. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తోంది. నగర వాసులు తీవ్ర అనారోగ్య సమసల్యకు గురికావాల్సి వస్తోంది.

యోగి ఆదిత్యనాథ్‌ను చంపేస్తామంటూ ముంబయి పోలీసులకు బెదిరింపు సందేశం

లక్నో: యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను హత్య చేస్తామంటూ ముంబయి పోలీసులకు బెదిరింపు సందేశం వచ్చింది. "బాబా సిద్ధిఖీలాగా యూపీ సీఎంను చంపుతాం" అంటూ దుండగులు అందులో హెచ్చరించారు. ఆయన పది రోజుల్లో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఈ మెసేజ్ వచ్చినట్లు తెలుస్తోంది.గత నెలలో మహారాష్ట్ర ఎన్సీపీ పవార్ వర్గం నేత బాబా సిద్ధిఖీని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యులు కాల్చి చంపిన విషయం తెలిసిందే. బాలీవుడ్ స్టార్ సల్మాన్‌తో సన్నిహితంగా ఉన్నందుకే చంపామని నిందితులు చెప్పారు. ఆ తర్వాత నుంచి పలువురికి లారెన్స్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు వచ్చాయి. సిద్ధిఖీ కుమారుడు జీశాన్ కూడా హిట్‌లిస్ట్‌లో ఉన్నట్లు వార్తలొచ్చాయి. ఈ నేపథ్యంలో ఇటీవలే అతడికి కూడా బెదిరింపు కాల్స్ వచ్చాయి.

గంటల్లోనే నిందితురాలి అరెస్టు..

ఈ బెదిరింపులను తీవ్రంగా పరిగణించిన ముంబయి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఫాతిమా ఖాన్ అనే మహిళ ఫోన్ నుంచి ఈ మెసేజ్ వచ్చినట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. బీఎస్సీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పూర్తి చేసిన ఆమె ఇటీవల కాలంలో తీవ్రమైన మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. థానేలోని ఉల్హాస్ నగర్‌కు చెందిన నిందితురాలి వయస్సు 24 సంవత్సరాలు. ఆమె తండ్రి టింబర్ వ్యాపారి.

దీపావళి వేడుకల్లో ట్రూడో.. ఎక్స్‌లో పోస్టు

కెనడా: కెనడాలో భారతీయులు నిర్వహించిన దీపావళి వేడుకల్లో ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో ఆ విశేషాలు పంచుకున్నారు. ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యపై భారత్-కెనడా మధ్య దౌత్య వివాదం నెలకొన్న వేళ ఈ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. "హ్యాపీ దీపావళి. ఈ వారం వారితో సంబరాలు చేసుకున్నాను. ప్రత్యేక క్షణాలు గడిపాను" అని ట్రూడో రాసుకొచ్చారు.ఈ సందర్భంగా చేతికి కట్టుకున్న మతపరమైన తాళ్లను ఆయన వీడియోలో చూపించారు. గత కొన్ని నెలలుగా కెనడాలోని పలు దేవాలయాలను తాను సందర్శించినట్లు పేర్కొన్నారు. "గత కొన్ని నెలల్లో నేను మూడు హిందూ దేవాలయాలు సందర్శించినప్పుడు కట్టిన తాళ్లు ఇవి. అవి అదృష్టం, రక్షణ ఇస్తాయి. అవి తెగిపోయే వరకు వాటిని నేను తొలగించను" అని ట్రూడో వెల్లడించారు.దీపావళి సంబరాల దృశ్యాలను కూడా ఆ పోస్టులో జత చేశారు. గతంలో ఆయన దీపావళి సందేశంలో "ఇండో-కెనడా కమ్యూనిటీ లేకపోతే దేశంలో దీపావళి సాధ్యం కాదు. వీరు ఆర్టిస్టులుగా, వ్యాపారవేత్తలుగా, డాక్టర్లుగా, టీచర్లుగా, లీడర్స్‌గా, సంస్కృతిపరంగా కెనడాలో బెస్ట్" అని పేర్కొన్నారు.మరోవైపు భారత్-కెనడా సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో అక్కడి ప్రతిపక్షం కూడా తొలుత దూరం జరిగింది. ది ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ ఇండియా కెనడా (ఓఎఫ్ఐసీ) పార్లమెంట్ హిల్‌లో నిర్వహించతలపెట్టిన దీపావళి

వేడుకలకు హాజరుకానని ప్రతిపక్ష నేత పియర్రె పొయిలీవ్రే వెల్లడించారు. ఈ నిర్ణయానికి గల కారణాలను వివరించలేదు. దీనిపై తీవ్ర స్థాయిలో విమర్శలు రావడంతో ఆయన కార్యాలయం స్పందించింది. త్వరలోనే తాను కూడా వేడుకల్లో పాల్గొంటానని వివరణ ఇచ్చారు. అన్నట్లే ఆయన వైట్‌బైలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి భారీ సంఖ్యలో భారతీయులు హాజరయ్యారు. ఈ విషయాన్ని కూడా ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

ఉత్కంఠ భరితంగా అమెరికా ఎన్నికల ఘట్టాలు

వాషింగ్టన్: 2024అమెరికా అధ్యక్ష ఎన్నిక(ల్లో ప్రతిదశలోనూ తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అధ్యక్ష అభ్యర్థిపై హత్యాయత్నం జరగా.. మరో సారి ప్రచారం మధ్యలో ఏకంగా ప్రధాన పార్టీ అభ్యర్థినే మార్చేసింది. ప్రచారం ఆసాంతం నువ్వా నేనా అన్నట్లు సాగుతోంది.

ట్రంప్ దోషిగా..

ఈ ఏడాది మే 30వ తేదీన ట్రంప్ ఓ హష్ మనీ కేసులో దోషిగా తేలారు. ఇది రిపబ్లికన్లకు తీవ్రమైన షాక్. 2016లో ఎన్నికల విజయం వేళ శృంగార తార స్ట్రామీ డేనియల్స్‌కు కొంత సొమ్ము చెల్లించారు. దీనికి బదులు ఆమె ట్రంప్‌తో సంబంధాన్ని వెల్లడించకుండాఉండాలన్నది నిబంధన. ఈ సొమ్ము నుట్రంప్‌వ్యాపారాల్లో తప్పుడు లెక్కలుచూపించి తీసుకొచ్చిందిగా గుర్తిం చారు. ఈ విచారణ సందర్భంగా ట్రంప్‌తో తన శృంగార అనుభవాలను న్యాయస్థానంకు వెల్లడించింది. కానీ, ఈ తీర్పుతో ట్రంప్‌ను ఎన్నికల్లో పాల్గొనకుండా అనర్హత వేటు వేసే చట్టాలు ఏమీలేవు. దీంతో ఆయన రేసులో కొనసాగారు.

డిబేట్‌లో బైడెన్ కుదేలు..

అధ్యక్ష ఎన్నికల తొలి డిబేట్‌లో బైడెన్ ప్రదర్శనతో డెమోక్రట్లలో తీవ్ర ని స్పృహ మొదలైంది. పార్టీ నామినీగా ఎన్నికల్లోకి దిగిన ఆయన జూన్27న జరిగినకార్యక్రమంలో ట్రంప్ ముందు తేలిపోయారు. 81 ఏళ్ల బైడెన్ చర్చా కార్యక్రమంలో తరచూ తడబడ్డారు.అంతేకాదు.. చాలా విషయాలు ఆయన మర్చిపోయారు.ఆతర్వాత రేసు నుంచి వైదొలగాలనివిరాళాల దాతల నుంచి బైడెన్‌పై ఒత్తిడి పెరిగింది. కానీ, అదో పీడకల అని చెప్పి ముందడుగు వేశారు. ఆ చర్చ తర్వాత ట్రంప్ మద్దతు గణనీయంగా పెరిగిపోయిది.

ట్రంప్‌పై హత్యా యత్నం..

పెన్సిల్వేనియాలో జులై 13న ట్రంప్‌పై ఓ యువకుడు కాల్పులు జరిపాడు. ఈ ఎన్నికల మొత్తంలో అత్యంత సంచలన ఘటన ఇదే. గాయాలపాలైన ట్రంప్.. రక్తమోడుతూ పిడికిలి బిగించి 'ఫైట్,ఫైట్,ఫైట్' అంటున్న వీడియో వైరల్‌గా మారింది. అమెరికా రాజకీయ చరిత్రలోనే అత్యంత కీలక చిత్రం ఆ ఫోటోనే. కాల్పులు జరిపిన థామస్ మాథ్యూ క్రూక్స్‌ను సీక్రెట్ సర్వీస్ దళం కాల్చిచంపింది. ఆ తర్వత ఓ సభలో ట్రంప్ మాట్లాడుతూ 'నేను ప్రజాస్వామ్యం కోసం తూటా దెబ్బతిన్నాను' అని ప్రకటించారు. ఈ ఘటన రిపబ్లికన్ల రేటింగ్‌ను బాగా పెంచింది.

బైడెన్ బై..బై..

ట్రంప్‌పై కాల్పుల ఘటన తర్వాత ఉలిక్కిపడ్డ డెమోక్రట్లు తమ విజయా వకాశాలు సన్నగిల్లాయని గ్రహించారు. ఈ నేపథ్యంలో నాన్సీ పెలోసీ వంటి

నేతలు అధ్యక్ష అభ్యర్థిత్వం నుంచి బైడెన్ వైదొలగాలని బలంగా డిమాండ్ చేశారు. స్వపక్షంలోనే వ్యతిరేకత తట్టుకోలేక బైడెన్ జులై21న రేసు నుంచి తప్పుకొంటున్నట్లు ప్రకటించి.. కమలా హారిస్ పేరును నామినేట్ చేశారు. 1968 తర్వాత తొలిసారి సిట్టింగ్ అధ్యక్షుడు ఎన్నికల్లో పాల్గొననట్టైంది. ఇక హారిస్ రాకతో ట్రంప్‌నకు మళ్లీ బలమైన పోటీ మొదలైంది.

సెప్టెంబర్‌లో మళ్లీ ట్రంప్‌పై హత్యాయత్నం..

సెప్టెంబర్ 15వ తేదీన ట్రంప్ ఫ్లోరిడాలోని తన ప్రైవేటు గోల్ఫ్‌కోర్స్‌లో ఉం డగా.. కాల్పుల చప్పుళ్లు వినిపించాయి. ఓ దుండగుడు భారీ ఆయుధం తో కనిపించడంతో సీక్రెట్ సర్వీస్ సిబ్బంది వెంటాడారు. అతడిని రెయాన్ రౌత్‌గా గుర్తించారు.

పుంజుకొన్న హారిస్..

రేసులోకి వచ్చిన నాటి నుంచి హారిస్ వేగంగా పుంజుకొన్నారు. ఎన్నికల తేదీ దగ్గరపడే కొద్దీఆమె చాలా సర్వేల్లో ట్రంప్‌ను వెనక్కి నెట్టేశారు. ముఖ్యం గా సెప్టెంబర్ 10వ తేదీన జరిగిన చర్చా కార్యక్రమంలో రిపబ్లికన్ పార్టీ అభ్య ర్థిని ఓడించింది. ఆ తర్వాత చర్చా కార్యక్రమాలకు ట్రంప్ ఆసక్తి చూపించలేదు. ఇక అక్టోబర్ 27న న్యూయార్క్ మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఓ రిపబ్లికన్ వక్త పూర్టోరికోను చెత్తతో పోల్చడం వివాదం రేపింది.ఆ తర్వాత ట్రంప్ మద్దతు దార్లను బైడెన్ చెత్తతో పోల్చా రు. ఈ అంశం కూడా హారిస్ పుంజుకోవడానికి కొంత ఉపయోగ పడింది. అక్టోబర్ 29న శ్వేతసౌధం ఎదుట నేషనల్ మాల్ వద్ద జరిగిన కార్యక్ర మంలో వేల మంది పాల్గొనడం రిపబ్లికన్లను ఆందోళనకు గురిచేసింది.

హెజ్‌బొల్లాకు మరోసారి చావుదెబ్బ టాప్ కమాండర్‌ను హతమార్చిన ఇజ్రాయెల్ ప్రకటించిన ఇజ్రాయెల్ రక్షణ దళం

జెరూసలెం: వైమానిక, భూతల దాడులతో హెజ్‌బొల్లాను ఉక్కిబిక్కిరి చేస్తోన్న ఇజ్రాయెల్ మరోసారి ఆ సంస్థను కోలుకోలేని దెబ్బకొట్టింది. హెజ్‌బొల్లా టాప్ కమాండర్ జాఫర్ ఖాదర్ ఫార్‌ను హతమార్చినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళం(ఐడీఎఫ్) పేర్కొంది. ఇజ్రాయెల్‌పై జరిగిన పలు రాకెట్ దాడుల వెనక ఆ కమాండర్ హస్తం ఉన్నట్లు తెలిపింది. అయితే, జాఫర్ మృతి గురించి హెజ్‌బొల్లా ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు.

ఆ దాడుల వెనక జాఫరే

నాసర్ బ్రిగేడ్ రాకెట్, మిస్సైల్స్ యూనిట్‌కు చెందిన కమాండర్ జాఫర్ ఖాదర్ ఫార్‌ను దక్షిణ లెబనాన్‌లో హతమార్చినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. 'ఇజ్రాయెల్‌పై జరిగిన పలు దాడుల వెనక జాఫర్ ఉన్నాడు. మాజ్‌దల్ షామ్స్‌పై రాకెట్ దాడి ఘటనలో 12 మంది చిన్నారుల మృతి చెందడం, గతవారం మెటులా ఘటనలో ఐదుగురు ఇజ్రాయెలీలు చనిపోయిన ఘటన వెనకుంది జాఫరే. అంతేకాకుండా గతేడాది అక్టోబర్ 8న తూర్పు లెబనాన్ నుంచి ఇజ్రాయెల్‌పై రాకెట్ దాడులను హెజ్‌బొల్లా అతడి ఆధ్వర్యంలోనే చేపట్టింది' అని ఐడీఎఫ్ తెలిపింది.

బందీగా సీనియర్ హెజ్‌బొల్లా ఆపరేటివ్

ఈ ఘటనకు ముందు ఉత్తర లెబనాన్‌లో సీనియర్ హెజ్‌బొల్లా ఆపరేటివ్‌ను బంధించినట్లు ఇజ్రాయెల్ నేవీ బృందం పేర్కొంది. కానీ, ఆ వ్యక్తి వివరాలు మాత్రం వెల్లడించలేదు. ఇక బంధీ చేసిన వ్యక్తిని ఇజ్రాయెల్‌కు తరలించి విచారిస్తున్నట్లుగా తెలుస్తోంది. మరోవైపు లెబనాన్‌కు చెందిన నేవీ కెప్టెన్‌ను కొందరు అపహరించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటన వెనక ఇజ్రాయెల్ పాత్ర ఉందా అనే కోణంలో విచారణ చేపట్టినట్లు లెబనీస్ అధికారులు తెలిపారు. అపహరణకు గురైన నేవీ కెప్టెన్‌కు హెజ్‌బొల్లాతో సంబంధాలు ఉండవచ్చని లెబనాన్ మిలిటరీ అధికారి ఒకరు తెలిపారు. తమ సభ్యుడు ఒకరిని ఇజ్రాయెల్ బలగాలు బంధీ చేశాయని హెజ్‌బొల్లా సైతం ధ్రువీకరించింది.

స్పెయిన్ రాజుకు చేదు అనుభవం

- ఆగ్రహంతో బురద చల్లిన వరద బాధితులు
- సహాయక చర్యల్లో నిర్లక్ష్యంపై అసంతృప్తి
- ఇంత జరిగినా ప్రశాతంగా ఉన్న రాజు

మాడ్రిడ్: ఇటీవల స్పెయిన్‌లో ఆకస్మిక వరదలు బీభత్సం సృష్టించాయి. దేశ చరిత్రలో అత్యంత దారుణమైన ప్రకృతి విపత్తుల్లో ఇదీ ఒకటి. దాదాపు 200మందికి పైగా మృతి చెందారు. వాలెన్సియా శివారులోని పైపోర్తా ప్రాంతంలోనే 60 మంది ప్రాణాలు కోల్పోయారు. వేలాది నివాసాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలోనే వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటనకు వెళ్లిన స్పెయిన్ రాజు ఫెలీప్-VIకు చేదు అనుభవం ఎదురైంది. వరద బాధితులంతా ఆగ్రహంతో రాజుతోపాటు అధికారులపై బురదజల్లారు. అంతటితో ఆగకుండా దుర్భాషలాడినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. వాస్తవానికి స్పెయిన్ రాజుకు ప్రజల్లో మంచి ఆదరణ ఉంది. రాజభవనం విషయంలో తాజా ఘటన అనూహ్య పరిణామం. అయితే, వరద సహాయక చర్యల విషయంలో అధికారుల నిర్లక్ష్యంపై బాధితుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. రాజు పర్యటన వేళ వారిలో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ''వెళ్లిపోండి.. వెళ్లిపోండి.. హంతకులారా'' అంటూ విరుచుకుపడ్డారు. బురద జల్లడంతో అంగరక్షకులు గొడుగులతో రక్షణ కల్పించారు. నిరసనకారులను నిలువరించేందుకు పోలీసులు రంగంలోకి దిగాల్సి వచ్చింది. మరోవైపు రాజు మాత్రం ప్రశాంతంగా ఉండి.. బాధితులతో మాట్లాడేందుకు యత్నించారు. రాణి లెతిజియా, ప్రాంతీయ వాలెన్సియా అధ్యక్షుడు కార్లో మజోన్ కూడా అదే బృందంలో ఉన్నారు. ఇటీవలి వరదల సమయంలో అధికారులు రెండు గంటలు ఆలస్యంగా పౌరుల ఫోన్‌లకు హెచ్చరిక సందేశాలు పంపడం గమనార్హం. దీంతో అప్పటికే నష్టం జరిగిపోయింది. అనంతరం కూడా యంత్రాంగం నుంచి సరైన స్పందన కరవవడంతో స్థానికంగా మరింత ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇళ్లను శుభ్రపరచడం వంటి పనులు చాలావరకు నివాసితులు, స్వచ్ఛంద కార్యకర్తలే చేశారు. ఈ పర్యటనలో రాజుతోపాటు ప్రధాని పెడ్రో సాంచెజ్ కూడా రావాల్సి ఉంది. అయితే.. ఆయన అక్కడ ఉన్నారా? అనేది స్పష్టంగా తెలియలేదు. దాదాపు అరగంట పాటు కొనసాగిన ఉద్రిక్తతల అనంతరం రాజు అక్కడినుంచి వెనుదిరిగారు.

శ్రీశైలానికి పోటెత్తిన భక్తజనం

కృష్ణానదిలో కార్తీక స్నానాలు

విశ్వంబర, శ్రీశైలం: కార్తీక మాసోత్సవాలు శ్రీశైల క్షేత్రంలో ఘనంగా జరుగుతున్నాయి. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చిన భ్రమరాంబ దేవి, మల్లికార్జున స్వామివారలను దర్శించుకున్నారు. కార్తీక తొలి సోమవారం సందర్భంగా ఆదివారమే వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో శ్రీగిరులు సందడిగా మారాయి. వరుసగా రెండురోజులు సెలవులు రావడంతో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరాది రాష్ట్రాల నుంచి భక్తులు పోటెత్తడంతో శ్రీగిరి పురవీధులు కిటకిటలాడాయి. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు దర్శనాలకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు ఈవో చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. స్వామి అమ్మవార్ల ఉభయ దేవాలయాల్లో కేవలం అలంకార దర్శనం మాత్రమే ఉన్నందున దర్శనానికి గంట సమయం పడుతుందని ఆలయ అధికారులు తెలిపారు. ఉదయం 10 గంటలనుంచి అన్నదాన మహాప్రసాదాన్ని అందుబాటులో ఉంచారు. క్షేత్ర పరిధిలోని పరివార ఆలయాలు పర్యాటక కేంద్రాలతోపాటు ఉద్యానవనాల్లో చిన్నారులు సందడి చేశారు. పలువురు భక్తులు కృష్ణానదిలో స్నానాలు చేసి కార్తీక దీపాలను వెలిగించి.. నదీమాతకు పూజలు చేశారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో ఆకాశ దీపాన్ని వెలిగించారు.

గుంటూరులో దళిత కుటుంబంపై దాడి

వైసీపీ నేత నరేంద్రరెడ్డి అరెస్ట్

విశ్వంభర, గుంటూరు: ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తూ రౌడీయిజం చేసేవారు ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. దీపావళి పండుగ రోజు గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్డులోని శకుంతలనగర్‌లో దళిత కుటుంబంపై దాడికి సంబంధించి ఏ1గా ఉన్న వైసీపీ నేత నరేంద్రరెడ్డి సహా మరో ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్పీ చెప్పారు. ''దీపావళి పండుగ రోజు టపాసులు పేల్చేటప్పుడు సోనియా కుమారుడు అవినాష్, అతని స్నేహితుడు జయదేవ్‌కు.. నరేంద్రరెడ్డి డ్రైవర్ వెంకటేశ్‌తో వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో నరేంద్రరెడ్డి, డ్రైవర్ సహా ఏడుగురు సోనియా కుటుంబంపై విచక్షణారహితంగా దాడి చేసినట్టు దర్యాప్తులో తేలింది. బాధితుల ఇంట్లో సీసీ కెమెరాలు, కిటికీ అద్దాలు ధ్వంసం చేసి కులంపేరుతో దూషించినట్లు నిర్ధరణ అయింది. నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నంతోపాటు రౌడీషీట్ తెరిచి పీడీ యాక్టు కింద కేసు నమోదు చేశాం'' అని ఎస్పీ చెప్పారు.

11 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

పూర్తిస్థాయి బడ్జెట్‌కు ప్రభుత్వ కసరత్తు

విశ్వంభర, అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసన సభా సమావేశాలు ఈనెల 11 నుంచి పది రోజులపాటు జరుగనున్నాయి. తొలి రోజు ఉదయం 11 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్ ను ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ నవంబర్ 30తో ముగియనుంది. ఈ సందర్భంగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. వీటితో పాటు ఇతర బిల్లులను సభలో ప్రవేశపెట్టి ఆమోదం తెలుపనుంది. గత జులై నెలలో జరిగిన చివరి సమావేశాలు ఐదురోజుల పాటు కొనసాగాయి. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో సమావేశాలు జరిగాయి. బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్రంలో పలు కీలక అంశాలపై చర్చ జరిగేందుకు అవకాశముంది. ముఖ్యంగా ఇటీవల వచ్చిన వరదల్లో బాధితులకు సహాయంతో పాటు, విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యపై వైసీపీ ప్రభుత్వం కూటమి సర్కార్‌ను నిలదీసే సూచనలున్నాయి.



కవులు సరికొత్త సృజన చేయాలి

- సమాజం ఒంటరితనంలోకి పోవడం ప్రమాదకరం
- తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనందాచారి
- ఘనంగా తెలంగాణ సాహితి దశాబ్ది ఉత్సవాలు

విశ్వంభర, నల్లగొండ: సమాజం సమూహం నుండి చీలి ఒంటరితనంలోకి వెళ్ళిపోవటం చాలా ప్రమాదకరం అని, కవులూ, రచయితలూ స్తబ్ధత నుండి బయటపడి సరికొత్త సృజనకు ఉపక్రమించాలని , అందుకోసం సమాజాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె .ఆనందాచారి అన్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు నల్లగొండ జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ భవన్ లో తెలంగాణ సాహితి ఉమ్మడి నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాహితి దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సాహిత్య సదస్సు నిర్వహించారు. ఈ సభకు తెలంగాణ సాహితీ ఉమ్మడి నల్లగొండ జిల్లా శాఖ అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆనందాచారి మాట్లాడుతూ మనిషి రాను రాను ప్రేమ భావన నుండి వెదొలిగి కాఠిన్యం వైపు ఆలోచించడం ఆందోళనకరమని అన్నారు. సమాజం - సాహిత్యం అనే అంశంపై ప్రధాన వక్తగా పాల్గొన్న ప్రముఖ కవి, రచయిత , పరిశోధకుడు, సుంకిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ అభ్యుదయ సాహిత్యం నుంచి ఇప్పటివరకు వచ్చిన సాహితీ సంస్థలు,వాటి దృష్టి కోణాలు,పరిమితుల గురించి వివరించారు. ఇన్నాళ్లు అణగారిన వారి జీవితాలపై ఆధిపత్యం చేసిన మత దురహంకారం మళ్లీ పడగా విప్పి విజృంభిస్తున్నదని , ఇది సాధారణ ప్రజల జీవితాలకు ప్రమాదం అని, కాబట్టి వాటిని ప్రశ్నించే వైఖరితో రచయితలు,కవులు స్పందించాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులైన యువరచ యితలు ఈ పనికి పూనుకోవాలన్నారు. ఆరు సెషన్లుగా నడచిన ఈ కార్యక్రమంలో స్వీయ కవితల్లో వస్తువుపై జీవకవి మునాస్ వెంకట్, స్వీయ కథల్లో సామాజిక జీవన చిత్రలపై ప్రముఖ కథా రచయిత భూతం ముత్యాలు, స్వీయ గీతాల్లో సామాజిక స్పృహ పై ప్రముఖ గాయకుడు అంబటి వెంకన్న , ఉపన్యసించారు. అనంతరం ప్రముఖ కవి , రచయిత తండు కృష్ణ కౌండిన్య నిర్వహణలో జరిగిన కవి సమ్మేళనంలో కవులందరూ తమ తమ కవితలను వినిపించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా తెలంగాణ సాహితి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మహ్మద్ సేన , ఆత్మీయ అతిథిగా కవి రచయిత మోత్కూరు శ్రీనివాస్ పాల్గొన్నారు. కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులను శాలువాలతో సత్కరించారు. సాయంత్రం ముగింపు సభ తెలంగాణ సాహితి జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్ అధ్యక్షత వహించగా తెలంగాణ సాహితి రాష్ట్ర కార్యదర్శి కె. ఆనందాచారి తెలంగాణ సాహితి దశాబ్ది ఉత్సవాల సందర్భంగా డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన కవితల పోటీలలో ఉమ్మడి జిల్లా (సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి) విద్యార్థులు 147 మంది కవితలను రాశారు. వారిలో ప్రథమ ,ద్వితీయ ,తృతీయ ,. ఐదు కన్సోలేషన్ బహుమతులు గెలుచుకున్న విజేతలకు జ్ఞాపికలను , ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథిగా ప్రముఖ సాహితీ విమర్శకులు డాక్టర్ సాగర్ల సత్తయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అనంతజు మోహనకృష్ణ, ప్రముఖ బాల సాహిత్య వేత్త కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి , యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్ర సైదులు ప్రముఖ కవి గాయకులు ఏ బూసి నరసింహ ,వేముల వెంకటేశ్వర్లు, ప్రముఖ కథా రచయిత శీలం భద్రయ్య ప్రభుత్వ బాలసాహితివేత్త పుప్పాల కృష్ణమూర్తి ఉనికి సాహిత్య వేదిక అధ్యక్షులు బండారు శంకర్ ,సృజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ళ ఆనంద్ , విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు దాసోజు శ్రీనివాసచారి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు లైన్స్ క్లబ్ చాలెంజర్స్ అధ్యక్షులు వనం శ్రీ కిషన్, ప్రముఖ న్యాయవాది యన్.భీమార్జున రెడ్డి, కవులు రచయితలు డాక్టర్ చింతోజు మల్లికార్జున చార్య, తుల శ్రీనివాస్, బాసరాజు యాదగిరి, నాగిరెడ్డి అరుణ జ్యోతి,సభ సమన్వయ కర్తలుగా పుప్పాల మట్టయ్య, బూర్గు గోపికృష్ణ ,గేర నరసింహ, పగిడిపాటి నరసింహ, తరుణోజు భీష్మాచార్య, గార్లు వ్యవహరించారు.

ఏడాదికి ఫ్రీగా రెండు గ్యాస్ సిలిండర్లు

- మహిళలకు నెలకు రూ.2,100
- ఝార్ఖండ్ ఓటర్లపై బీజేపీ వరాల జల్లు

రాంచీ: ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ తమ మేనిఫెస్టోను విడుదల చేసింది. 'గోగో దీదీ పథకం' కింద మహిళలకు ప్రతి నెలా రూ.2,100 ఆర్థిక భరోసా ఇస్తామని తెలిపింది. దీపావళి, రక్షాబంధన్ కానుకగా ఏడాదికి ఉచితంగా రెండు ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లు ఇస్తామని, రూ.500కే గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని ప్రకటించింది. ఝార్ఖండ్ యువతకు 2.87 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలతో సహా 5 లక్షల ఉద్యోగావకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు రాంచీలో బీజేపీ అగ్రనేత, కేంద్ర మంత్రి అమిత్ షా సంకల్ప్ పత్ర పేరిట పార్టీ మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ, కేంద్రమంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, సంజయ్ సేథ్, బీజేపీ ఝార్ఖండ్ అధ్యక్షుడు బాబూలాల్ మరాండీ పాల్గొన్నారు.

'వారిని జైలుకు పంపుతాం'

ఝార్ఖండ్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే పోటీ పరీక్షల పేపర్ లీకేజీలపై సీబీఐ, సిట్ విచారణ జరుపుతామని అమిత్ షా హామీ ఇచ్చారు. పేపర్ లీకేజీకి పాల్పడినవారిని జైలుకు పంపుతామని తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమలు, గనుల కారణంగా నిర్వాసితులైన ప్రజలకు పునరావాసం కోసం కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. సర్నామతపరమైన కోడ్ అంశంపై చర్చించి, తగిన నిర్ణయం తీసుకుంటామని అమిత్ షా హామీ ఇచ్చారు..

'సోరెన్ హయాంలో గిరిజనులకు భద్రత లేదు'

దేశంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైన రాజకీయ పార్టీ బీజేపీయేనని కేంద్ర మంత్రి అమిత్ షా తెలిపారు. మేనిఫెస్టో విషయంలో ఇతర పార్టీల కన్నా బీజేపీ భిన్నంగా ఉంటుందని పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన వాగ్దానాలను విస్మరించకుండా నెరవేరుస్తుందని హామీ ఇచ్చారు. హేమంత్ సోరెన్ ప్రభుత్వ హయాంలో ఝార్ఖండ్‌లోని గిరిజనులకు భద్రత లేదని విమర్శించారు. సంతాల్ పరగణాలో గిరిజనుల సంఖ్య నానాటికీ త గ్గిపోతోందని ఆరోపించారు. "చొరబాటుదారులు ఝార్ఖండ్ వచ్చి ఆడబిడ్డలను ప్రలోభపెట్టి పెళ్లి చేసుకుంటున్నారు. ఇలాంటి వాటిని ఆపకపోతే ఝార్ఖండ్ సంస్కృతి ప్రమాదంలో పడుతుంది. అలాగే ఆడబిడ్డలకు భద్రత ఉండదు. ఝార్ఖండ్‌లో ఈ ఎన్నికలు కేవలం ప్రభుత్వాన్ని మార్చేవే కావు. రాష్ట్ర భవిష్యత్తుకు భరోసా ఇచ్చే ఎన్నికలు. చొరబాటుదారులు, అవినీతిని ప్రోత్సహించే ప్రభుత్వం కావాలా? అభివృద్ధి, సరిహద్దులను కాపాడే మోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కార్ కావాలా? ఝార్ఖండ్‌లో బీజేపీ ప్రభుత్వం త్వరలో ఏర్పడుతుంది. చొరబాటుదారులను తరిమికొడతాం. అందుకు కొత్త చట్టాన్ని తెస్తాం. మహిళల నుంచి లాక్కున్న భూమిని తిరిగి వారికి ఇచ్చేస్తాం. ఝార్ఖండ్ మహిళలకు భద్రత కల్పించడంలో హేమంత్ సోరెన్ విఫలమయ్యారు" అని అమిత్ షా ఆరోపించారు.

'రాష్ట్ర ప్రజలు బీజేపీ హామీలను నమ్మరు'

మరోవైపు, బీజేపీ మేనిఫెస్టోపై జేఎంఎం పార్టీ విమర్శలు గుప్పించింది. "బీజేపీ ఇచ్చిన హామీలను ఝార్ఖండ్ ప్రజలు నమ్మరు. గతంలో బీజేపీ పాలనను రాష్ట్ర ప్రజలు చూశారు. వారి పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందలేదు. మహిళల అక్రమ రవాణా కూడా పెరిగిపోయింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి బొగ్గు రాయల్టీని ఇంకా ఇవ్వలేదు" అని జేఎంఎం నాయకురాలు మహువా విమర్శించారు.

లాహోర్‌లో రికార్డు స్థాయి కాలుష్యం

- ప్రైమరీ స్కూళ్లు వారం రోజులు మూత
- నగరం మొత్తం కమ్ముకున్న పొగమంచు
- ప్రజలు ఇళ్లకే పరిమితం కావాలని ఆదేశం



కరాచీ: ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా కొనసాగుతున్న పాకిస్థాన్ లోని లాహోర్‌లో పరిస్థితులు రోజురోజుకు దారుణంగా మారుతున్నాయి. తాజాగా అక్కడ కాలుష్య తీవ్రత రికార్డు స్థాయికి చేరుకుంది. దీంతో చర్యలకు ఉపక్రమించిన అధికారులు.. ప్రాథమిక పాఠశాలలను వారం రోజుల పాటు మూసివేస్తున్నట్లు ప్రకటించారు. కార్యాలయాలకూ వర్క్-ఫ్రమ్-హోమ్ తప్పనిసరి చేశారు. పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్సులో కాలుష్య తీవ్రత అత్యధికంగా ఉంది. ముఖ్యంగా లాహోర్ నగరం మొత్తం పొగమంచుతో కమ్ముకుపోయింది. దీంతో పౌరులు ఇళ్లకే పరిమితం కావాలని, కిటికీలు కూడా మూసి ఉంచుకోవాలని స్థానిక ప్రభుత్వం తెలిపింది. అత్యంత అవసరమైన ప్రయాణాలకే ప్రాధాన్యం ఇవ్వాలని, చిన్నారులు మాస్కులు తప్పనిసరిగా ధరించే విధంగా చూడాలని తల్లిదండ్రులకు సూచించింది. రాష్ట్రంలో పరిస్థితి ఊహించని విధంగా ఉందని పంజాబ్ ప్రావిన్సు మంత్రి మరియమ్ ఔరంగజేబ్ పేర్కొన్నారు. వాహన కాలుష్యాన్ని తగ్గించే చర్యల్లో భాగంగా ఇంటి నుంచే పనిచేసుకునే వీలు కల్పించాలని కార్యాలయాలకు స్పష్టం చేశారు. నిర్మాణ రంగం తదితర పనులను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించారు. నిబంధనలు పాటించని కర్మాగారాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భారత్‌తో చర్చలు జరపకుండా ఈ సమస్యకు పరిష్కారం లభించదని, దీనిపై పాక్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని మరియమ్ ఔరంగజేబ్ అన్నారు.

చట్టాన్ని అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవు

హోం మంత్రి అనిత

విశ్వంభర, తిరుపతి: సాంకేతికంగా పోలీసు వ్యవస్థను పటిష్ఠం చేస్తామని హోంమంత్రి అనిత తెలిపారు. తిరుపతిలోని పద్మావతి మహిళా వర్సిటీలో ఉమ్మడి చిత్తూరు జిల్లా పోలీసు అధికారులతో హోం మంత్రి సమీక్ష నిర్వహించారు. నాలుగు నెలల కాలంలో సాధించిన పురోగతిపై పోలీస్ అధికారులతో చర్చించారు. మహిళలు, చిన్నారుల దాడులపై ప్రత్యేక సూచనలు చేశారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగదారులపై తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. చట్ట వ్యతిరేక శక్తులపై ఉక్కుపాదం మోపాలని దిశా నిర్దేశం చేశారు. పోలీస్ వ్యవస్థను పటిష్టపరిచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. స్మార్ట్ పోలీసింగ్ చేయాలనే లక్ష్యంతో జిల్లాల నుంచి సీసీ కెమెరాల వివరాలను సేకరిస్తున్నామన్నారు.''నేరాల నియంత్రణ, ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తున్నాం. విజయవాడ వరదల్లో ఎవరు కష్టపడ్డారో ప్రజలకు తెలుసు. మాజీ మంత్రి రోజాకు వీలుంటే క్షేత్రస్థాయి పరిశీలనకు రావచ్చు. రెడ్‌బుక్‌లో తమ పేర్లు ఉన్నాయని వైకాపా నేతలు భుజాలు తడుముకుంటున్నారు. చట్టాన్ని అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవు'' అని హోం మంత్రి స్పష్టం చేశారు.

ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- చెరువులోకి దూసుకెళ్లిన కారు
- ఎనిమిది మంది దుర్మరణం

రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నది. బలరాంపూర్ జిల్లాలో అదుపు తప్పిన కారు చెరువులోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఎనిమిది ప్రాణాలు కోల్పోయారు. శనివారం అర్ధరాత్రి ఈ ప్రమాదం చోటు చేసుకున్నది. సంఘటనా స్థలంలోనే పలువురు ప్రాణాలు కోల్పోగా.. మరికొందరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లుగా పోలీసులు పేర్కొన్నారు. రాజ్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుధా బాగీచా ప్రధాన రహదారిపై ఓ మలుపు వద్ద ఎస్‌యూవీ వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కనే చెరువులోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఆరుగురు సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. డ్రైవర్‌తో పాటు మరొకరు చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతులు లారిమా నుంచి పొరుగునే ఉన్న సూరజ్‌పూర్ జిల్లాకు వెళ్తుండగా ప్రమాదం జరిగిందని పోలీసులు పేర్కొన్నారు. అయితే, వాహనం వేగంగా వెళ్లడంతోనే నియంత్రణ కోల్పోయి చెరువులోకి దూసుకెళ్లినట్లు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వాహనాన్ని క్రేన్ సహాయం బయటకు తీశారు. ప్రమాదం జరిగిన సమయంలో కారులో డ్రైవర్ సహా ఎనిమిది మంది ఉన్నారని పోలీసులు తెలిపారు. మృతుల్లో ఓ మహిళ, మరో చిన్నారి ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

ఆటోలు ఢీ.. ఇద్దరి మృతి.. 9 మందికి తీవ్ర గాయాలు

విశ్వంభర, ఆదోని: కర్నూలు జిల్లా ఆదోని మండలం గణేకల్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు ఆటోలు ఢీ కొన్న ఘటనలో ఇద్దరు మృతి చెందగా.. 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులు కర్ణాటకలోని బళ్లారికి చెందిన రత్నాబాయ్, చిత్రదుర్గ చెందిన ఈసన్నగా గుర్తించారు. ఘటనా స్థలికి చేరుకున్న పెద్ద తుంబలం పోలీసులు బాధితులను ఆదోని ఏరియా ఆస్పత్రికి తరలించారు.

రెండో స్థానానికి పడిపోయిన భారత్

ముంబయి: న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్ ఓటమి భారత్.. మూడోసారి ఫైనల్‌కు చేరుకుందామనే ఆశలకు గండికొట్టేలా ఉంది. ఈ సిరీస్ ముందు వరకు డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టిక-లో అగ్రస్థానంలో ఉన్న టీమ్‌ఇండియా.. ఇప్పుడు 0-3 తేడాతో సిరీస్‌ను కోల్పోవడంతో రెండో స్థానానికి పడిపోయింది. ప్రస్తు-తం ఆస్ట్రేలియా 62.50 శాతంతో తొలి స్థానానికి చేరింది. భారత్ 58.33 శాతంతో సెకండ్ ప్లేస్‌లో ఉంది. శ్రీలంక (55.56) మూడో స్థానంలో ఉంది. భారత్‌పై టెస్టు సిరీస్‌ను నెగ్గిన కివీస్ 54.55 శాతంతో నాలుగుకు చేరింది. ఆ తర్వాత దక్షిణాఫ్రికా 54.17 శాతంతో ఐదులో కొనసాగుతోంది.

ఆసీస్ పర్యటన అత్యంత కీలకం..

వరుసగా మూడు టెస్టుల్లో ఓడిపోవడం.. ఇతర జట్లూ ముందుకు దూసుకురావడంతో భారత్‌కు కఠిన సవాల్ ఎదురుకానుంది. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో భాగంగా టీమ్‌ఇండియా ఆసీస్‌తో ఐదు టెస్టుల్లో తలపడనుంది. డబ్ల్యూటీసీ సైకిల్‌లో భారత్‌కు ఇదే చివరి సిరీస్. కనీసం 4 టెస్టుల్లో గెలిచి.. మరొక దానిని డ్రాగా ముగించాల్సి ఉంటుంది. ఒక్కటి ఓడినా.. ఫైనల్ అవకాశాలు మరింత సంక్లిష్టంగా మారడం ఖాయం.

మూడో టెస్టూ కివీస్‌దే.. భారత్ తొలిసారి వైట్‌వాష్

ముంబయి:

మూడో టెస్టులోనూ భారత బ్యాటర్లు చేతులెత్తేశారు. 147 పరుగుల లక్ష్య ఛేదనలో టీమ్‌ఇండియా 121 పరుగుల-కే ఆలౌటైంది. దీంతో న్యూజిలాండ్ 25 పరుగుల తేడాతో విజయం సాధించింది. మూడు టెస్టుల సిరీస్‌లో భారత్ వైట్‌వాష్ కావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అజాజ్ పటేల్ (6/57), గ్లెన్ ఫిలిప్స్ (3/42), మాట్ హెన్రీ (1/10) దెబ్బకు భారత్ కుప్పకూలింది. అజాజ్ తొలి ఇన్నింగ్స్‌లోనూ ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. భారత బ్యాటర్లలో రిషభ్ పంత్ (64) మినహా ఎవరూ రాణించలేదు. మూడు టెస్టుల సిరీస్‌ను కివీస్ 3-0 తేడాతో కైవసం చేసుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ 235 పరుగులు చేయగా.. భారత్ 263 పరుగులకు ఆలౌటైంది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో కివీస్ 174 పరుగులు చేసింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా అజాజ్ పటేల్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును విల్ యంగ్ సొంతం చే-సుకున్నారు.

మరికొన్ని విశేషాలు..

ఇంటా బయటా న్యూజిలాండ్ వరుసగా మూడు టెస్టుల్లో గెలవడం ఇదే తొలిసారి. భారత్‌ను వైట్‌వాష్ చేసిన నాలుగో జట్టు కివీస్. అంతకుముందు ఇంగ్లండ్, ఆస్ట్రేలి-యా, వెస్టిండీస్ చేతిలో భారత్‌కు వైట్‌వాష్ తప్పలేదు.అత్యల్ప లక్ష్యాన్ని న్యూజి-లాండ్ కాపాడుకోవడం ఇది రెండోసారి. ఇప్పుడు 147 పరుగుల టార్గెట్‌ను భారత్ ఛేదించలేకపోయింది. అంతకుముందు ఇంగ్లండ్‌పై (1978) 137 పరుగులను కివీస్ కాపాడుకుంది. ఓ టెస్టులో 200 కంటే తక్కువ టార్గెట్‌ను ఛేదించడంలో భారత్ విఫలం కావడం ఇది నాలుగోసా-రి. 1997లో విండీస్‌పై 120 పరుగులను కూడా ఛేదించలేకపోయింది. ఒకే టెస్టులో ఇద్దరు బౌలర్లు రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ ఐదేసి వికెట్ల ప్రదర్శన చేయడం విశేషం. భారత బౌలర్ రవీంద్ర జడేజా, కివీస్ స్పి-న్నర్ అజాజ్ పటేల్ ఈ ప్రదర్శన చేశారు. స్వదేశంలో వైట్‌వాష్ అయిన మూడో కెప్టెన్ రోహిత్ శర్మ. అంతకుముందు గుండప్ప విశ్వనాథ్ (1980), సచిన్ తెం-దూల్కర్ (2000) కెప్టెన్లుగా సిరీస్‌లను కోల్పోయారు.

డబ్ల్యూటీసీ ఫైనల్ బరిలో ఐదు జట్లు..
ఏ జట్టుకెన్ని అవకాశాలు?

ముంబయి: న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌లో టీమ్‌ఇండియాకు వైట్‌వాష్ తప్ప-లేదు. ముంబయిలో జరిగిన మూడో టెస్టులో విజ-యానికి చేరువైన భారత్.. చివరకు 25 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. దీంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో టీమ్‌ఇండియా అగ్రస్థానాన్ని కోల్పోయింది. అంతేకాకుండా డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలను మరింత సంక్లిష్టం చేసుకుంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా (62.50 శాతం) టాప్‌లో ఉంది. భారత్ (58.33 శాతం), శ్రీలంక (55.56 శాతం), న్యూజిలాండ్ (54.55 శాతం), దక్షిణా-ఫ్రికా (54.17 శాతం) వరుసగా తర్వాతి స్థానా-ల్లో ఉన్నాయి. ఈ ఐదు జట్లు డబ్ల్యూటీసీ ఫైనల్ చేరడానికి అవకాశాలున్నాయి. ఏ జట్టుకు ఎన్ని మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి, ఎన్ని విజయాలు సాధిస్తే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా ఫైనల్ చేరతాయో ఓ లుక్కేద్దాం.

ఆస్ట్రేలియా..

ప్రస్తుతం డబ్ల్యూటీసీ టేబుల్‌లో అగ్రస్థానంలో ఉన్న ఆస్ట్రేలియా.. ఇంకా ఏడు టెస్టులు ఆడాల్సి ఉంది. స్వదేశంలో భారత్ ఐదు టెస్టులు (బోర్డర్-గావస్కర్ ట్రోఫీ) ఆడనుంది. తర్వాత రెండు టెస్టుల సిరీస్ కోసం శ్రీలంక పర్యటనకు వెళ్లనుం-ది. ఆసీస్ ఈ ఏడు మ్యాచ్‌ల్లో ఐదు విజయాలు సాధిస్తే ఇతర జట్ల ఫలితాలతో సంబంధం లేకుండా ఫైనల్‌కు చేరుతుంది.

భారత్..

ప్రస్తుత టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఇంకా ఐదు మ్యాచ్‌లే ఆడాల్సి ఉంది. నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియాతో బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ప్రారంభం-కానుంది. ఆసీస్ వేదికగా జరిగే ఈ ఐదు మ్యాచ్‌ల సిరీస్ భారత్‌కు సవాలుగా మారింది. టీమ్‌ఇం-డియా డబ్ల్యూటీసీ ఫైనల్ చేరాలంటే ఈ సిరీస్‌ను 4-0తో కైవసం చేసుకోవాలి. అంటే నాలుగు మ్యా-చ్‌ల్లో తప్పక విజయం సాధించడంతోపాటు మరో మ్యాచ్‌లో విజయం సాధించకపోయినా కనీసం డ్రా చేసుకోవాలి. ఆసీస్‌ను సొంత గడ్డపై 4-0తో ఓడించడం అంత తేలికైన విషయం కాదు.

శ్రీలంక..

శ్రీలంక ఇటీవల న్యూజిలాండ్‌పై రెండు టెస్టుల సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుని డబ్ల్యూటీసీ ఫైనల్ రేసులోకి వచ్చింది. లంక ఈ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో ఇంకా నాలుగు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇందులో రెండు మ్యాచ్‌లు సౌ-తాఫ్రికాలో, రెండు మ్యాచ్‌లు స్వదేశంలో ఆస్ట్రే-లియాతో ఆడనుంది. ఈ నాలుగు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధిస్తేనే శ్రీలంక ఫైనల్ చేరుతుంది.

న్యూజిలాండ్..

శ్రీలంక చేతిలో ఘోర ఓటమి చవిచూసిన కివీస్.. భారత్‌తో టెస్టు సిరీస్‌ను 3-0తో కైవసం చేసుకుని డబ్ల్యూటీసీ ఫైనల్ రేసులోకి దూసుకొచ్చింది. న్యూజిలాండ్ ఈ డబ్ల్యూటీసీలో ఇంకా మూడు మ్యాచ్‌లే ఆడాల్సి ఉంది. నవంబర్‌లో ఇంగ్లాం-డ్‌తో మూడు టెస్టుల సిరీస్‌లో కివీస్ తలపడనుం-ది. ఈ మూడింట కచ్చితంగా గెలవడంతో ఇతర జట్ల ఫలితాలూ అనుకూలిస్తే న్యూజిలాండ్ ఫైనల్ చేరడానికి అవకాశాలున్నాయి.

సౌతాఫ్రికా..

బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్‌ను సౌతాఫ్రికా 2-0తో కైవసం చేసుకుని డబ్ల్యూటీసీ టేబుల్‌లో టాప్--5లోకి వచ్చింది. సఫారీలు ఇంకా నాలుగు టెస్టులు ఆడాల్సి ఉంది. శ్రీలంక, పాకిస్థా-న్‌తో రెండేసి టెస్టులు ఆడనున్న దక్షిణాఫ్రికా ఈ నాలుగు మ్యాచ్‌ల్లోనూ తప్పక విజయం సాధించాలి. అలా జరిగితే ఏ జట్టు ఫలితాలతో సంబంధం లేకుండా ఫైనల్ చేరుతుంది. అయితే, ఇవన్నీ స్వదేశంలో ఆడనుండటం ఆ జట్టుకు కలి-సొచ్చే అంశం.

రెండేండ్లలో ఫిఫా వరల్డ్ కప్.. మెస్సీ డౌటేనా?



అర్జెంటీనాः రెండేండ్లలో ఫుట్‌బాల్ పెద్ద పండుగ రాబోతోంది. ఇప్పటికే క్వాలిఫయర్ మ్యాచ్‌లు పూర్తికావడంతో అన్ని జట్లు ఫిఫా వరల్డ్ కప్ కోసం సన్నద్ధమవుతున్నాయి. ఈ మెగా టోర్నీలో అర్జెంటీనా డిఫెండింగ్ చాంపియన్‌గా ఆడనుంది. అయితే.. ఆ జట్టుకు 2022లో ట్రోఫీ అందించిన కెప్టెన్ లియోనల్ మెస్సీ వరల్డ్ కప్ ఆడడంపై సందేహాలు నెలకొన్నా-యి. ఇదే విషయంపై మెస్సీ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'మా జట్టు వరల్డ్ కప్ కోసం సిద్ధమవుతోంది. అయితే.. అందుకు చాలా సమయం ఉంది. ఫుట్‌బాల్‌లో అప్పటివ-రకూ ఏదైనా జరగొచ్చు. అందుకని నేను ఎక్కువగా ఆలోచించడం లేదు. ప్రతిరోజు ఆటను ఆస్వాదించడంపైనే నా దృష్టంతా ఉంది' అని మెస్సీ వరల్డ్ కప్ ఆడడంపై స్పందించాడు. ప్ర-స్తుతం మెస్సీకి 37 ఏండ్లు. మరో రెండేండ్లలో 39కి చేరుకుంటాడు. అయితే.. ఫిట్‌నెస్ రీత్యా మున-పటిలా మైదానంలో చురుకుగా కదలడం కష్టమే. ఈ విషయం తెలిసిన మెస్సీ వరల్డ్ కప్ ఆడడంపై స్పష్టత ఇవ్వలేకపోతున్నాడు. ఈమధ్య మెస్సీ గురించిన కొన్ని కథనాలు వైరల్ అవుతున్నాయి. రిటైర్మెంట్ తర్వాత అతడు కోచ్ అవతారం ఎత్తడం పక్కా అంటున్నారు కొందరు. అయితే.. మెస్సీ మాత్రం అందరిలా తాను కోచ్ అవ్వను అంటూ పెద్ద షాకిచ్చాడు. 'రిటైర్మెంట్ తర్వాత కోచ్ అవ్వడం నాకు ఇష్టం లేదు. వీడ్కోలు పలికాక ఏం చేయాలనే విషయం గురించి నాకు ఇప్పటికైతే ఐడియా లేదు. అయితే.. భవిష్యత్ గురించి ఆందోళన చెందకుండా.. రోజువారీ జీవితాన్ని ఆస్వాదిస్తా-ను. అందుకని ఫుట్‌బాల్ ఆడడం, సాధన చేయడం, జట్టు సభ్యులతో నవ్వుతూ ఉండడం.. ప్రస్తుతానికి ఇవే నా ప్రాధమ్యాలు' అని మెస్సీ వెల్లడించాడు. నిరుడు సంచలన ప్రదర్శన చేసిన మెస్సీ పలు అవా-ర్డులు కొల్లగొట్టాడు. 'బెస్ట్ ఫిఫా మెన్స్ ఫుట్‌బాలర్' అవార్డుతో పాటు రికార్డు స్థాయిలో ఎనిమిదోసారి 'బాలెన్ డిఓర్' అవార్డును గెలుచు-కున్నాడు. ఖతార్‌లో జరిగిన ఫిఫా వరల్డ్ కప్‌లో మెస్సీ అదరగొట్టాడు. లూసెయిల్ స్టేడియంలో జరిగిన ఫైనల్లో షూటౌట్‌లో 4-2తో ఫ్రాన్స్‌ను ఓడించింది. తన మార్క్ కెప్టెన్సీతో రెండోసారి అర్జెంటీనాను ఫైనల్‌కు తీసుకెళ్లాడు. హోరాహోరీగా సాగిన టైటిల్ పోరులో మెస్సీ రెండు గోల్స్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. దాంతో, 36 ఏళ్ల తర్వాత మళ్లీ అర్జెంటీనా ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించింది. ఆ క్షణంతో 35 ఏండ్ల మెస్సీ వరల్డ్ కప్ కల కూడా నెరవేరింది. మెగా టోర్నీ అనంతరం మెస్సీ పారిస్ సెయింట్ జర్మనీని వీడి మియామి క్లబ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నాడు.

ప్రీమియం ఉత్పత్తులవైపే వినియోగదారుల చూపు

ఇ- కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల విక్రయాల జోరు

ముంబయి: పండగ సీజన్‌లో ఇ- కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల విక్రయాలు జోరందుకున్నాయి. దీపావళి సందర్భంగా ప్రకటించిన సేల్‌లో టెలి-విజన్, స్మార్ట్‌ఫోన్లు సహా ప్రీమియం ఉత్పత్తులకు డిమాండ్ బాగా పెరిగిందని అమెజాన్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ సౌరభ్ శ్రీవాస్తవ తెలిపారు. యాపిల్ ఐప్యాడ్ విక్రయాలు 10 రెట్లు పెరగ్గా, శాంసంగ్ ట్యాబ్లెట్‌లలో ఐదు రెట్ల వృద్ధి నమోదైనట్లు వెల్ల-డించారు. పీటీఐతో మాట్లాడుతూ.. ప్రీమియం ఉత్పత్తులవైపు ప్రజలు మక్కువ చూపుతున్నారని శ్రీవాస్తవ తెలిపారు. టెలివిజన్లు, ఫ్యాషన్, గేమింగ్ ల్యాప్‌ట్యాప్‌లు, గృహోపకరణాలు.. ఇలా అన్నిం-టిల్లోనూ ప్రీమియం వాటినే ఎంచుకుంటున్నార-న్నారు. ఈ విక్రయాలు కేవలం అగ్ర నగరాలకే పరిమితం కాలేదని పేర్కొన్నారు. మొత్తం విక్ర-యాల పెరుగుదలలో లార్జ్ స్క్రీన్ టీవీలే 30 శాతం ఉన్నాయని, వార్షిక ప్రాతిపదికన ఈ విభాగంలో 10 రెట్ల వృద్ధి నమోదైందని వెల్లడించారు.ఇక ట్యాబ్లెట్ల విషయానికొస్తే.. యాపిల్ కంపెనీ విక్ర-యాలు 10 రెట్లు పెరగ్గా, శాంసంగ్ ట్యాబ్లెట్లు 5 రెట్లు పెరిగాయి. రిఫ్రిజిరేటర్లు, ఏసీల విక్రయాల్లో వార్షిక ప్రాతిపదికన 30శాతం వృద్ధి నమోదైంది. వాచ్‌లు, సౌందర్య ఉత్పత్తులు, నగలు, హ్యాండ్ బ్యాగ్‌ల విభాగాల్లో విక్రయాలు ఏకంగా 400 శాతం పెరిగాయి. ఏడాది క్రితం ఇదే పండగ సేల్‌లో విక్రయించిన ఉత్పత్తులతో పోలిస్తే 20శాతం వృద్ధి నమోదైంది. గతంలో ఎన్నడూ లేనంతగా ఫెస్టివల్ సేల్‌లో 140 కోట్ల మంది యూజర్లు ప్లాట్‌ఫామ్‌ను సందర్శించారని అమెజాన్ వెల్లడించింది. వీరిలో 85 శాతం కంటే ఎక్కువ మంది నాన్- మెట్రో నగరాల నుంచే రావడం గమనార్హం. పండగ సేల్‌లో ప్రైమ్ చందాదారుల్లో 70 శాతం మంది టైర్- 2, టైర్- 3 నగరాలకు చెందిన వారే ఉన్నారని అమెజాన్ ఓ ప్రకటనలో తెలిపింది.

ఈవీల కంటే హైబ్రిడ్ వాహనాల వైపే మొగ్గు

గ్రాంట్ థోర్న్‌టన్ భారత్ సర్వే వెల్లడి

దిల్లీ: భారతీయ వాహన రంగంలో విని-యోగదార్లు విలాసంతో పాటు స్థిరమైన మొబిలిటీ ప్రత్యామ్నాయాలను రెండింటినీ అన్వేషిస్తున్నారని గ్రాంట్ థోర్న్‌టన్ భారత్ సర్వే వెల్లడించింది. 'షిఫ్టింగ్ గేర్స్: అండ-ర్‌స్టాండింగ్ ప్యాసింజర్ వెహికల్ మార్కెట్ ట్రెండ్స్' పేరుతో నిర్వహించిన ఈ సర్వేలో దేశ వ్యాప్తంగా 3,500 మంది అభిప్రా-యాలను పరిగణనలోకి తీసుకుంది. ఇందులో 85 శాతం మంది ప్రీమియం మోడళ్లపై ఆసక్తి చూపించారు. విద్యుత్ వాహనాల (ఈవీల) కంటే హైబ్రిడ్ వా-హనాలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొ-న్నారు. సర్వే ప్రకారం..40 శాతం మంది హైబ్రిడ్ వాహనాలను ఎంపిక చేసుకుం-టామన్నారు. 17 శాతం మంది మాత్రమే ఈవీలను ఇష్టపడుతున్నారు. 34 శాతం మంది ఇంకా పెట్రోల్ వాహనాలకు మొగ్గు చూపుతున్నారు. వాహన తయారీ సంస్థలు అటు హైబ్రిడ్ వాహనాలు, ఇటు విద్యుత్ వాహనాలను వినియోగదార్ల అంచనా-లకు అనుగుణంగా తయారు చేయాల్సి ఉంది. స్థిరమైన వాహన పరిశ్రమ భవి-ష్యత్‌కు సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉంది. అడ్వాన్స్‌డ్ భద్రతకు కూడా విని-యోగదార్లు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. వినియోగదార్ల అభిరుచులకు తగ్గట్టుగా.. మార్కెట్‌లో వస్తున్న పరిస్థితులకు, విని-యోగదార్ల అభిరుచులకు అనుగుణంగా తయారీ సంస్థలు మారాల్సిన అవసరం ఉందని గ్రాంట్ థోర్న్‌టన్ భారత్ పా-ర్ట్‌నర్, ఆటో, ఈవీ ఇండస్ట్రీ లీడర్ సాకేత్ మెహ్రా వెల్లడించారు. వార్షిక విక్రయా-ల్లో 30-40 శాతం విక్రయాలు పండుగ సీజన్‌లో జరుగుతాయని, ఇప్పుడు భారత వాహన పరిశ్రమ గడ్డు పరిస్థితులు ఎదు-ర్కొంటోందని పేర్కొన్నారు. ఇన్వెంటరీ స్థాయిలు అధికంగా ఉండటం, వాతా-వరణ అంతరాయాలు, ప్రాంతీయ ఎన్ని-కలు వంటివి ఈ ఏడాది వాహన విక్ర-యాల వృద్ధికి ఆటంకం కలిగించాయని తెలిపారు. యుటిలిటీ వాహన (యూవీ), స్పోర్ట్స్ యుటిలిటీ వాహన (ఎస్‌యూవీ) విభాగాలు వార్షికంగా 13 శాతం వృద్ధి సాధిస్తున్నాయని, ప్రయాణికుల వాహన (పీవీ) విక్రయాల్లో వీటి వాటా 65 శాతంగా ఉందని పేర్కొన్నారు. 2024 సెప్టెంబరు నాటికి ఇన్వెంటరీ స్థాయిలు 7.9 లక్షల యూనిట్లు (రూ.79,000 కోట్లు) ఉన్నాయని.. ఇది పరిశ్రమలకు సవాలుగా మారిందన్నారు.

85 లక్షల వాట్సప్ ఖాతాలపై నిషేధం!

ఐటీ రూల్స్ ఉల్లంఘనే కారణం

ముంబయి: మెటా ఆధ్వర్యంలోని ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ పెద్దఎత్తున భారతీయ ఖాతాలపై నిషేధం విధించింది. ఐటీ రూల్స్ 2021 ఉల్లంఘన, వాట్సప్‌ను దుర్వినియోగం చేస్తున్న కారణంగా ఈ చర్యలకు దిగింది. ఒక్క సెప్టెంబర్‌లో-నే ఏకంగా 85 లక్షల ఖాతాలను బ్యాన్ చేసినట్లు వెల్లడించింది. వీటిలో 16,58,000 ఖాతాలపై ఎలాంటి ఫిర్యాదులూ అందక-పోయినప్పటికీ, ఐటీ నిబంధనలను అతిక్రమించినందున చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేసింది. భారత్‌లో వాట్సప్‌కు 600 మిలియ-న్లకుపైగా వినియోగదారులు ఉన్నారు. తన ప్లాట్‌ఫామ్ నిబంధ-నల్ని ఉల్లంఘించినందుకు గానూ వాట్సప్ ఈ తరహా చర్యలు తీసుకుంటోంది. మోసం లేదా తప్పుడు సమాచారం చేరవేతకు బల్క్, స్పామ్ మెసేజులు పంపే యూజర్లపై చర్యలకు దిగుతోంది. స్థానిక చట్టాలకు వ్యతిరేకంగా అక్రమ కార్యకలాపాలకు పాల్ప-డినా వాట్సప్ చర్యలు తీసుకుంటోంది. ఇదిలా ఉండగా.. వాట్సప్ ఆగస్టులో 84.58లక్షల ఖాతాలపై నిషేధం విధించిన విషయం తెలిసిందే. వాటిలో కూడా 16,61,000 ఖాతాలకు యూజర్ల నుంచి ఎలాంటి ఫిర్యాదులూ రాకుండానే నిబంధనల ఉల్లంఘన కారణంతో తొలగించినట్లు పేర్కొంది.

రూ. 25వేల కోట్ల అమెజాన్ షేర్లను విక్రయించిన బెజోస్

ప్రపంచ కుబేరుల్లో రెండో స్థానం

వాషింగ్టన్: అమెజాన్ వ్యవస్థాపకు-డు జెఫ్ బెజోస్ తన ఈ- కామర్స్ ప్లా-ట్‌ఫామ్‌కు సంబంధించిన మరో ప్రధాన వాటాను విక్రయించారు. అమెజాన్ కు చెందిన రూ.25 వేల కోట్ల (3 బిలియన్ డాలర్లు) విలువైన షేర్లను విక్రయించారని కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. దీంతో ఇప్పటివరకు ఆయన అమెజాన్‌లో మొత్తంగా 13 బిలియన్ డాలర్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. అంటే 16 మిలి-యన్లకు పైగా షేర్లను అమ్మారని కంపెనీ ఫైలింగ్‌లో వెల్లడించింది. అమెజాన్ ఇటీవలే ప్రకటించిన మూడో త్రైమాసిక ఫలితాల్లో మార్కెట్ అంచనాలకు మించి మెరుగైన వృద్ధిని కనబర్చింది. దీంతో కంపెనీ షేర్లు బాగా రాణించాయి. ఒక్కో షేరు విలువ 200 డాలర్లను తాకింది. అమెజాన్ షేర్లు గతేడాది కంటే 40 శాతం కంటే ఎక్కువ లాభపడ్డాయి. ఫలితంగా బెజోస్ సంపద పెరిగింది. దీంతో ఆయన ప్రపంచ కుబేరుల జాబితాలో రెండో స్థానంలో నిలిచారు. మొదటి స్థానంలో ఎలాన్ మస్క్ ఉన్నారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ ఇండెక్స్ ప్రకారం.. ప్రస్తుతం 262 బిలియన్ డాలర్ల నికర సంపదతో ఎలాన్ మస్క్ అగ్రస్థానం-లో ఉన్నారు. జెఫ్ బెజోస్ సంపద విలువ 222 బిలియన్ డాలర్లుగా ఉంది. వార్షిక ప్రాతిపదికన 42.8 బిలియన్ డాలర్లు పెరిగింది. మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ 201 బిలియన్ డాలర్లతో మూడో స్థానానికి పరిమితమయ్యారు.

బంగ్లాదేశ్‌కు అదానీ పవర్ ఆల్టిమేటం

ముంబయి: పొరుగు దేశం బంగ్లాదేశ్‌కు అదానీ పవర్ గట్టి షాక్ ఇచ్చింది. బకాయిలు చెల్లించక-పోవడంతో బంగ్లాదేశ్‌కు విద్యుత్ సరఫరా తగ్గిం-చిన అదానీ పవర్.. బకాయిల చెల్లింపునకు గడువు పెట్టింది. ఈ నెల ఏడో తేదీ లోగా బకాయిలు చెల్లిం-చకుంటే విద్యుత్ సరఫరా నిలిపేస్తామని ఆల్టిమేటం జారీ చేసింది. ప్రస్తుతం అదానీ పవర్ సంస్థకు బం-గ్లాదేశ్ ప్రభుత్వం రూ.7,200 కోట్లు (850 మిలియన్ డాలర్లు) బకాయి ఉంది. ఈ బకాయి చెల్లింపు విషయమై బంగ్లాదేశ్ ప్రభుత్వ ఆధీనంలోని బంగ్లాదేశ్ పవర్ డెవలప్ మెంట్ బోర్డుకు, అదానీ పవర్‌కు మధ్య ఏమైనా సెటిల్మెంట్ జరిగిందా? అన్న విషయమై క్లారిటీ మిస్ అయ్యింది. బకాయిలు చెల్లించడం-తోపాటు సెక్యూరిటీ ఆఫ్ పేమెంట్ కోసం సుమారు రూ.1500 కోట్ల (170 మిలియన్ డాలర్లు)కు అక్టోబర్ 31 లోగా లెటర్ ఆఫ్ క్రెడిట్ అందజేయాలని బంగ్లా-దేశ్ పవర్ డెవలప్ మెంట్ బోర్డుకు అదానీ పవర్ డెడ్ లైన్ పెట్టింది. కృషి బ్యాంకు ద్వారా లెటర్ ఆఫ్ క్రెడిట్ జారీ చేసేందుకు చర్యలు చేపట్టింది. కానీ ఇది పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ లో భాగం కాదని బీపీడీబీ వర్గాలు తెలిపాయి. డాలర్ల కొరత వల్ల విద్యుత్ బకాయిలు చెల్లించక పోవడానికి మరో కారణం అని ఆ వర్గాల కథనం. ఫలితంగా అక్టోబర్ 31 నుంచి జార్ఖండ్‌లోని గొడ్డా పవర్ ప్లాంట్ నుంచి 1496 మెగావాట్ల విద్యుత్ బదులు 724 మెగావాట్ల విద్యుత్ సరఫరా చేసింది. ఇటీవల రాజకీయ సంక్షోభంలో చిక్కుకు-న్న బంగ్లాదేశ్ లో ఆర్థిక సమస్యలు కూడా ఉన్నట్లు కనిపిస్తున్నది.

వారెన్ బఫెట్ చేతిలో రూ.27.30 లక్షల కోట్ల నగదు

ఒమాహా (యూఎస్): అంతర్జాతీయ స్టాక్ మార్కెట్ దిగ్గజం వారెన్ బఫెట్ చేతిలో ప్రస్తుతం 325 బిలియన్ డాలర్లకు (సుమారు రూ.27.30 లక్షల కోట్లు) పైగా నగదు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాదిలో యాపిల్, బ్యాంక్ ఆఫ్ అమెరికా షేర్లను బఫెట్ సంస్థ బెర్క్‌షైర్ హాథవే క్రమంగా విక్రయిస్తుండటంతో ఆయన ఖాతాకు నగదు జమ అవుతూ వస్తోంది. ఐఫోన్‌ల తయారీ సంస్థ యాపిల్‌లో గత త్రైమాసికం(జులై-సెప్టెంబరు)లో అధికంగా షేర్లను బెర్క్‌షైర్ విక్రయించింది. గత ఏడాది ఆఖరుకు యాపిల్‌లో 174.3 బి.డాలర్ల విలువైన షేర్లను బెర్క్‌షైర్ కలిగి ఉండగా, ఈ ఏడాది సెప్టెంబరు ఆఖరుకు 69.9 బి.డాలర్లకు పరిమితమయ్యా-యి. ఈ ఏడాదిలో యాపిల్ షేర్లను క్రమంగా బెర్క్‌షైర్ విక్రయిస్తూ వచ్చింది. బెర్క్‌షైర్ హాథవే ఆదాయం మాత్రం పెద్దగా మారలేదు. ఏడాది క్రితం 93.21 బి.డాలర్ల ఆదాయం ప్రకటించిన బెర్క్‌షైర్ ఈ ఏడాది 92.995 బి.డాలర్లను నమోదు చేసింది.

ఘనంగా లక్కీ భాస్కర్ విజయోత్సవ సభ

వైవిధ్యభరితమైన చిత్రాలతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ తెలుగులో హ్యాట్రిక్ విజయాన్ని సాధించారు. 'మహానటి', 'సీతారామం' చిత్రాల తర్వాత దుల్కర్ సల్మాన్ తెలుగులో నటించిన చిత్రం 'లక్కీ భాస్కర్'. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మించారు. ప్రతిభగల దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి కథానాయిక. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీత దర్శకుడు. రోజు రోజుకి వసూళ్లను పెంచుకుంటూ సంచలన విజయం దిశగా దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించింది. చిత్ర బృందంతో పాటు ప్రముఖ నిర్మాత దిల్ రాజు, ప్రముఖ దర్శకులు నాగ్ అశ్విన్, హను రాఘవపూడి తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

ఈ వేడుకలో ప్రముఖ నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, " ఒకప్పుడు నన్ను నేను, ఇప్పుడు వంశీలో వెతుక్కుంటున్నాను. లక్కీ భాస్కర్ సినిమా చూసిన తర్వాత నాకు దర్శకుడు వెంకీ అట్లూరిపై చాలా గౌరవం పెరిగింది. ప్రేమ కథలతో దర్శకుడిగా తన ప్రయాణాన్ని మొదలుపెట్టిన వెంకీ, సార్ సినిమా నుంచి రూట్ మార్చాడు. ఈ సినిమాలో తను రాసిన డైలాగ్ లకు, క్యారెక్టర్లను హ్యాండిల్ చేసిన విధానానికి హ్యాట్సాఫ్. దుల్కర్ గారి నటన గురించి ప్రత్యేకంగా చెప్పేదేముంది. తెలుగులో మూడు సినిమాలు మూడు క్లాసిక్స్. జి.వి. ప్రకాష్ మంచి సంగీతం అందించారు. హీరోయిన్ మీనాక్షి చౌదరి కూడా చక్కగా నటించింది. ఈ సినిమా సితార ఎంటర్టైన్మెంట్స్ లో రావడం మరింత సంతోషంగా ఉంది. నేను ఒకప్పుడు చిన్న, మీడియం రేంజ్ సినిమాలు కూడా చేస్తూ ఘన విజయాలు సాధించాను. ఇప్పుడు వంశీ అది మెయింటైన్ చేస్తున్నాడు. అందుకే వంశీలో నన్ను నేను వెతుక్కుంటున్నాను అని చెప్పాను." అన్నారు.

దర్శకుడు నాగ్ అశ్విన్ మాట్లాడుతూ, "నాకు సినిమా వేడుకకు వచ్చినట్టు లేదు. కుటుంబ వేడుకకు వచ్చినట్టు ఉంది. అందరూ నవ్వుతూ ఎంతో సంతోషంగా ఉన్నారు. అందరూ కలిసి ఓ కుటుంబంలా ఈ సినిమా చేసి ఉంటారు. అదే ఈ వేడుకలో కనిపిస్తోంది. నాకు వెంకీ ఎప్పటినుంచో తెలుసు. సినీ పరిశ్రమలో ఎంతో జీవితాన్ని చూశాడు. అందుకే ఇప్పుడు ఇంతమంచి సినిమాలు చేస్తున్నాడు. వెంకీ, దుల్కర్ కలిసి లక్కీ భాస్కర్ చేయడం, అది ఇంతటి విజయం సాధించడం సంతోషంగా ఉంది. మీనాక్షికి మంచి పాత్ర లభించింది. జి.వి. ప్రకాష్ అద్భుతమైన సంగీతం అందించారు. " అన్నారు.

దర్శకుడు హను రాఘవపూడి మాట్లాడుతూ, "తెలుగులో దుల్కర్ ఫస్ట్ హ్యాట్రిక్ కొట్టారు. తొందరగా సెకండ్ హ్యాట్రిక్ స్టార్ట్ చేయాలని కోరుకుంటున్నాను. ఒక సగటు మనిషి మీద సినిమా తీస్తూ, దానిని చాలా పద్ధతిగా చెప్పి, చాలా మంచి సినిమా కింద టర్న్ చేసి, సక్సెస్ ఫుల్ సినిమా చేయడం అనేది కష్టమైన పనే. అది వెంకీ సార్ సినిమాతో స్టార్ట్ చేసి, లక్కీ భాస్కర్ తో ల్యాండ్ అయ్యాడు. వెంకీ సార్ సినిమా నుంచి నచ్చడం మొదలెట్టాడు. ఎందుకంటే తను ముందు చేసిన లవ్ స్టోరీలు లాంటివి చాలామంది చేశారు. కానీ సార్ సినిమాలో ఒక సోషల్ ఇష్యూని తీసుకొచ్చి అంత హృద్యంగా చెప్పడం గ్రేట్. " అన్నారు.

కథానాయకుడు దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ, "శ్రీనాథ్ మాగంటి, మాణిక్ రెడ్డి , శివన్నారాయణ , శశిధర్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, మహేష్, రిత్విక్, బెనర్జీ , సాయి కుమార్ అందరితో కలిసి నటించడం సంతోషంగా ఉంది. సాయి కుమార్ గారి వాయిస్ అనేది ఆయనకు మాత్రమే కాదు, సినీ పరిశ్రమకి బ్లెస్సింగ్. నా చిన్నప్పుడు రాంకీ గారి నటన అంటే ఇష్టం. ఇప్పుడు ఆయనతో కలిసి నటించడమనేది గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. సుమతి పాత్రతో మీనాక్షి అందరి హృదయాల్లో స్థానం సంపాదించుకుంది. సినిమా బ్లాక్ బస్టర్ అని నాకు ఫస్ట్ మెసేజ్ చేసింది జి.వి. ప్రకాష్. వెంకీ-జి.వి ఇద్దరూ డైనమిక్ కాంబో. నిర్మాతలకు జి.వి. ప్రకాష్ లాంటి టెక్నీషియన్స్ కావాలి " అన్నారు.

కథానాయిక మీనాక్షి చౌదరి మాట్లాడుతూ, " టీం అందరం ఎంతో కష్టపడి పని చేశాము. ఆ కష్టానికి తగ్గ ఫలితంగా ప్రేక్షకుల నుంచి లభిస్తున్న స్పందన చూసి ఎంతో సంతోషంగా ఉంది. దుల్కర్ తో కలిసి నటించడం ఆనందంగా ఉంది. " అన్నారు.

చిత్ర దర్శకుడు వెంకీ అట్లూరి మాట్లాడుతూ, " నేను నటుడిగా ఉన్నప్పుడు చంద్రశేఖర్ యేలేటి సినిమా కోసం హను నన్ను ఆడిషన్ చేశారు. అలాగే లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ అప్పుడు నాగి నన్ను ఆడిషన్ చేశాడు. ఇప్పుడు మేము ముగ్గురం దుల్కర్ గారితో సినిమాలు చేసి హిట్లు కొట్టాం. లక్కీ భాస్కర్ తో పాటు దీపావళికి విడుదలైన సినిమాలన్నీ విజయవంతంగా ప్రదర్శితమవుతున్నాయి. ఒక మంచి సినిమా చూసిన ఫీలింగ్ మనతో లైఫ్ లాంగ్ ఉంటుంది. అందుకే ఒకేసారి మూడు మంచి సినిమాలు వచ్చినా ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. అందరూ సినిమాలో సెట్లు సహజంగా ఉన్నాయని మాట్లాడుకుంటున్నారంటే దానికి కారణం నా ప్రొడక్షన్ డిజైనర్ బంగ్లాన్. రూపాయి గురించి ఆలోచించకుండా పేరు గురించి మాత్రమే ఆలోచించి ఎక్కడా రాజీ పడకుండా ఖర్చు పెట్టారు నాగవంశీ . " అన్నారు.

ప్రముఖ నటుడు సాయి కుమార్ మాట్లాడుతూ, "దుల్కర్ ఎంతో డెడికేషన్ ఉన్న యాక్టర్. తెలుగు మాట్లాడే క్రమంలో ప్రతి చిన్న పదం విషయంలో ఎంతో శ్రద్ధ తీసుకుంటున్నాడు. వెంకీ అట్లూరితో ఎప్పటినుంచో పరిచయం. సార్ తో మా ప్రయాణం మొదలైంది. సార్, లక్కీ భాస్కర్ విజయం సాధించాయి. తదుపరి సినిమాతో హ్యాట్రిక్ విజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఇలాంటి సబ్జెక్టుని తీసుకొని, సామాన్యులకు అర్థమయ్యేలా సినిమా తీయడం దర్శకుడి వెంకీ గొప్పతనం." అన్నారు.

మెగాస్టార్ లాంచ్ చేసిన మట్కా ట్రైలర్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మట్కా' నవంబర్ 14 న థియేటర్లలోకి రానుంది. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ టీజర్, ఫస్ట్, సెకండ్ సింగిల్స్ హ్యుజ్ బజ్ క్రియేట్ చేశాయి. ఆదివారం మెగాస్టార్ చిరంజీవి 'మట్కా' ట్రైలర్ ని లాంచ్ చేశారు. 'సర్కస్ లో బఫూన్స్ ని చూసి జనం అంతా నవ్వుతారు, చప్పట్లు కొడతారు, కానీ ఒక చిన్న కర్ర పట్టుకుని పులుల్ని సింహాల్ని ఆడించేవాడు ఒకడు ఉంటాడు. అలాంటోడే వీడు. రింగ్ మాస్టర్ ' అనే డైలాగ్ తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం గ్రిప్పింగ్ గా సాగింది. డైరెక్టర్ కరుణ కుమార్ గ్రిప్పింగ్ నెరేటివ్ తో మాట్కాని యూనివర్సల్ అప్పీల్ వుండే సినిమాగా ప్రజెంట్ చేశారని ట్రైలర్ చూస్తే అర్థమౌతోంది. ట్రైలర్ కి జీవి ప్రకాష్ కుమార్ అందించిన బీజీఎం ఎమోషన్, యాక్షన్ ని మరింతగా ఎలివెంట్ చేసింది. ఎ కిషోర్ కుమార్ కెమరా వర్క్ బ్రిలియంట్ గా వుంది. నిర్మాణ విలువలు అత్యున్నతంగా వున్నాయి. వింటేజ్ వైజాగ్ ని చాలా అద్భుతంగా చూపించారు. మొత్తానికి ఈ సెన్సేషనల్ ట్రైలర్ మట్కాపై అంచనాలని మరింతగా పెంచింది. హీరో వరుణ్ తేజ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి ఈ సినిమా నచ్చుతుందని నమ్మకం ఉంది. ఫ్యాన్స్ అందర్నీ హ్యాపీ చేసే సినిమా అవుతుంది. ఈ విషయంలో చాలా నమ్మకంగా ఉన్నాను. మట్కా చాలా ఇంపాక్ట్ ఫుల్ స్టోరీ. క్యారెక్టరైజేషన్, వరల్డ్ బిల్డింగ్ చాలా కొత్తగా ఉంటాయి. వాసు క్యారెక్టర్ తో ఆడియన్స్ ట్రావెల్ అవుతారు. ' అన్నారు. హీరోయిన్ మీనాక్షి చౌదరి మాట్లాడుతూ... మట్కా ఒక స్పెషల్ ప్రాజెక్ట్. ఒక కొత్త వరల్డ్ ని క్రియేట్ చేసాం. ఇందులో చాలా మంచి క్యారెక్టర్ చేశాను. 'అన్నారు. డైరెక్టర్ కరుణ్ కుమార్ మాట్లాడుతూ.. 40 ఏళ్ల క్రితం జరిగిన ఒక ట్రూ ఇన్సిడెంట్ ని బేస్ చేసుకుని తీసిన సినిమా ఇది. 40లో వైజాగ్ ఎలా ఉండేది, వైజాగ్ లో మనుషులు ఇలా ఉండేవారు, వైజాగ్ లో జరిగిన కథలు ఎలా ఉండేవి, వాటి మధ్యలో హీరో తాలూకా ప్రస్థానం ఎలా ఉంటుంది, అంతా కూడా ఈ సినిమాలో చూపించడానికి100% నా ప్రయత్నం చేశాను. ఈ సినిమాని పెద్ద విజయం సాధించే దిశగా మీరంతా తీసుకెళ్తారని మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను. ' అన్నారు.

ఇది నాకు బాగా కనెక్ట్ అయిన కథ

"ధూం ధాం" దర్శకుడు సాయికిషోర్ మచ్చా

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "ధూం ధాం". సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. "ధూం ధాం" సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ఈ నెల 8వ తేదీన ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో "ధూం ధాం" సినిమా హైలైట్స్ ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో తెలిపారు డైరెక్టర్ సాయికిషోర్ మచ్చా.

■ నేను శ్రీను వైట్ల గారి దగ్గర వర్క్ చేశాను. ఉషా కిరణ్ మూవీస్ లో ఓ సినిమాకు ప్లాన్ చేశాం. అది కార్యరూపం దాల్చలేదు. ఆ తర్వాత శర్వానంద్ హీరోగా నటించిన శ్రీకారం మూవీకి డైరెక్షన్ టీమ్ ను లీడ్ చేశాను. ఆ తర్వాత త్రిష హీరోయిన్ గా నటించిన బృందా సిరీస్ కు వర్క్ చేశాను. ఇలా మూవీస్ కు వర్క్ చేస్తున్న టైమ్ లో రైటర్ గోపీమోహన్ "ధూం ధాం" సినిమా ప్రాజెక్ట్ గురించి చెప్పారు. కథ నాకు బాగా కనెక్ట్ అయ్యింది. అలా ఈ సినిమా మొదలైంది.

■ మొత్తం షూటింగ్ అమెరికాలో చేయాలని ముందుగా అనుకున్నాం. అయితే అనుమతుల కోసం ఆరు నెలలు ప్రయత్నించినా కుదరలేదు. ఆ తర్వాత యూరప్ లో షూటింగ్ చేద్దామని పోలెండ్ ను సెలెక్ట్ చేసుకున్నాం. అక్కడ చిత్రీకరణ జరిపాం. పోలెండ్ లో కూడా మాకు ఇండియా ఉన్నట్లు భోజన, ఇతర వసతులు కల్పించారు నిర్మాత రామ్ కుమార్.

■ తండ్రీ కొడుకుల మధ్య అనుబంధం నేపథ్యంలో సాగే కథ ఇది. దాంతో పాటు మంచి ప్రేమ కథ ఉంటుంది. తండ్రీ కొడుకుల అనుబంధం కారణంగా వల్ల నాయిక జీవితంలో ఒక అనుకోని ఘటన జరుగుతుంది. దాన్ని సరిదిద్దేందుకు హీరో ఎలాంటి ప్రయత్నం చేశాడు అనేది కథ.

■ హీరో చేతన్ మంచి టాలెంటెడ్ హీరో. అతనిలో నటుడిగా మంచి టైమింగ్ ఉంది. తండ్రి కోసం కొడుకు పడే ఒక ఆరాటాన్ని తన పాత్రలో చూస్తారు. కామెడీ, ఫైట్స్, రొమాంటిక్, ఎమోషనల్..ఇలా ప్రతి సీన్ లో చేతన్ బాగా నటించాడు. హెబా పటేల్ కూడా తన క్యారెక్టర్ లో ఆకట్టుకునేలా నటించింది.

■ "ధూం ధాం" సినిమాలో సాయి కుమార్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ, శివన్నారాయణ, బెనర్జీ, సాయి శ్రీనివాస్, ప్రవీణ్, నవీన్ నేని, గిరిధర్, భద్రమ్ వంటి కాస్టింగ్ ఉంది. వీరితో పాటు రామజోగయ్య శాస్త్రి గారు, గోపీ సుందర్, మంగ్లీ స్క్రీన్ మీద మెరుస్తారు. ఇంతమంది పేరున్న ఆర్టిస్టులు ఉన్నా.. హీరోకున్న ప్రత్యేకత కథలో అలాగే ఉంటుంది. రామజోగయ్య శాస్త్రి సింగిల్ కార్డ్ రాశారు. మంచి మ్యూజిక్ ఇచ్చారు గోపీ సుందర్.

'అమరన్' టీంకు రజనీకాంత్ ప్రశంస

ప్రిన్స్ శివకార్తికేయన్, సాయి పల్లవి నేషన్ ప్లైడ్ బ్లాక్ బస్టర్ 'అమరన్'. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని కమల్ హాసన్, మహేంద్రన్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి నిర్మించారు. నితిన్ ఫాదర్ సుధాకర్ రెడ్డి, సిస్టర్ నిఖిత రెడ్డి ఈ చిత్రాన్ని తెలుగులో శ్రేష్ట్ మూవీస్ బ్యానర్ ద్వారా గ్రాండ్ గా విడుదల చేశారు. ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి ఘన విజయాన్ని సాధించి సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. తాజాగా సూపర్ స్టార్ రజనీకాంత్ 'అమరన్' చిత్రం పై ప్రశంసల జల్లు కురిపించారు. ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా వీక్షించిన రజనీకాంత్.. తన మిత్రుడు కమల్‌హాసన్‌కు ఫోన్ చేసి అభినందించారు. అద్భుతమైన చిత్రాన్ని నిర్మించారని మెచ్చుకున్నారు. హీరో శివకార్తికేయన్, దర్శకుడు రాజ్‌కుమార్ , నిర్మాత ఆర్. మహేంద్రన్, సినిమాటోగ్రాఫర్ సాయిని ప్రత్యేకంగా కలిశారు. సినిమా కథ, కథనం, యాక్టర్స్ పెర్ఫార్మెన్స్ అద్భుతంగా వున్నాయని టీమ్ అందరినీ ప్రశంసించారు.

అందులో నిజం లేదు

షారుక్ ఖాన్ హీరోగా రాజ్‌కుమార్ హిరాణీ తెరకెక్కించిన చిత్రం 'డంకీ' . ఇందులో నటించినందుకు తానేమీ అధిక మొత్తంలో పారితోషికం పొందలేదని నటి **తాప్సీ** తెలిపారు. ''సినీ పరిశ్రమలో ఎంతోకాలం నుంచి కొనసాగుతున్నా. భిన్నమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరించాలని కోరుకుంటా. పారితోషికం విషయంలో నటీనటుల మధ్య వ్యత్యాసం ఉంటుందని అందరికీ తెలుసు. 'జుడ్వా 2', 'డంకీ' ప్రాజెక్టుల్లో నటించినందుకు పెద్ద మొత్తంలో రెమ్యునరేషన్ అందుకున్నానని పలువురు భావిస్తున్నారు. అందులో ఎలాంటి నిజం లేదు. సినీ పరిశ్రమలో హీరోయిన్స్‌ని ఒక్కొక్కరూ ఒక్కో విధంగా చూస్తారు. మా సినిమాలో పెద్ద హీరో ఉన్నాడు. వేరే వాళ్లను ఎంచుకోవాల్సిన అవసరం ఏముంది అన్నట్లు కొంతమంది వ్యవహరిస్తుంటారు. మరికొంతమంది.. మేము మంచి ప్రాజెక్టులు ఇచ్చి మీ కెరీర్‌కు సాయం చేస్తున్నాం డబ్బుదేముంది అన్నట్లు మాట్లాడతారు. ఇలాంటి మాటలపై ప్రతిరోజూ పోరాటం చేస్తున్నా'' అని ఓ ఆంగ్ల వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తాప్సీ తెలిపారు. అదేవిధంగా తమ సినిమాలో హీరోయిన్‌గా ఎవరు నటించాలనే విషయాన్ని చాలా సందర్భాల్లో హీరోనే నిర్ణయిస్తాడన్నారు. కొంతమంది హీరోలు ట్రెండింగ్‌లో ఉన్నవారిని ఎంచుకుంటారని.. ఇంకొందరు తమని డామినేట్ చేయని వాళ్లను తీసుకుంటారని చెప్పారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు బీటౌన్‌లో వైరల్‌గా మారాయి. పారితోషికం గురించి తాప్సీ ఈ విధంగా స్పందించడం ఇదే తొలిసారి కాదు. గతంలోనూ ఆమె చాలా సందర్భాల్లో రెమ్యునరేషన్‌లో వ్యత్యాసంపై మాట్లాడారు. ''హీరోయిన్స్ అధిక మొత్తంలో డిమాండ్ చేస్తే సమస్యగా మారుతుంది. హీరో రెమ్యునరేషన్ పెంచితే అది అతని సక్సెస్‌గా అభివర్ణిస్తారు. రోజు రోజుకీ ఈ వ్యత్యాసం పెరుగుతుంది'' అంటూ గతంలో అసహనం వ్యక్తం చేశారు.

ఈసారైనా నవంబర్ 8న విడుదల

విష్ణవ్ దర్శకత్వం వహిస్తూ ప్రధాన పాత్రను పోషిస్తున్న ఈ సినిమా 'ఈసారైనా'. ఈ సినిమా కథ అందమైన గ్రామీణ నేపథ్యంలో సాగుతుంది. ఒక నిరుద్యోగ యువకుడు ప్రభుత్వ ఉద్యోగానికి సిద్ధమవుతూ అతని ప్రేమను వెతుక్కునే దిశగా ఎలా సాగుతాడు అనేది ఈ సినిమా కథ. ఈ సినిమాకు సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. చిత్రంలో పని చేసిన నటీనటులు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు. హీరో విష్ణవ్ మాట్లాడుతూ, "ఈ సినిమా మీ అందరి ముందుకు రానున్నందుకు కారణం సంకీర్త్ అన్న. ఆయన ముందు నుంచి మమ్మల్ని బాగా ఎంకరేజ్ చేసారు. ఈ సినిమా కి నేనే ప్రొడ్యూసర్ ని. అన్నిటినీ కష్టమైనా మేనేజ్ చేశాను. టీజర్, సాంగ్స్ అన్నీ చూడండి. నచ్చితే, సినిమా చూడండి" అన్నారు. హీరోయిన్ అశ్విని మాట్లాడుతూ, " ఈ సినిమా కి షూటింగ్ చేస్తున్న రోజులు సమ్మర్ హాలిడేస్ లాగ అనిపించింది. నా ఫస్ట్ సినిమా కి ఇలాంటి క్యారెక్టర్ రావడం సంతోషంగా ఉంది. ఇది సినిమా మాత్రం కాదు, ఒక ఎక్స్పీరియన్స్ అని చెప్పొచ్చు." అన్నారు. చైల్డ్ ఆర్టిస్ట్ కార్తికేయ మాట్లాడుతూ, "విష్ణవ్ అన్న నాకు ఈ క్యారెక్టర్ ఇచ్చినందుకు థాంక్స్. సలార్ తర్వాత నాకు క్యారెక్టర్ చెప్పగానే, నాకు నచ్చేసింది. ప్రివ్యూ లో చూసాక అనిపించిన విషయం ఏంటి అంటే, అన్ని సీన్స్ చాలా ప్లెజంట్ గా అనిపించాయి." అన్నారు. కో ప్రొడ్యూసర్ సంకీర్త్ మాట్లాడుతూ, " నా దృష్టి లో చిన్న సినిమా పెద్ద సినిమా అంటూ ఏమి ఉండదు. నా దృష్టి లో ఒక సినిమా మనతో పాటు ఇంటికి వచ్చిందంటే, అది అందరికీ నచ్చుతుంది. ఈ సినిమాలో కూడా అందరూ ఫీల్ గుడ్ ఎక్స్పీరియన్స్ పొందుతారు. " అన్నారు. నటుడు మెహబూబ్ బాషా మాట్లాడుతూ, "ఈ సినిమాను నేను లాస్ట్ ఇయర్ చేశాను. ఈ సినిమా ఒక మంచి ఎక్స్పీరియన్స్ నాకు. ఈ సినిమా లో పెద్ద సెటప్ ఏమీ ఉండదు కానీ విష్ణవ్, సంకీర్త్ అందరూ బాగా కష్టపడ్డారు. ఈ సినిమా అందరికీ నచ్చుతుందని అనిపిస్తుంది. " అన్నారు.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com